"వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం"
"మీ భూమి-మా హామీ"



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



100 సం॥ల తర్వాత.. దేశంలో ఎక్కడాలేని విధంగా
చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వేలో భాగంగా 2000 గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు భూ హక్కు పత్రాలను నేటి నుండి 15 రోజులపాటు అందజేసే కార్యక్రమాన్ని నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభిస్తున్న గౌ. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..



విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 10+6 వెల : 6.50


## రాష్ట్ర వ్యాప్తంగా మన భూములు, మన ఆస్తుల పరిరక్షణకు మహా యజ్ఞాన్ని చేపట్టిన జగనన్న ప్రభుత్వం..

ఈ భూ యజ్ఞం మన కోసం..
ఎవరూ సవాలు చేయలేని హక్కులు మనకివ్వడం కోసం...
భావితరాలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వడం కోసం....

భూ వివాదాలకు ఇక చరమ గీతం..
భూ లావాదేవీలు ఇకపై సులభతరం, వివాద రహితం..
ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

# "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం"

## "మీ భూమి-మా హామీ"

### 100 సం॥ల తర్వాత.. దేశంలో ఎక్కడాలేని విధంగా

చేపట్టిన ఆధునిక సమగ్ర భూ రీసర్వేలో భాగంగా 2000 గ్రామాల్లోని 7,92,238 మంది భూ యజమానులకు భూ హక్కు పత్రాలను నేటి నుండి 15 రోజులపాటు అందజేసే కార్యక్రమాన్ని నేడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభిస్తున్న గౌ. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

### రీ సర్వే షెడ్యూల్

| రీ సర్వే, భూహక్కు పత్రాల జారీ, అందుబాటులోకి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు.. | పూర్తి కానున్న గ్రామాలు మరియు పట్టణాల సంఖ్య |
|---|---|
| 23 నవంబర్, 2022 నాటికి | 2,000 |
| ఫిబ్రవరి, 2023 | 4,000 |
| మే, 2023 | 6,000 |
| ఆగస్టు, 2023 | 9,000 |
| అక్టోబర్, 2023 | 13,000 |
| డిసెంబర్, 2023 | 17,584 |
| | (రాష్ట్రంలోని మొత్తం గ్రామాలు, పట్టణాలు) |

**డిసెంబర్ 2023**
నాటికి దశలవారీగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో భూముల రీసర్వే పూర్తి..
శాశ్వత భూ హక్కు పత్రాల జారీ..

### భూ రికార్డుల ప్రక్షాళన..

భూ కమతం ఒక సర్వే నెంబర్ క్రింద ఉండి,కాలక్రమేణా విభజన జరిగి చేతులు మారినా కూడా సర్వే రికార్డులు అప్ డేట్ కాకపోవడంతో వస్తున్న భూ వివాదాలు, ఇంకా ఇతరత్రా వివాదాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే గత పరిస్థితికి ఇక చెల్లు చీటీ.. రీసర్వే ద్వారా భూ రికార్డులను ప్రక్షాళన చేసి ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించి మీ రికార్డులను సురక్షితంగా, వివాదరహితంగా మీకు అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

72.33 mts | 45.60 mts

### ① అత్యాధునిక సాంకేతికత...

- 10,185 గ్రామ సర్వేయర్లు, 3,664 వార్డు ప్లానింగ్ సెక్రటరీల నియామకం... రూ.1000 కోట్ల వ్యయం, 4,500 సర్వే బృందాలు, ఎయిర్ క్రాఫ్ట్లు, హెలికాప్టర్లు, డ్రోన్లు, 70 కార్స్ బేస్ స్టేషన్లు, 2,000 రోవర్ల ద్వారా అత్యాధునిక సాంకేతికతతో రీసర్వే...
- ప్రతి భూకమతాన్ని సర్వే చేసి అత్యంత ఖచ్చితత్వంతో అక్షాంశ, రేఖాంశాలు, విశిష్ట గుర్తింపు సంఖ్య, సమగ్రంగా భూ వివరాలు తెలిపే QR కోడ్తో కూడిన భూ కమత పటం భూ యజమానులకు జారీ...
- గ్రామ స్థాయిలో భూ రికార్డులన్నీ క్రోడీకరించి తయారు చేసిన మ్యాపులు (భూ కమతాలతో కూడిన గ్రామ పటం), ఇతర భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే అందుబాటు.. టాంపరింగ్కు ఏమాత్రం అవకాశం లేకుండా ఫిజికల్ మరియు డిజిటల్ పద్ధతిలో భూ రికార్డులు ఇక మీ గ్రామాల్లోనే భద్రం..

34.32mts | 41.39mts

### ② భూ రక్ష...

- ప్రతి భూకమతానికి ఉచితంగా భూరక్ష హద్దు రాళ్ళు..
- డూప్లికేట్, మోసపూరిత రిజిస్ట్రేషన్లకు ఇక చెక్..

44.62mts | 69.84mts

### ③ శాశ్వత భూ హక్కు..

- జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష క్రింద అందించే భూ సంబంధిత సేవలన్నీ గ్రామ సచివాలయాల్లో సింగిల్ డెస్క్ ద్వారా అందజేత.. ప్రతి స్థిరాస్తికీ ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం జారీ..
- భూ లావాదేవీలు, బ్యాంకు రుణాలు ఇకపై సులభం.. వివాద రహితం...

120.39mts | 41.39mts

### ④ పారదర్శకత...

- సర్వే ప్రతి అడుగులో భూ యజమానుల భాగస్వామ్యం..
- మండల మొబైల్ మేజిస్ట్రేట్ బృందాల ద్వారా గ్రామస్థాయిలోనే అభ్యంతరాల పరిష్కారం.. భూ యజమానులకు అప్పటికీ ఏమైనా అభ్యంతరాలు మిగిలి ఉంటే సెక్షన్ 12 (S&B యాక్ట్ 1923) కింద పున:పరిశీలనకు కూడా మరో అవకాశం..
- తొలిసారిగా గ్రామ కంఠాలు, పట్టణ ప్రాంతాల్లోని ఇళ్ళు, స్థిరాస్తుల సర్వే మరియు యాజమాన్య ధృవీకరణ పత్రాల జారీ..

72.36 | 63.83mts

### ⑤ గ్రామాల చెంతకే సేవలు..

- ఇకపై గ్రామ సర్వేయర్ల ద్వారానే, ఫీల్డ్ లైన్ దరఖాస్తులు 15 రోజుల్లో, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు 30 రోజుల్లో పరిష్కారం..
- ఇకపై గ్రామ సచివాలయాల్లో సర్వే, సబ్ డివిజన్ మ్యుటేషన్ మరియు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు..
- భూ సమాచారాన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా పొందవచ్చు...

74.62mts | 63.83mts

### ⑥ భద్రత...

- నకిలీ పత్రాలకు ఇక తావులేదు..
- భూ యజమానికి తెలియకుండా రికార్డుల్లో ఎలాంటి మార్పులు వీలుపడవు..
- భూ లావాదేవీల ఆధారంగా భూ రికార్డుల్లో వెనువెంటనే మార్పులు...
- అవసరమైన చోట సబ్ డివిజన్ మార్పులు, మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు..

24.32mts | 60.23

### ⑦ సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు

- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల సంఖ్య కేవలం 295, మండల సర్వేయర్ల సంఖ్య కేవలం 676.. సర్వే, మ్యుటేషన్, ఇతరత్రా రిజిస్ట్రేషన్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితి.. లంచాలు, వివక్ష.. కానీ మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన గ్రామంలోనే మన గడప వద్దే అత్యంత పారదర్శకంగా సర్వే, సబ్ డివిజన్స్, భూహక్కు పత్రాల జారీ, రిజిస్ట్రేషన్ తదితర సేవలు..



భూ హక్కు పత్రం



QR కోడ్తో కూడిన భూ కమత పటం




భూ రక్ష రాయి



డ్రోన్



కార్స్ బేస్ స్టేషన్



రోవర్

ఇప్పటికే రీసర్వే జరిపిన 2000 గ్రామాల్లో కేవలం గత 8 నెలల్లోనే 4.31 లక్షల సబ్ డివిజన్లు, 2 లక్షల మ్యుటేషన్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే చేయడంతో భూ యజమానులకు వారి విలువైన సమయంతో పాటు 27.80 కోట్ల రూపాయల ఆదా..

**శ్రీ ధర్మాన ప్రసాదరావు**, రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 23 నవంబర్ 2022 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం" క్రింద భూ హక్కు పత్రాల జారీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా నరసన్న పేటలో ప్రారంభిస్తారు.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు,యువకుడు

# లారీని ఢీకొట్టిన బొలెరో

≫ ఈ ప్రమాదంలో బొల్లేరో వాహనం నుండి 8మంది ఎగిరి పడగా అక్కడి అక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.నలుగురు గాయపడగా వారిని ఇడిపల్లి ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండిక్షతగాత్రులను భద్రాచలం తరలించగా చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతిచెందారు. దాంతో మృతుల సంఖ్య 8కి చేరింది.డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి మృతదేహాలు బొల్లేరోలో ఇరుక్కొని పోవటంతో స్ధానికులు,పోలీసులు బొల్లేరు డోర్లను గడ్డపారలతో వంచి రెండు మృతదేహాలను బయటకు తీశారు.దాంతో ఘటన స్దలంలో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది. మృతులకు సంబంధించి వివరాలు చెప్పే స్ధితిలో ఎవరు లేరు. ఘటనా స్థలంలో దొరికిన ఆధార్ కార్డులను బట్టి గాయపడ్డ వారి పేర్లు మాత్రమే తెలిసే పరిస్దితి.

క్షతగాత్రుల్లో 7సం॥వయస్సు ఒక్క బాలుడు దివ్యాన్షు తప్ప అందరి పరిస్దితి విషమంగానే ఉంది.గాయపడ్డ వారిలో దివ్యాన్షు అనే ఈ బుడతడు చెప్పిన వివరాల ప్రకారం వీరి కుటుంబాల ఆచుకి కొంత తెలిసింది..ప్రమాదం సమాచారం తెల్సుకున్న చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్దలానికి చేరుకొని మృతదేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.చింతూరు ఐటిడిఎ పివో ఘటన స్థలాన్ని సందర్శించి క్షతగాత్రులకు భద్రాచలంలో మెరుగైన వైద్యం అందిచేలా డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ను ఆదేశించారు.

# వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

≫ దృష్టిపెట్టామని, ప్రణాళికాబద్ధంగా పటిష్టతకోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు చేశారని తెలిపారు. విజయనగరంజిల్లాలో ఉన్న చెరకు, కోపరేటివ్ వ్యవస్థ పరిశ్రమలను నాశనం చేశారని ఆరోపించారు. జగనన్న కాలనీలు చూసేందుకు పవన్ కల్యాణ్ విజయనగరం వచ్చినప్పుడు అక్కడ అంతా అవినీతే కనబడిందన్నారు. భూసేకరణ నుండి ఇంటి నిర్మాణం వరకు ప్రతీ అంశంలో అవినీతే జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుందని చెప్పి, ఇప్పుడు సొంత డబ్బులతో కట్టుకోవాలని లబ్ధిదారులను వాలంటీర్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. విజయనగరం జిల్లాలో యువతకి ఉపాధి అవకాశాలు లేక వలసలకు వెళ్లిపోతున్నారన్నారు. విజయనగరంలో పలువురు సమస్యలను పవన్ కళ్యాణ్‌కు తెలియజేసినప్పుడు ఆయన చలించిపోయారన్నారు. యువతకు సంబంధించి ఉపాధి కల్పించేందుకు అన్నిరకాల కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండి జిల్లాను అభివృద్ధి చేయకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. సీనియార్టీ ఉంటే ఏమి ఉపయోగమని ప్రశ్నించారు. వైకాపా నాయకులు విమర్శలు చేయడం మానుకొని అభి వృద్ధి చేస్తే మంచిదని హితవుపలికారు. భారీ మెజార్టీతో గెలిసిన వైకాపా పాలకులకు పాలన చేతకాక అసమర్ధ పాలనతో రాష్ట్రంలో అరాచకాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ రంగం చూసినా అభివృద్ధి శూన్యంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సొంతజిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసకోవడం ఆయన ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. 2024లోజగన్మోహన్‌రెడ్డి, ఆయన పార్టీ దిగిపోవడం ఖాయమన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి పవన్‌కల్యాణ్‌ను తిట్టడం కోసమే మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవాచేశారు. ఎవరెన్ని కుయ్యుక్తులు పన్నినా జనసేన బలోపేతం అవుతుందనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు.

# మహిళలకు మరింత చేయూత

≫ రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు.రాష్ట్రంలో 55,667అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఆ దిశలో మనం చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు. సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్ధికంగా లక్షాధికారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.ప్రభుత్వం మహిళలు కోసం తీసుకుంటున్న చర్యలు వలన 21వ శతాబ్దపు భారతీయ మహిళ మన రాష్ట్రంలోనే రూపు దిద్దుకోవాలన్నారు.. రెండేళ్ళ తమ పాలనలో అమ్మఒడి,రైతు భరోసా, ఫించను కానుక, సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు 3.58 కోట్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు.కోవిడ్ సమయంలో వృత్తి కార్మికుల కుటుంబాలు కష్టంగా బతుకుతున్న పరిస్దితి చూసామన్నారు.అందుకే ఆయా సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు.ఆయా పథకాల కింద అర్హత ఉండి,లబ్ది అందని వారికి అధికారులు ఖచ్చితంగా ప్రయోజనాన్ని కలిగించాలన్నారు.ఏ ఒక్క అర్హుడికి లబ్ది లభించకుంటే అందుకు అధికారులు బాధ్యులవు తారన్నారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు పైగా ఇచ్చామన్నారు.. 45-60 ఏళ్ళ లోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు. ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ. 18,750లు ఇస్తామన్నారు.మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు.మహిళలకు స్ధిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.ఆ మేరకు అమూల్ సంస్దతో సహా పలు ప్రఖ్యాత సంస్దలతో ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు. దాదాపు కోటి మంది కిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మంది మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.

తద్వారా కోటి మంది మహిళ లకు చేతికి ఆర్ధిక సహాయం అందిస్తున్నామ న్నారు. మహిళలు ఆర్ధికంగా కుటుంబాలను స్దిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్ధిక వ్యవ స్దను,మహిళల జీవితాలను మారు స్తుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవి తాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. మహిళలకు రక్షణ,భద్రతను కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# సలహాదారుగా మంగ్లీ

≫చినట్లు సమాచారం.ఈ విషయంపై అధికారికంగా ఎటువంటి సమాచారం విడుదల కానప్పటికి ఇటీవల తిరుపతి వచ్చిన మంగ్లీ సలహాదారుగా బాధ్యతను స్వీకరించినట్లు ప్రచారం జరుగుతుంది.ఆమె ఈ బాధ్యతలో రెండేళ్ళు కొనసాగుతారని సమాచారం.ఆమెకు నెలకు రూ.లక్ష వేతనం లభిస్తుందని చెబుతున్నారు. మంగ్లీ ఒక తెలుగు న్యూస్ ఛానల్‌లో వ్యాఖ్యాతగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.ఒక చిత్రంలో కథానాయికగా పలు చిత్రాల్లో కీలక పాత్రలో నటించారు.పలు చిత్రాలకు హిట్ సాంగ్స్ పాడారు.ఆమె జగన్ పాదయాత్ర సందర్భంలోను,ఆయన ఎన్నికల ప్రచారానికి పాటలు పాడారు.అధికార పార్టీ కార్యకర్తల్లో ఈ పాటలు మంచి జోష్‌ను నిలిపాయి.అత్యంత ప్రతిష్టాత్మక బాధ్యతను అప్పగించినందుకు మంగ్లీ సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం.



మంగళవారం కాంబోడియాలో ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్‌తో భేటీ అయిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

≫ ఉపాధి అవకాశాలు పెంపొందిచేందుకు కృషి చేస్తామని అన్నారు. 2047 నాటికి స్వాతంత్రంవచ్చి 100 ఎళ్లు పూర్తి అవుతుందని అన్నారు. అప్పటికి దేశ వ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తామని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నూతనంగా ఉద్యోగాలు పొందిన 70 మందికి నియామక పత్రాలు అందించారు. వీరు సిఐఎస్ఎఫ్, బ్యాంకింగ్, ఎఐఎంసి, బిఎస్ఎఫ్, ఐటిబిపి తదితర విభాగాల్లో నియమితులైయ్యారు. రోజ్‌గార్ మేళా ఉద్దేశాలతో కూడిన విడియె ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం రమేష్ చంద్ర,సిఐఎస్ఎఫ్ డిఐజి నందన్, ముఖేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము విర్రాజు,ఎమ్మెల్సీ మాధవ్,మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

≫ 2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది. 2016 సెప్టెంబర్ వరకే ఏపీ పెండింగ్ అంశాలపై తమ వద్ద జాబితా ఉందని స్పష్టం చేసింది. పెండింగ్ అంశాల జాబితాను అప్డేట్ చేయాలని ఇప్పటికే రాష్ట్రానికి కేబినేట్ సెక్రటేరియట్ లేఖ రాసింది.ఈ నేపథ్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై కేబినెట్ సెక్రటేరియట్ సమావేశం జరుగుతుంది.

# వాయుగుండంతో భయం భయం

≫ బాగోగులు విచారించారు. తడ మండలం భీములవారిపాలెం, తడ తదితర పడవల రేవుల్లో ఇప్పటికే పడవలు నిలిచిపోయాయి. తిరుపతి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తడ మండల తహాశీల్దార్ ఎస్.రామయ్య మండల పరిధిలోని లోతట్టు గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. అనపగుంట, తడ ప్రాంతాల్లోని ఎస్టీ కాలనీలకు వెళ్లి తుపాను గాలులు ఎక్కువ తీస్తే [illegible] పునరావాస కేంద్రాలకు రావాలని ఆదేశించారు. తడ హైస్కూల్, ఇతర చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తుపాను ప్రభావం ఎదుర్కొనేందుకు తాము 24 గంటలూ అందుబాటులో ఉన్నామని తహాశీల్దార్ తెలిపారు.

ఇప్పటికే తీరప్రాంతాల్లో ఉన్న సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తడ తహాశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

### మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను

# తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఏపీ హైకోర్టు మంగళవారం తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.సీనియర్ రెసిడెన్సీ పోస్టుల నియామకాల్లో ప్రైవేటు మెడికల్ కళాశాల విద్యార్థులను అనుమతించకపోవడంపై డాక్టర్ ఎం.ఝాన్సీ రాణి హైకోర్టులో పిటిషన్ వేసారు.ఈ ఫిల్‌పై నేడు విచారణను హైకోర్టు నిర్వహించింది.పిటిషనర్ ఝాన్సీ రాణి తరపున హైకోర్టులో న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు విన్పించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన డాక్టర్‌ను మాత్రమ అనుమతించడం డిసిఐ నిబంధనలకు పూర్తి విరుద్దమన్నారు.దీనికి సంబంధించిన పత్రాలను న్యాయవాది జడశ్రావణ కుమార్ హైకోర్టు అందించారు. ప్రభుత్వం నిబంధనలను పరిశీలించకుండానే ఉద్యోగాల భర్తీ వ్యవహారంలో వ్యవహరిస్తోందన్నారు. ఆయన వాదనలతో ఏపీ హైకోర్టు అంగీకరించింది.ఈ విషయంలో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో సీనియర్ రెసిడెన్సీ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం దాఖలు చేసిన అంగీకార పత్రంలో నోటిపికేషన్ జారీకి అనుసరించిన అంశాలు, వ్యతి రేకంగా వచ్చిన అభ్యంతరాలపై స్పష్టమైన వివరణను కోరింది.ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# రాజధాని విషయంలో సిఎం జగన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

### మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్



**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ గ్రాభివృద్దికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి తాను పూర్తి అండగా ఉంటానని మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేసారు.ముఖ్యమంత్రి రాజధాని విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటానన్నారు.మంత్రివర్గం నిర్మాణ విషయంలో సీఎం జగన్ సుదీర్ఘంగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు.ఫలానా సామాజిక వర్గానికి పదవిచ్చారనే ప్రశ్న సరికాదన్నారు.సీఎం జగన్ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కమ్మ సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో ప్రాధా న్యత లేదంటూ తన తండ్రి వసంత నాగేశ్వరరావు అభిప్రాయాలకు తనకు పొంతన పెట్టవద్దన్నారు. తాను తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ఆచితూచి వేసే అడుగు వేస్తారన్నారు.ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారన్నారు. సీఎం జగన్‌ను అనుసరించే తాను ఉంటానన్నారు, జగనన్న ఇళ్లు అత్యంత ఆధునీకంగా నిర్మిస్తున్నారు. జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు సీఎం జగన్ కల్పి స్తున్నారన్నారు.

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

≫ లోను, ప్రస్తుతం కొనసాగుతున్న గుజరాత్‌లోకూడా డబుల్ఇంజన్‌నినాదం ఎక్కువ మారుమోగింది. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా 71,056 మందికి నియామకపత్రాలు అందచేసారు. దేశవ్యాప్తంగా మొత్తం 45 ప్రాంతాల్లో నియామకపత్రాలను అందచేస్తున్నట్లుప్రధానిమోడీ వివరించారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలున్నందున ఆరాష్ట్రాలు మినహా ఇతరప్రాంతాల్లో నియామకపత్రాలు అందచేసామన్నారు. గడచిన నెలరోజుల్లోనే మహారాష్ట్ర, గుజరాత్‌లలో వేలాదిగా నియమాకపత్రాలు అందచేసాయి కొన్నిరోజులముందు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వ కూండా అనేకమంది యువతకు నియామకపత్రాలు అందచేసింది. జమ్ముకాశ్మీర్, లడక్, అండమాన్‌నికోబార్‌దీవులు, లక్షద్వీప్, దాద్రానాగర్ హవేలి, డామన్ దయ్యూ, చండీఘర్ వంటిప్రాంతాల్లో కూడా రోజ్‌గార్‌మేళాలు నిర్వహించి వారికి నియామకపత్రాలు అందించామని ప్రధానిమోడీ తెలిపారు.

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

### రక్తసిక్తమైన పోడు పోరు
### గుత్తికోయల దాడిలో ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి



**చంద్రుగొండ, నవంబరు 22ప్రభాతవార్త:** ఛత్తీసగఢ్ రాష్ట్రంవలస గొత్తికోయల వేట కొడవళ్ల వేటుకు ఫారెస్టు ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు (45) మృతి చెందిన సంఘటన సంచలనం సృష్టించింది. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్న ఛత్తీసగఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గొత్తికోయల అడవిలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌లో గొత్తికోయలు పశువులను మేపుతున్నారన్న సమాచారం మేరకు రోజు మాదిరిగానే విధి నిర్వహణలో పోకలగూడెం పరిధిలో అడవిలో లేబర్ పనులు చేస్తున్న వారిని పరిశీలిస్తున్న రేంజర్‌కు బెండాలపాడు పరిధిలో వాచర్ భూక్యా రాములు పాలనంటేషన్‌లో పశువులు మేపుతున్నారన్న విషయాన్ని తెలిపాడు. దీంతో ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు సెక్షన్ ఆఫీసర్ రామారావుతో బైక్‌పై వెళ్లి బెండాలపాడు ప్లాంటేషన్‌కు చేరుకున్నారు., వెంటనే పశువులను వెళ్లగొట్టాలని చెప్పడంతో వాచర్ రాములు సెక్షన్ ఆఫీసర్ రామారావులు పశువులను బయటికి తోలుతున్న క్రమంలో శ్రీనివాసరావు పశువులను చిత్రీకరిస్తున్న క్రమంలో అక్కడే ఉన్న ఇద్దరు గొత్తికోయలు వీడియోలు తీస్తున్నారంటూ శ్రీనివాసరావుపై కర్రతో దాడి చేయగా కిందపడ్డ శ్రీనివాసరావుపై వేటకొడవలితో విచక్షణా రహితంగా నరకడంతో ముఖంపై నుదుటిపై మెడ తెగడంతో అక్కడే శ్రీనివాసరావు కుప్పకూలి పోయాడు. ఆయన వెంట వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ రామారావు అక్కడ నుంచి ప్రాణభయంతో పారిపోయి జరిగిన సంఘటనను పోలీసులకు అటు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసరావును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంతకుమార్, స్థానిక ఎస్సై విజయలక్ష్మి, శ్రీనివాసరావుపై దాడి వివరాలు తెలుసుకొని వెంటనే ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాస రావుకు మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఖమ్మం తరలించగా పరీక్షించిన వైద్యులు శ్రీనివాసరావు మృతి చెందినట్లు చెప్పారు. మండలంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ చంద్రుగొండ చేరుకొని హత్య జరిగిన వివరాలు తెలుసుకొని ఎస్పీ వినీత్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీ లించారు. హత్యకు గురైన శ్రీనివాసరావు వెంట ఉన్న సెక్షన్ ఆఫీసర్ రామారావును హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అప్పటికే హత్యకి పాల్పడ్డ ఇరువురిని స్థానిక పోలీసులు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

23-11-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
అమావాస్య తె.04-26; విశాఖ రా.10-00
వర్జ్యం రా.01-50 ల 03-22
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు స్థిరాస్తులు కలిసి వస్తాయి.
**వృషభం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు. వాహన యోగం.
**మిథునం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.
**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు అధికం.
**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. ధర్మ రక్షణకై పాటు పడతారు.
**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ధన యోగం.
**తుల:** వివాదాలు సమసిపోతాయి. స్థిరాస్తి కొనాలన్న ఆలోచన ఫలిస్తుంది.
**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ యోగం.
**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.
**మకరం:** సాహితీ సభల్లో పాల్గొంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.
**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.
**మీనం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.36కోట్లు
మరణాలు-66.28 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 294
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 14
మృతులు -0

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:22/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 524393
2nd Prize Rs.7000/- 93165
3rd Prize Rs.3500/-
05900 17317 17686 27629 37410
42365 63393 67253 75701 76637
4th Prize Rs.200/-
1396 1666 2877 5994 6036 6455 7441
7783 8804 9546
5th Prize Rs.100/-
1537 2078 2735 4764 5314 6540 8246
8892 9342 9882
6th Prize Rs.50/-
0074 1778 3176 4881 6028 7397 9401
0125 1893 3178 4919 6109 7502 9443
0257 2209 3256 5156 6190 7824 9459
0271 2445 3262 5207 6340 7955 9527
0378 2496 3267 5429 6369 8240 9652
0389 2534 3412 5436 6462 8264 9675
0951 2649 3750 5511 6463 8350 9716
1091 2831 3792 5560 6651 8418 9777
1221 2905 3866 5651 6865 8581 9789
1249 2960 3868 5743 7198 8662 9805
1290 2965 4279 5790 7241 8769
1382 3026 4374 5873 7308 8807
1386 3081 4458 5882 7373 8989
1400 3112 4472 5895 7377 9072
1530 3134 4514 5966 7388 9303

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 178728
2nd Prize Rs.7000/- 10203
3rd Prize Rs.3500/-
09461 14690 26738 38173 44249
44685 56551 66099 73938 95896
4th Prize Rs.200/-
0041 0227 0394 3690 3914 5087 6743
6874 7280 8857
5th Prize Rs.100/-
0214 1906 2527 5202 5998 8394 8429
9171 9873 9982
6th Prize Rs.50/-
0126 1556 2974 4651 5952 7565 8727
0146 1674 3223 4665 6082 7677 8818
0147 1694 3240 4679 6243 7735 8842
0179 1724 3545 5016 6380 7761 9042
0786 1751 3663 5056 6554 7880 9175
0792 1938 3726 5283 6849 7923 9567
1005 1946 3749 5322 6853 7985 9576
1044 1960 3883 5543 6888 8106 9721
1089 2004 4093 5560 6904 8227 9854
1095 2036 4477 5561 7175 8253 9954
1138 2130 4512 5576 7339 8278
1166 2246 4545 5626 7381 8408
1349 2432 4575 5721 7396 8480
1483 2497 4580 5759 7479 8630
1533 2959 4586 5777 7489 8651

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:22/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 656461
2nd Prize Rs.7000/- 45301
3rd Prize Rs.3500/-
05681 11689 19372 28814 52068
67494 68353 86454 89379 99969
4th Prize Rs.200/-
3195 4499 4895 5006 5187 5446 5856
8440 8538 9072
5th Prize Rs.100/-
0200 0598 0844 1132 1871 5501 5906
6572 8509 9509
6th Prize Rs.50/-
0116 2487 3408 5147 6243 8140 9485
0241 2553 3483 5309 6397 8182 9589
0267 2588 3629 5339 6637 8203 9678
0371 2606 3638 5390 6643 8306 9771
0662 2621 3688 5493 6651 8508 9817
0699 2850 3865 5516 6693 8686 9821
0781 2855 4083 5598 7187 8747 9868
1370 2898 4111 5615 7267 8894 9926
1668 2917 4208 5628 7500 9190 9962
1952 2922 4294 5802 7518 9297
2172 2989 4305 5920 7633 9310
2263 3008 4375 6027 7989 9394
2335 3124 4610 6112 8004 9421
2431 3217 4770 6126 8085 9452

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 734629
2nd Prize Rs.7000/- 92176
3rd Prize Rs.3500/-
01775 03238 13413 31180 41441
68517 69219 74014 87547 91264
4th Prize Rs.200/-
0064 0831 1055 2044 3492 5253 7061
8640 9781 9816
5th Prize Rs.100/-
0592 1502 3285 4067 4966 6030 6299
8003 8065 8575
6th Prize Rs.50/-
0029 1745 3158 4100 5546 7362 8945
0201 1900 3246 4186 5869 7528 9007
0332 1902 3249 4239 5942 7570 9018
0415 1918 3254 4242 6069 7662 9080
0447 1967 3283 4377 6164 7668 9214
0643 1997 3312 4392 6410 7692 9268
0785 2380 3395 4403 6621 7738 9318
0858 2596 3536 4479 6690 7910 9473
0885 2738 3556 4543 6711 8064 9921
0929 2801 3591 4751 6754 8079 9950
0945 2815 3643 4924 6835 8173
1420 2826 3849 4952 6979 8520
1532 2863 3863 5165 7151 8716
1562 3117 3908 5359 7212 8829
1601 3148 4035 5545 7356 8841

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 278945
2nd Prize Rs.7000/- 62130
3rd Prize Rs.3500/-
08453 14196 21263 29143 59557
59798 62183 74503 85675 95080
4th Prize Rs.200/-
0206 0997 3895 5755 5881 5955 8614
8742 8845 9963
5th Prize Rs.100/-
0227 1955 2147 2613 3283 3508 5034
5044 5330 5959
6th Prize Rs.50/-
0195 1715 3056 4234 5773 7152 8935
0248 2102 3070 4273 5836 7261 9153
0271 2286 3115 4382 5847 7345 9181
0495 2323 3142 4439 5854 7710 9324
0584 2354 3165 4567 5933 7773 9351
0607 2419 3196 4637 5989 7799 9546
0649 2484 3255 4663 6118 7824 9565
0668 2584 3320 4672 6192 7861 9633
0700 2604 3417 4989 6270 8063 9692
0747 2693 3676 5240 6327 8162 9978
0976 2718 3700 5280 6450 8189
1130 2744 3782 5348 6498 8482
1279 2765 3827 5381 6647 8564
1500 2983 4092 5562 6820 8720
1673 3054 4124 5740 7054 8814

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 167526
2nd Prize Rs.7000/- 15675
3rd Prize Rs.3500/-
12007 33269 34479 45484 52724
62958 70237 81323 86376 99667
4th Prize Rs.200/-
0240 1529 2177 3662 3925 7237 7629
7732 9213 9307
5th Prize Rs.100/-
0775 4342 4520 4554 4655 4668 5476
6015 8004 9008
6th Prize Rs.50/-
0073 1641 2770 4169 6029 7100 9021
0097 1657 2784 4353 6070 7384 9079
0099 1765 2916 4449 6183 7607 9188
0136 2059 2923 4494 6215 7679 9448
0197 2137 2940 4733 6240 7797 9632
0355 2230 2972 4871 6274 7878 9635
0551 2275 3206 4899 6352 7888 9654
0628 2426 3429 4974 6358 8245 9771
0668 2525 3626 5071 6439 8261 9923
0881 2537 3641 5087 6444 8265 9933
1056 2594 3766 5138 6666 8267
1065 2596 3798 5403 6823 8540
1327 2614 3802 5460 6926 8810
1612 2637 3979 5624 7063 8881
1619 2681 4013 5631 7091 9011

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:22/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 196583
2nd Prize Rs.7000/- 41346
3rd Prize Rs.3500/-
04506 10847 15309 17529 25783
29625 30275 43873 74128 95652
4th Prize Rs.200/-
0490 2547 3718 4159 5000 5960 6698
6784 7825 8411
5th Prize Rs.100/-
0949 1535 1818 1994 2174 2322 7600
9269 9383 9936
6th Prize Rs.50/-
0117 1787 2870 4362 5514 7353 9092
0217 1859 2925 4400 6171 7457 9109
0263 1864 3025 4615 6244 7807 9146
0299 1975 3201 4946 6326 7860 9366
0364 2018 3213 4959 6562 7950 9389
0444 2147 3349 5009 6572 7982 9727
0625 2273 3385 5147 6575 8040 9732
0728 2276 3497 5148 6585 8089 9831
0877 2388 3691 5196 6618 8506 9904
0885 2447 3769 5216 6865 8640 9948
0922 2488 3815 5244 6912 8804
1148 2587 3816 5253 6984 8827
1561 2619 4026 5304 6997 8865
1620 2718 4199 5417 7216 9034
1704 2771 4338 5475 7320 9078

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 588413
2nd Prize Rs.7000/- 41521
3rd Prize Rs.3500/-
04433 09746 10297 11231 27379
38541 43330 49438 73868 91752
4th Prize Rs.200/-
0325 1075 3015 3061 3202 5154 6457
7430 7690 9053
5th Prize Rs.100/-
1450 1581 2399 3036 4121 4946 5758
5776 7555 8198
6th Prize Rs.50/-
0074 1355 2735 4001 5720 7260 8954
0111 1387 2787 4159 5722 7305 9168
0183 1461 2901 4293 5797 7458 9394
0241 1503 3048 4420 5833 7561 9494
0282 1603 3165 4462 6328 7759 9540
0295 1927 3203 4510 6447 7891 9585
0383 2031 3377 4836 6519 7970 9691
0408 2072 3419 4930 6523 8019 9727
0507 2131 3441 5164 6530 8124 9737
0554 2290 3442 5211 6591 8321 9989
0589 2345 3470 5390 6619 8567
0789 2413 3607 5424 6627 8607
0841 2517 3814 5524 6641 8721
0995 2532 3849 5569 7082 8838
1004 2581 3898 5665 7184 8923

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:22/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 823323
2nd Prize Rs.7000/- 33196
3rd Prize Rs.3500/-
05105 12210 25736 33540 55682
72906 80417 80828 81244 92583
4th Prize Rs.200/-
0387 2356 3018 3437 3895 4340 5746
5846 8148 9506
5th Prize Rs.100/-
0477 1002 1796 2450 3106 3336 4538
8888 8889 9487
6th Prize Rs.50/-
0141 1299 2494 4179 5286 7017 8672
0215 1374 2504 4376 5354 7055 8757
0221 1402 2526 4407 5616 7099 8821
0429 1463 2587 4495 5621 7213 8898
0479 1602 2911 4594 5864 7359 8961
0515 1801 3192 4675 6007 7392 9460
0598 1934 3266 4843 6073 7418 9497
0601 1980 3664 4863 6103 7468 9534
0620 1999 3678 4889 6219 7567 9542
0645 2080 3724 4918 6223 7724 9768
0696 2221 3767 4932 6289 7732
0974 2228 3794 5108 6387 7793
0981 2298 4125 5111 6585 7922
0989 2361 4126 5216 6625 8381
1005 2406 4141 5277 6789 8489

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 536757
2nd Prize Rs.7000/- 32536
3rd Prize Rs.3500/-
02603 27066 39335 47574 48066
52259 59600 71014 87621 90779
4th Prize Rs.200/-
1438 2820 3802 4155 4415 4828 5706
6465 7832 9350
5th Prize Rs.100/-
2153 4378 4519 4768 4930 4953 6005
6174 7646 9836
6th Prize Rs.50/-
0154 1689 3294 5073 6784 7775 9498
0159 1742 3429 5400 6814 7959 9589
0302 2245 3683 5421 6817 8180 9605
0375 2284 3850 5590 6922 8186 9669
0519 2328 3860 5844 6948 8224 9673
0659 2351 4041 5950 7016 8273 9690
0737 2440 4215 5958 7129 8478 9724
0849 2473 4228 6065 7159 8598 9753
0941 2479 4382 6125 7226 8603 9905
0972 2517 4409 6192 7286 8638 9989
1097 2622 4654 6423 7482 8714
1294 2790 4694 6624 7527 8893
1322 2806 4787 6630 7537 8898
1597 3174 4847 6674 7605 8987
1662 3217 5018 6780 7668 9238

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:22/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 929528
2nd Prize Rs.7000/- 75339
3rd Prize Rs.3500/-
18506 29218 29725 31443 42104
53332 64838 75612 86909 97706
4th Prize Rs.200/-
0142 1292 1694 2583 5543 6353 7604
7698 8022 8991
5th Prize Rs.100/-
0854 1018 1259 1307 1745 3109 4738
6987 8465 9045
6th Prize Rs.50/-
0028 1460 2725 3838 5186 6929 8968
0176 1505 2758 4197 5362 7356 9089
0208 1602 2788 4252 5417 7484 9177
0229 1614 2803 4511 5432 7600 9192
0325 1675 2874 4599 5539 7608 9386
0532 1718 2963 4796 5544 7662 9430
0680 1786 3067 4891 5588 7774 9597
0785 1813 3076 4920 5902 8040 9755
0805 2035 3083 4928 6167 8119 9797
0882 2074 3300 4950 6183 8170 9816
0889 2186 3381 4981 6246 8182
1007 2285 3383 4999 6431 8305
1045 2314 3470 5019 6549 8655
1342 2347 3622 5027 6737 8765
1446 2716 3791 5087 6891 8766

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 241103
2nd Prize Rs.7000/- 74148
3rd Prize Rs.3500/-
17413 28449 39305 41512 41852
52678 63643 74685 85795 96292
4th Prize Rs.200/-
0469 1625 2393 3750 5362 6485 6566
6950 7802 9142
5th Prize Rs.100/-
2061 2969 3122 4963 5686 5846 8113
8279 8313 8400
6th Prize Rs.50/-
0095 1587 3203 4423 5751 7696 9012
0153 1668 3261 4472 5870 7758 9196
0220 1853 3289 4770 5898 7777 9225
0243 2040 3364 4863 5914 7808 9403
0407 2052 3368 4874 5937 7846 9416
0416 2143 3475 5007 6059 7982 9680
0460 2148 3527 5090 6066 7985 9701
0551 2191 3705 5116 6286 8033 9762
0690 2217 4025 5201 6334 8198 9862
0835 2218 4057 5223 6579 8360 9886
0916 2295 4123 5293 7027 8493
0939 2552 4129 5313 7176 8615
1032 2629 4183 5354 7246 8618
1272 2865 4325 5433 7304 8732
1469 3202 4373 5649 7382 8838

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 293, పేజీలు : 10+6 వెల : 6.50

## 268కి పెరిగిన భూకంప మృతులు

## ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం: 38 మంది మృతి

5లో



చింతూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదం దృశ్యం

## నెత్తురోడిన జాతీయ రహదారి

# లారీని ఢీకొట్టిన బొలెరో

● అక్కడికక్కడే ఆరుగురు మృతి ● చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరో ఇద్దరు మృతి ● ఇద్దరి పరిస్థితి విషమం

**చింతూరు, నవంబరు 22,ప్రభాతవార్త:** చింతూరువద్ద జాతీయ రహదారిపై మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలం వద్ద ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మృతుల సంఖ్య ఏనిమిదికి చేరింది. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఇడిపల్లి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందతూ ప్రేమ్‌సింగ్(45), మనీషాటాగూర్(18) మృతి చెందారు. కార్తీక్ అనే యువకుడికి వెన్నుపూస విరగగా, మరో 7సం॥ వయస్సు ఉన్న బాబు దివ్యాన్స్ క్షేమంగా ఉన్నాడు. ప్రభావార్త ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం కొండాగావ్‌జిల్లా దనోరా పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఒక కానిస్టేబుల్ నవంబర్ 14న ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ నేపథ్యంలో కీడుపోగొట్టుకోవటంలో భాగంగా కుటుంబ సభ్యులు భద్రాచలం వచ్చి కార్యక్రమాలు ముగించి, దైవ దర్శనం చేసుకొని వెనుతిరిగినట్లు తెలిసింది. తిరుగు ప్రయాణంలో అనుకోని ప్రమాదం జరిగి 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్‌జిల్లా పందిరిపాని కొందరిది కాగా, కొందరిది కొండాగావ్‌జిల్లా బీమిని గ్రామం. మొత్తం 10మంది సిజి 17, కేజి 3630 నెంబరుగల బొలెరో పికప్ వాహనంలో భద్రాచలం దైవదర్శనానికి వెళ్లి, తిరిగి ఛత్తీస్‌ఘడ్ వెళ్తుండగా చింతూరు మండల కేంద్రానికి 20కిలోమీటర్ల దూరంలో ఉన్న బోడ్డుగూడెం గ్రామంలో ప్రమాదం జరిగింది. అత్యంత వేగంగా చింతూరు వైపు వస్తున్న బొలెరో వాహనం, చింతూరు వైపు నుండి భద్రాచలం వైపువెళ్తున్న సిజి18, హెచ్ 1660 నెంబరుగల లారీని ఎదురుగా ఢీకొట్టింది. ≫2

# మహిళలకు మరింత చేయూత



## అగ్రవర్ణ పేదమహిళల కోసం ఇబిసి నేస్తం
## మంచి ఫలితాలిస్తున్న వైఎస్సార్ చేయూత, ఆసరా
## మహిళల స్థిర ఉపాధికి ప్రణాళిక: సీఎం జగన్

**విజయవాడ, నవంబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మహిళలు ఆర్థిక సామాజిక రంగాల్లో నిలద్రొక్కునే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టి పలు పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని సామాజిక వర్గాల్లోని పేద మహిళలకు కుటుంబపోషణ నిమిత్తం ఆర్థికంగా సహకరించే పథకాలను నిర్వహిస్తుంది. ఇందుకు అనుగుణంగా అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇబీసీ నేస్తాన్ని అమలులోకి తెచ్చింది. ఒక నిరంతర ప్రక్రియగా ఈ పథకానికి లబ్ధిదారులను ప్రభుత్వం అమలులో చేస్తోంది. ఇందులో భాగంగా వైఎస్సాఆర్ ఈబీసీ నేస్తం కార్యక్రమం విషయంలో గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులతో పాటుగా అర్హత ఉన్న కొత్త వారిని చేర్చాలని సీఎం జగన్ ఇప్పటికే ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవరాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళలో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ.600కోట్లుకు పైగా నిధులుకేటాయించామన్నారు. త్వరలోనే రెండో విడత ఈబీసీ నేస్తం నిధులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తామన్నారు. వైఎస్సాఆర్ ఆసరా. వైఎస్సాఆర్ చేయూత లబ్ధిదారులైన మహిళలు తాము ఆర్థికం నిలద్రోక్కునేందుకు తీసుకునే కార్యక్రమాలన్నింటికి పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఆసరా, చేయూతల కింద 66,702 రిటైల్ దుకాణాలు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇచ్చామని, ఇప్పటికే 98శాతం మందిపైగా దుకాణాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు. వైఎస్సాఆర్ చేయూత, వైఎస్సాఆర్ ఆసరా కార్యక్రమాలు, జగనన్న జీవన క్రాంతి, జగనన్న పాల వెల్లువ, జగనన్నతోడుపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను ఇచ్చారు. సందర్భంగా వారి పలు అంశాలపై సీఎం జగన్ మార్గదర్శకాలను జారీ చేస్తూ వైఎస్సాఆర్ చేయూత, ఆసరా కింద వ్యాపారాలు నడుపుకుంటున్న వారికి ఐదేనా సమస్య వచ్చిన పక్షంలో వెంటనే తీర్చడానికి రిటైల్‌కాల్ సెంటర్ కుడా పెట్టామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రిటైల్ దుకాణాలు కాకుండా చిరువ్యాపారులు, టెక్స్‌టైల్స్, హాండీ క్రాఫ్ట్సు. ఫుడ్ ప్రోడక్ట్స్, జ్యూయలరీ కెమికల్ తదితర వ్యాపారాలను ఆప్షన్‌గా పెట్టుకున్న వారు 16.25లక్షల మంది ఉన్నారని తెలిపారు. వారికి కుడా వారి, వారి వ్యాపారాలను చేసుకోవడం ద్వారా స్థిర ఉపాధికి ప్రణాలిక వేసినట్లు వెల్లడించారు. ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యంతో ఈ ఉపాధి మార్గాలను కల్పిస్తామన్నారు. వీలైనంత త్వరగా వీరికి తోడుగా అండగా నిలవాలని ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ విషయంలో బ్యాంకర్లు, అధికారుల సమన్వయంతో వేగంగా ముందుకు కదలాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత, ఆసరా కింద ఆప్షన్లు ఎంచుకున్న వారికి ఉపాధి కార్యక్ర మాలు సక్రమంగా జరిగే విధంగా ఏజెన్సీని నియమించాల న్నారు. జీవన క్రాంతి పథకంలో భాగంగా 70,719 మేకలు, గొర్రెలు అందజేసా మన్నారు. ప్రతి నెలా 5వేల మందికి మేకలు గొర్రెలు అందజేయాలన్నారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే సంక్షేమ పథకాల అమలులో ఏపీ చాలా ముందుకు పోతుందని సమావేశంలో బ్యాంకర్లు వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ పథకాల్లో రికవరీ పూర్తిశాతం ఉంటుందనే నమ్మకం కలిగిందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు కీలక గ్యారంటరుగా ఉంటుందన్నారు. వలంటీర్లును సత్కరించే కార్యక్రమం సీఎం జగన్ అధికా రులు పలు వివరాలు తెలిపారు. ఉపాధి హామీ కార్యక్రమం కింద2020-21లో 2328 లక్షల అత్యధిక పని దినాలు చేసినట్లు తెలిపారు. వైఎస్సాఆర్ సం పూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకూడదన్నారు. ఈ పథకం కింద మనం మ హిళలు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడులేని రీతిలో ≫2

# గడప,గడపకు సంక్షేమం

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** ప్రజా సంక్షేమమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి సురేష్ అన్నారు. యర్రగొండపాలెం మండంలోని కాశికుంట తండాలో సచివాలయం పరిదిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం రాష్ట్రపురపాలక పట్టణాభివృద్దిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నిర్వాహించారు. ముందుగా కాశికుంట తండాలో ఏర్పాటు చేసిన నూతన రైతుభరోసా, విలేజ్ క్లినిక్ భవనాలను మంత్రి సురేష్ ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏవిధంగా చేరుతున్నాయని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం లబ్ది చేకురించదని ఎంతో ఆనందంగా ఆయనకు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ధిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి ప్రజలను అప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధిసమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్ధేశం పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్ధేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని అమ్మఒడి వైయస్సార్ పింఛన్ కానుక,

## రైతుభరోసా, విలేజ్ క్లినిక్‌లతో మెరుగైన సేవలు
## సచివాలయాలతో అన్ని సమస్యలకు పరిష్కారం
## రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్



వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైఎస్సార్ విద్యదీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ గడప గడపకు ఆయన పర్యటన సాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటైన సచివాలయ వ్యవస్థ ద్వారా ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం అవుతున్నాయని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వాలంటీర్లు చక్కగా వివరించి లబ్ది చేకూరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న బాదుడే బాదుడుకు స్పందన లేకపోవడం 2024లో చంద్రబాబు బై బై చంద్రబాబు అని ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎల్‌డివో బీవీఎన్ సాయి కుమార్, మాజీ మార్కెట్‌యాడ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంద కిరణ్‌గౌడ్, జడ్పీటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాభిర్‌బాష, ముడమంచు బాలగురయ్య, ఎకువల ముసరలారెడ్డి, మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## టిటిడి ఎస్వీబిసికి సలహాదారుగా
# మంగ్లీ

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** గాయని సత్యవతి రాథోడ్(మంగ్లీ)కి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం లభించింది. తెలంగాణ నుంచి ఆమెను తిరుమల తిరుపతి దేవస్దానం నిర్వహిస్తున్న ఎస్‌వీబీసీ ఛానల్‌కు సలహాదారుగా ఏపీ ప్రభుత్వం నియమించింది. మంగ్లీ పేరుతో జానపద, చలనచిత్ర గాయని సత్యవతి ప్రసిద్ధురాలు. ఆమె భక్తి పాటలు పాడటంలోను దిట్ట జగ్గిబాబా ఆశ్రమంలో ఏటా శివరాత్రి, ఇతర సందర్భాల్లో ఆమె భక్తి, వేదాంత గీతాలను అద్భుతంగా పాడిఆధ్యాత్మికవాదులను తన్మయంలో ముంచెత్తిన సందర్భాలు ఉన్నాయి. మంగ్లీని ఎస్‌వీబీసీఛానల్ సలహాదారుగా కొద్ది నెలల క్రితమే నియమితులయ్యారు. అయితే ఆమె తాజాగా బాధ్యతలను స్వీకరిం ≫2

# 71వేలమందికి ఉద్యోగపత్రాలు

## రోజ్‌గార్ మేళాలో అందజేసిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశంలో డబుల్‌ఇంజన్ ప్రభుత్వాల్లో ఉపాధి మేళాలు మరింతగా కొనసాగుతాయని, కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే పార్టీ అధికారంలో ఉంటే భారీ ఎత్తున ఉద్యోగనియామకాలకు మరింత వీలు కలుగుతుందని ప్రధాని మోడీ అన్నారు. మంగళవారం 71వేల మంది యువతకు ఉద్యోగ నియామకపత్రాలను ఆయన అందచేసారు. ఇదే తరహా రోజ్‌గార్ మేళాలు ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోను, కేంద్ర పాలితప్రాంతాల్లో ఒకపర్యాయం నిర్వహించామని, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు కలుగుతున్నదన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం నినాదం బిజెపికి అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నినాదంగా మారింది. ఇటీవలే ముగిసిన హిమాచల్‌ప్రదేశ్ ≫2

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

## రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఉద్యోగాలు పొందిన వారితో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

**పరవాడ,(విశాఖపట్నం) నవంబర్ 22, ప్రభాతవార్త** భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సింహాద్రిలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ మేళానుద్దేశించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్ సందేశాన్ని అందించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కలిగిన భారత్ భవిష్యత్ ఎంతో బాగుండనుందని అన్నారు. జి20సదస్సును త్వరలో భారత్‌లో నిర్వహించనున్నామని అన్నారు. యువత భారత్ లక్ష్యం నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. కరోనా కష్టకాలంలో భారత్ కొంత మేర వెనుకంజ పడిన ప్రపంచ దేశాల్లో భారత్‌ను ప్రధాని నరేంద్ర మోడీ మెరుగైన దిశగా అడుగులు వేయ డానికి అనేక కఠిన నిర్ణయాలు కారణంగా కొవిడ్ మహమ్మరి నుండి ప్రజలందిరికి టీకాలు వేయించి ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. భారత్‌లో యువశక్తికి ప్రాధాన్యతనిస్తూ ఖర్మ భారత్ పేరుతో ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెల 70వేల మందికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. యువతకు మౌలిక సదుపాయాల రంగంలో కూడా ముందజంలో ఉండడానికి స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణనిస్తున్నామన్నారు. కరోనా సమయంలో వైద్య పరికరాలు, వేక్సిన్‌లు సైతం విదేశాలకు ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతిలేని భారత్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014 నాటికి దేశంలో 723 యూనివర్సిటీలు ఉంటే ప్రస్తుతం 1050 యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని అన్నారు. విదేశీ యువతను విద్య కోసం ఆకర్షించే స్థాయికి భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. దేశంలో ప్రధాని జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డు రహదారులు అభివృద్ధి పనులు ప్రారంభమైయ్యాయని అన్నారు. యువతకు ప్రభుత్వ రంగంలో ఉపాది కల్పించేందుకు రోజ్‌గార్‌మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అజాదికా అమృత మహోత్సవాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే యేడాది ఆగస్టు నాటికి అన్ని రంగాల్లో కలుపుకుని ≫2

# వేటకొడవళ్లకు రేంజర్ బలి

## తెలంగాణలో గుత్తికోయల దారుణకాండ

2లో



## వైఎస్సార్సీపై తిరుగుబాటుకు ప్రజలు రెడీ: నాదెండ్ల

**విజయనగరం/ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరగబడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. విజయనగరంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశాలకు విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై తీవ్రవిమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనసేనకు కాండక్ట్ సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నందుకే తమపార్టీని రౌడీ సేన అంటున్నారని, ముఖ్యమంత్రి జగన్ స్థాయి తగ్గించుకుని వ్యాఖ్యలు చేస్తున్నారని మనోహర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో పరదాలు లేకుండా సీఎం జగన్ తిరగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రా లో జనసేన పార్టీ బలోపేతంపై ≫2

# విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

**విజయవాడ, నవంబరు22 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఏపీ పెండింగ్ అంశాలపై ఈ నెల23న బుధవారం కీలక సమావేశం జరుగుతుంది. కేబినెట్ సచివాలయంలోని కేంద్ర, రాష్ట్రాల సమన్వయ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం ఏర్పాటు చేసారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న అంశాల జాబితాను ఈ నెల మొదటివారంలోనే అందించాలని ఏపీని కేబినెట్ సేక్రటేరియట్ ఆదేశించింది. ఆ మేరకు ఏపీ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మకు సమాచారం అందించింది. ఆయా మంత్రిత్వ శాఖల వద్ద ఏపీకి సంబంధించిన పెండింగ్ అంశాల జాబితాను కుడా కేబినెట్ సెక్రటేరియట్ కోరింది. విభజన చట్టంలో ఏపీ కోసం ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు, నేరవేర్చిన అంశాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిపై తొలిసారి సమీక్షను జరుపనున్నారు. ఉన్నత విద్యాసంస్థలు, ఎయిమ్స్, మౌలిక సదుపాయాలు, పోలవరం ప్రాజెక్ట్, రైల్వేజోన్, ప్రత్యేక హోదా ,రాజధానిని హైదరాబాద్‌కు అనుసంధానం చేయడం, కొత్త రాజధానికి ఆర్థిక సహకారం అందించడం వంటి వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన మొత్తం 34 పెండింగ్ అంశాలను కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ అజెండాలో పెట్టింది. ≫2

# వాయుగుండంతో భయం భయం

## పులికాట్ సరస్సులో ఆగిన చేపల వేట



పులికాట్ తీరంలో వేట లేకుండా నిలిచిన పడవలు

**తడ, నవంబరు 22 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ హెచ్చరికలతో పులికాట్ తీరప్రాంతం భయాందోళనతో ఉంది. తిరుపతి జిల్లా పరిధిలో విస్తరించిన పులికాట్ సరస్సు దీవులు, జాలర్ల కుప్పాలలో పనులు మానుకున్నారు. అధికారులు కూడా ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. మంగళవారం మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కుప్పాల జాలర్ల గురించి ఆరా తీశారు. ఇప్పటికే వేట మానుకొని వెనక్కి వచ్చిన జాలర్లు మళ్లీ పడవలు తీయవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సరస్సులో సోమవారం మధ్యాహ్నం ఒక పడవ మొరాయించి దిశ మారడంతో ఇరకం దీవి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మత్స్యశాఖకుచెందిన సాగరమిత్రలు, గ్రామ మత్స్యసహాయకులు కుప్పాలకు వెళ్లి వారి ≫2

23-11Pg4 final:Layout 1 11/23/22 11:58 PM Page 1



వార్త

కొన్ని సందర్భాల్లో మౌనమే
భయంకరమైన విమర్శ అవుతుంది.
–జాన్ లాసెటర్

–చార్లెస్ బక్స్‌టన్

# భయపెడుతున్న భూకంపాలు!


ప్రకృతి విలయాలకు కేంద్రంగా కొనసాగుతున్న ఇండోనేషియాను మరోసారి భూకంపం వణికించింది. రెండురోజుల్లోనే రెండుసార్లు సంభవించిన భూప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అత్యంత జనసాంద్రత కలిగిన సింజయూర్‌ప్రాంతంలో సంభవించిన భూకంపం రిక్టర్‌స్కేలుపై తక్కువస్థాయిలోనే ఉన్నా ప్రాణనష్టం, ఆస్తినష్టాలు అపారంగా ఉన్నాయి. గతంలో జపాన్, ఇండోనేషియాల్లో తరచూ భూకంపాలు వస్తుండేవి. రానురాను జపాన్‌లో అవి తగ్గినా ఇండోనేషియాలో మాత్రం భూప్రకంపనలు పెరిగి పోతున్నాయి. 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాలో భూకంపం వస్తేచాలు వారంతా భయపడిపోతారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పేరున్న ఈ ప్రాంతంలో ఎక్కువ అగ్నిపర్వతాలున్నాయి. అదే రింగ్‌ప్రాంతంలో ఇండోనేషియా ఉండటంవల్లనే ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవించి ప్రాణ, ఆస్తినష్టాలను కలుగ చేస్తున్నాయి. ఇండోనేషియా మొత్తం భారీ అగ్ని పర్వతంపై ఉంటుందని సర్వేల్లో గతంలోనే వెల్లడి అయింది. భూమిలోపల ఉన్న టెక్టానిక్‌ప్లేట్ల రాపిడి కారణంగా సంభవించడం, అగ్నిపర్వతాలనుంచి వచ్చే అతితీవ్ర ఒత్తిడివల్ల భూఫలకాలు కదులుతుండటం వల్ల భూకంపాలు సంభవిస్తున్నట్లు భూగర్భసర్వే శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అందువల్లనే తరచూ ఇండోనేషియాలో భూకంపాలు సంభవిస్తున్నట్లు వారి కథనంగా ఉంది. తాజాగాజరిగిన భూకంపం అత్యంత జనసాంద్రత కలిగిన ప్రధాన ద్వీపం జావాలో సంభవించింది. సియాంజూర్ ప్రాంతంలో భూమికి పదికిలోమీటర్ల లోతున సంభవించిన భూకంపం ప్రజల్లో ప్రకంపనలు సృష్టించింది. లెక్కలు తేలనివిధంగా మృతుల సంఖ్య పెరుగుతూ పోతోంది. ఇప్పటివరకూ 268 మంది చనిపోయారని, వెయ్యిమందికి పైగా గాయపడినట్లు కథనాలు వెలువడుతున్నాయి. విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుండటంతో కొన్ని చోట్ల ఆసుపత్రి వెలుపలే బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు. ప్రకృతి విలయాల రక్షణ బృందాలు తవ్వి శోధిస్తున్నకొద్దీ అక్కడ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఈ పట్టణంలో భూప్రకంపనల ధాటికి భవనాలు శిథిలం కావడంతోమరణాలు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంది. సియాంజూర్‌కు వంద కిలోమీటర్ల దూరంలోని రాజధాని జకార్తాలో కూడా ఈ ప్రభావం కనిపించింది. అక్కడసైతం అపార్టుమెంట్లు, కార్యాలయాలు కూడా కంపించాయి. ప్రాణభయంతో ప్రజలు, ఉద్యోగులు వీధుల్లోకి పరుగులుతీసారు. ఈ ఏడాది ఫిబ్రవరినెలలోనే పశ్చిమ సుమత్రా ప్రాదేశిక ప్రాంతంలో 6.2 తీవ్రతతో వచ్చిన భూకంపంలో 25 మందిచనిపోయారు. 460 మందిచనిపోయారు. గత ఏడాది జనవరిలో సులవేసిద్వీపంలో వచ్చిన భూకంపం ధాటికి 100మందికిపైగా చనిపోయారు. తాజాగా సంభవించిన భూకంపం తర్వాతకూడా 1.8నుంచి నాలుగు పాయింట్ల తీవ్రతతో 25సార్లుప్రకంపనలు సంభవించాయి. ధ్వంసమైన ఇళ్లనుంచి నిరాశ్రయులైన 13వేలమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సిజేదిల్‌గ్రామంలోకూడా శిథిలాలకింద ఇప్పటికీ కొందరు చిక్కుకున్నారు. ఇదిలా ఉంటే భూకంపం భయాలు మరువకముందే సాల్మన్‌దీవుల్లో తాజాగా భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 7 పాయింట్ల తీవ్రతతో నమోదయిందని సీస్మిక్‌సర్వే విభాగం అధికారులు తెలిపారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా సుమారు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతున భూకంపం కేంద్రీకృతం అయిందని అమెరికా భూగర్భసర్వేవిభాగంప్రకటించింది. పసిఫిక్‌రింగ్‌ఆఫ్‌ఫైర్‌గా పిలుస్తున్న ఇండోనేషియాలో భూకంపాల చరిత్ర ఎక్కువే. సులవేసి, సుమత్రా, పశ్చిమ న్యూగుయినా, మలక్కా, జావా, వార్టన్ బేసిన్, పపువా, ఉత్తర మలుకు ప్రాంతాల్లోనే ఎక్కువ సంభవిం చాయి. ఎక్కువశాతం భూకంపాలన్నీ కూడా ద్వీపకల్పాలు అత్యంత జనావాస ప్రాంతాల్లోనే సంభవించాయి. హిందూమహాసముద్రంలో సంభవించిన సునామితోనే 2.5 లక్షలమంది చనిపోయిన సంగతి తెలిసిందే. ఈసునామి ప్రభావం ఆనాడు ఇరుగుపొరుగు ప్రపంచదేశాలపై తీవ్రస్థాయిలో చూపిం చింది. ప్రస్తుత భూకంపం లో స్కూలు విద్యార్థులు భవనాలు శిథిలం అయి చిక్కుకుపోయారు. మృతుల్లో చిన్నారులు కూడా అధికంగా ఉన్నట్లు తేలింది. ఓవైపు విద్యుత్‌సరఫరా లేకపోవడం, ఆసుపత్రుల్లో అవసరమైన వనరులు కొరవడటంతో బాధితులు అల్లాడిపోతున్నారు. అంబులెన్సులు సకాలంలో చేరలేకపోవడంతో అందుబాటులో ఉన్న పికప్ ట్రక్కులు, బైక్‌లపై కూడా ఆసుపత్రులకు తరలించారు. పార్కింగ్ ప్రాంతాలు దవాఖానాలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంలో ఇస్లామిక్ బోర్డింగ్ స్కూళ్లు, మసీదులు ఎక్కువ ఉంటాయి. ఇక్కడ పగటిపూట తరగతులు పూర్తయ్యాక అదనపు తరగతులకోసం విద్యార్థులు స్కూళ్లలోనే ఉండిపోయారు. ఈసమయంలో భూకంపం రావడం, పాఠశాల భవంతులు కూలి పోవడంతో ఎక్కువమంది చిన్నారులు విగతజీవులుగా మారిపోయారు. సముద్రగర్భంలోను, భూగర్భంలోను ఏర్పడుతున్న టెక్టానిక్ ప్లేట్ల కదలికల కారణంతోనే ఈ భూకంపాలు సంభవిస్తున్నాయి. ఇండోనేసియా వంటి దేశాలు పసిఫిక్‌రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉండటంతో ఈభూకంపాలు మరింతగా ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే మూడుసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. వీటిని అరికట్టే సామర్థ్యం, పరిజ్ఞానంవైపు అడుగులు వేయలేకపోయినా ఈ వైపరీత్యాల ధాటికి తట్టుకునే విధంగా ప్రజలను సన్నద్ధంచేయడం ఒక్కటే ఇపుడు పాలకుల ముందున్న తక్షణ కర్తవ్యం అని చెప్పకతప్పదు.

మోక్షం అంటే నిష్క్రియలో స్వేచ్ఛ కాదు. క్రియాశీలతలో స్వేచ్ఛ కలిగి ఉండడమే మోక్షం.




స్వామి చిన్మయానంద

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### ప్రజాధనం వృథా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పు ఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సి నపరిస్థితి ఎందుకువస్తుంది.కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### స్పష్టత ఆవశ్యకం

**పవన్‌కళ్యాణ్** ప్రభుత్వం వ్యతిరేకఓటు చీలనీయమంటున్నారు. అదే సందర్భంలో రోడ్‌మ్యాప్ అన్నారు. ప్రధానిని కలిశారు. ఏమి మాట్లాడుకున్నారో తెలియాలి. మరోవైపు జగన్‌మోహన్ రెడ్డి మా బంధం బలీయమైనదని ప్రధాని సమక్షంలోనే తేల్చి చెప్పారు. ఇప్పుడు బిజెపితో కొనసాగాలా లేక ఇతర ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ప్రభుత్వంపై పోరాడాలా అన్నది పవన్ కోర్టులోఉంది. వారు సరైన నిర్ణయం తీసుకుంటే వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఏబలం లేని బిజెపితో కలిసి ముందుకు పోతానంటే అదివారి ఇష్టం.బిజెపి స్వరానికి,జనసేన స్వరానికి తేడా కనపడుతున్నది. నాదెండ్ల మనోహర్ ఒకటి చెప్తుంటే సోమువీర్రాజుఅందుకు భిన్నమైనసంకేతాలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనారావచ్చు. ఇప్పుడు అన్ని వైపుల నుంచి స్పష్టత వస్తే ఆయా పార్టీలశ్రేణులు వారివారి కార్యక్రమాలతో ముందుకు పోతారు. ఇప్పుడు బంతి జనసేన కోర్టులోనే ఉంది..

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

**రాష్ట్రంలోని** కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరకాలంగడిచిపోయింది.అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు.మూడు రాజధానులు,పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-కె.రామ్మోహన్‌రావు, విజయవాడ

### టిపిసిసి పేరు మార్చాలి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఏర్పడి దాదాపు పదేళ్లు పూర్తవుతున్నా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 'ప్రదేశ్ కాంగ్రెస్' అన్న పేరుతోనే కొనసాగడం విడ్డూరంగా ఉంది. 2012లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంమొత్తం తెలంగాణ స్టేట్ (టిఎస్) పేరు మాత్రమే కనిపించాలని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ పేరుతోపాటు, రాష్ట్రంలోని అన్ని వాహనాలు నెంబర్లుకూడా తక్షణం టిఎస్ కోడ్‌లోకి మారిపోయాయి.రాజకీయపార్టీలు, స్వచ్ఛందసంస్థలు కూడా తెలంగాణ స్టేట్ పేరుతోనే కొత్త నామకరణం చేసుకున్నాయి. అయినప్పటికీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ కాంగ్రెస్ విభాగానికి తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అని కాకుండా తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ పేరుతోనే రాష్ట్ర పార్టీని కొనసాగించడంసరికాదు. ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్‌సీనియర్ నేతలు ఆలోచించి టిపిసిసి పేరుని టిఎస్‌సిసి పేరుగా మార్చాలి.

- పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ప్రజలు బుద్ధిచెప్పారు

**మునుగోడులో** గెలుపుకోసం బిజెపి తీవ్రంగా ప్రయత్నించింది. కేంద్ర మంత్రులు రాష్ట్ర నాయకులు నెలరోజుల నుంచి మునుగోడులో తిష్టవేసుకూర్చున్నారు. లెక్కలేనన్ని బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఇంతేకాక విచ్చలవిడిగా డబ్బులు, మద్యం, మాంసం పంపిణీ చేశారు. ఇన్నీచేసినా ఉప ఎన్నికలో బిజెపి గెలవలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థి రెండో స్థానం మాత్రం దక్కించుకోగలిగారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడులో గల పేరు ప్రతిష్టలు అక్కడి ప్రజలకు ఆయనపై గల ప్రేమాభిమానాలే అందుకు కారణం. ఉప ఎన్నికను బిజెపి అనవసరంగా తెచ్చిపెట్టింది. అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

**రాష్ట్రంలో** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరోకోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు. వాస్తవ పరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వంజగనన్న గోరుముద్దలు,విద్యారంగంలో విప్లవాత్మక మార్పులంటూ కోట్ల రూపాయలతో ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఫలితాలు అన్ని పార్టీలకు మును(పటి)గోడే

**మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారు రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం.**

**ఐ.వి. మురళీకృష్ణ శర్మ**

దేశంలోనే అత్యంత ఖరీదైన మునుగోడు ఉప ఎన్నికల హడావుడి ముగియడంతో ఇప్పుడురాష్ట్రంలో భవిష్యత్ రాజకీయాలపై చర్చలు మొదలయ్యాయి. మునుగోడు ఎన్నికల ఫలితాల ప్రభావంతో రాబోయేకాలంలో రాష్ట్ర రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తికరమైన చర్చప్రారంభమైంది. టిఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మునుగోడు బలమైన నియోజకవర్గం. 2018 సాధారణ ఎన్నికల్లో 12వేల ఓట్లు మాత్రమే సాధించి బిజెపి బలం నామమాత్రమే అయినా ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యక్తిగతంగా పట్టుఉంది. 2014లో 38వేల ఓట్లమెజార్టీ సాధించిన కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు కెసిఆర్ మొదలుకొని మంత్రులు, పార్టీ రాష్ట్రయంత్రాంగం అంతా అస్త్రశస్త్రాలతో అదరగొట్టినా పదివేల మెజార్టీతో గట్టెక్కారు.బిజెపి రాష్ట్ర రాజకీయాల్లో బలోపేతం కావడానికి మునుగోడును ఒక ప్రయోగశాలగా చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి ఓటమి చెందినా మరోవైపు రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తున్నాం అనే సందేశాన్ని మాత్రం బిజెపిఇవ్వగలిగింది. మునుగోడులో ఎంతో ఘనచరిత్ర ఉన్న కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ. టిఆర్ఎస్ మునుగోడు ఉప ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాలు గుప్పించింది. మద్యం, డబ్బు పంపిణీ విచ్చలవిడిగా పంచిందనే ఆరోపణలు ఈ పార్టీపై వచ్చాయి. మద్యానికి సంబంధించి స్వయానా మంత్రి మల్లారెడ్డి ఉన్న వీడియోలు సంచలనంగా మారాయి. టిఆర్ఎస్ అధికారాన్ని కూడా అనుకూలంగా మల్చుకుందనే వార్తలు రోజూ చూశాం. చివరికి ఎన్నికలరోజు కూడా ఓటు వేయని గ్రామస్తులకు అభివృద్ధి పనులకు సంబంధించి స్వయానా కెటిఆర్ ఫోనులో హామీ ఇచ్చిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విధంగా అర్థ, అంగ బలాన్ని టిఆర్ఎస్ పార్టీ దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. వామపక్షాలకు సుమారుపాతిక వేల వరకు ఓటు బ్యాంకుండడంతో కెసిఆర్ ముందుచూపుతో వారితో జతకట్టారు. ఈ పరిణామాల మధ్య టిఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందనే అంచనాలు ఏర్పడ్డా ఎన్నికల ఫలితాలు మాత్రం టిఆర్ఎస్ ఊహించిన స్థాయిలో లేవనే చెప్పవచ్చు. గ్రామీణస్థాయిలో కూడా టిఆర్ఎస్‌కు బిజెపి సవాలు విసిరింది. ఈ ఫలితం ప్రభావం ఆ పార్టీపై వచ్చే సాధారణ ఎన్నికల్లో తప్పకుండా ఉంటుంది. రెండుసార్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పై ప్రభుత్వ వ్యతిరేకత ప్రారంభమైందనడానికి ఈ ఫలితాలు నిదర్శనం. ఒక ఎన్నికపై ఇంత దృష్టిపెట్టిన ఆ పార్టీ వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలపై ఈ విధంగా కేంద్రీకరించడం సాధ్యం కాదు. 2018 ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుండి ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరడంతో ఆయా నియోజకవర్గాల్లో అప్పుడు ఓడిపోయిన టిఆర్ఎస్ అభ్యర్థుల అసంతృప్తి నెలకొంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే మునుగోడులో గెలిచినా టిఆర్ఎస్‌కు అంతర్గతంగా హెచ్చరిక సూచనలే కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపిది బలం కాదని ప్రచారం చేయడానికి మాత్రం అనుకూల పరిస్థితులు కెసిఆర్ బృందానికి ఏర్పడ్డాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక సీటు మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిజెపికి 2019లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా వీచిన మోడీ అనుకూల పవనాలతో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలిచింది.దుబ్బాక, హుజురాబాద్ ఉపఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల ఫలితాలు కలిసి వచ్చాయి. ఈ విజయాలతో దూకుడు ప్రదర్శించిన బిజెపి మరింత ఎదగాలనే భావనతో మునుగోడు ఎన్నికను ఏరికోరి తెచ్చుకుంది. నియోజకవర్గం అభివృద్ధికోసమే తాను రాజీనామా చేసినట్టు రాజగోపాల్‌రెడ్డి చెప్పినా కాంట్రాక్టులకోసమే ఆయన పార్టీమారారనే విషయాన్ని టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఇవి అనవసర ఎన్నికలనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురాగలిగాయి. గంపగుత్తుగా కాంగ్రెస్ నేతలు,ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ మారుతారని బిజెపి భావించినా రాజగోపాల్‌రెడ్డి అనుచరులు, అభిమానులు తప్పపూర్తిస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు రాలేదు. టిఆర్ఎస్‌తో పోటీపడుతూ బిజెపి కూడా మద్యం, డబ్బు పంపిణీ చేసిందనే ఆరోపణలు వచ్చాయి. మునుగోడు ఎన్నికల్లో విజయం సాధిస్తేరాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలోని అసంతృప్తి నేతలతోపాటు వివిధ సామాజిక వర్గనేతలు పార్టీలో చేరుతారని ఆ పార్టీ ప్రణాళికలు రూపొందించింది. కానీ తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు మునుగోడులో బిజెపి ఓటమి రాష్ట్రంలో ఆపార్టీ విస్తరణకు కాళ్లకు బంధాలేసినట్టు అయింది. బిజెపి ఓటమితో ఆపార్టీలోకి చేరుదామనుకునే నేతలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితులుఏర్పడ్డాయి. బిజెపిలో చేరాలనుకునేవారు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. అదీగాక ఆపరేషన్ ఫాంహౌస్ ఘటనతో కూడా జంకుతున్నారు.మునుగోడు ఎన్నికల్లో అన్ని విధాలా నష్టపోయింది నిస్సందేహంగా కాంగ్రెస్ పార్టీయే. గతంలో నియోజకవర్గంలో ఆరుసార్లు విజయంసాధించి కాంగ్రెస్ ఇప్పుడు డిపాజిట్ కోల్పోవడం స్వయంకృతాపరాధమే. రేవంత్‌రెడ్డి పార్టీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి నుండి పార్టీలో మొదలైన వర్గపోరు మునుగోడు ఎన్నికతో పరాకాష్ఠకు చేరింది. అభ్యర్థి ఎంపిక నుండి ప్రచారం వరకూ అన్ని అంశాలలో అసంతృప్తులు బట్టబయలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీకి కీలక నేతలున్నా మునుగోడులో ఘోర పరాజయం పార్టీకి కోలుకోలేని దెబ్బే. 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన స్రవంతికి 27వేల ఓట్లురాగా ఇప్పుడు 23వేల ఓట్లే రావడం ఇక్కడ గమనార్హం. రేవంత్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేసినా లాభం లేకుండాపోయింది. ఎన్నికలకు ముందే తనను,పార్టీని అణగదొక్కడానికి టిఆర్ఎస్, బిజెపి పార్టీలతో కొందరు కాంగ్రెస్ నేతలు చేతులు కలిపారని రేవంత్ కన్నీరు పెట్టారు. ఈ ఎపిసోడ్‌తో ఆయనకు ఎంత సానుభూతి వచ్చిందో అటుంచితే ఎన్నికకు ముందే ఆయన చెతులెత్తేశారనే సంకేతాలు వెళ్లడంతో పార్టీ అభిమానులు, తటస్థంగా ఉన్న ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేకుల ఓట్లు బిజెపికి బదిలీ అయి కాంగ్రెస్ ధరావత్తు కోల్పోవడానికి కూడా కారణమయ్యాయి. కాంగ్రెస్ నేతల అంతర్గత రాజకీయాలకు పార్టీఅగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర కూడా తోడయింది. ఎన్నికల ప్రచారంపై ఆసక్తి లేనివారు మునుగోడు కాకుండా జోడోయాత్ర సాకుతో పలాయనం చిత్తగించారు. దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఉన్నప్పుడే ఈ ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిన ఫలితం రావడం యాదృచ్ఛికమే అయినా ఆయనకు ఇబ్బందికరమైన అంశమే. టిఆర్ఎస్‌లోని అసంతృప్తి నేతలకు రాష్ట్రంలో సంస్థాగతంగా బలంగాఉన్న కాంగ్రెస్ ఒక ఆశాజనకంగా ఉండేది.అయితే ఉపఎన్నికల్లో ఆ పార్టీవరుసగా పరాజయాలు పాలుకావడంతో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వారు మరోదారి చూసుకునే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడుతున్న ప్రస్తుత దశలో బిజెపి వెంటఉంటే లాభదాయకమని తటస్థ నేతలు భావిస్తారు.మతతత్వ పార్టీ అయిన బిజెపిని అడ్డుకుంటామనే వామపక్షాలు ఎంఐఎంకు మిత్రపక్షంగా ఉన్నటిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడం అవకాశవాదమే.మునుగోడులో ఉప ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ ఒక్కమారే గెలిస్తే,వామపక్షాలకు ఐదుసార్లు గెలిచిన చరిత్ర ఉంది. ఈవిజయాలను పరిగణనలోకి తీసుకొని ఇక్కడ వామపక్షాలే పోటీకి సిద్ధమై, కెసిఆర్ మద్దతు కోరుంటే మునుగోడు ఉపఎన్నిక చరిత్ర మరోలా ఉండేది. బిజెపి బలపకుండా ఉండడానికి టిఆర్ఎస్‌కు మద్దతిచ్చినట్లు వారు సమర్థించుకుంటారు. అయితే ఇంతకాలం కెసిఆర్ ప్రభుత్వంపై వారు చేసిన విమర్శలన్నీ ఒప్పుఅవుతాయా? టిఆర్ఎస్‌తో ఉంటూనే ప్రజాసమస్యలపై నిలదీస్తామంటారు. టిఆర్ఎస్‌తో జతకట్టినప్పటి నుండి వారురాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కంటే కేంద్రప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపిస్తున్నారనేది బహిరంగ రహస్యం.వచ్చే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వామపక్షాల మధ్య అవగాహన ఉంటుందనే వార్తలొస్తున్నాయి. అప్పుడు మళ్లీ ఈ వామపక్షాలు కొన్ని స్థానాలకే పరిమితమవడం ఖాయం. ●



# పోషకాహారలోపం మహిళలకు శాపం

**ఐ.పి.రావు**

పురాతన కాలంగా మనదేశం పితృస్వామిక కుటుంబ వ్యవస్థ. దీనిలో భాగంగానే దాదాపు ప్రతీఇంట్లో పురుషులు, ఇంట్లో పెద్దలు భోజనాలు అయ్యాక మాత్రమే, మహిళలు ఆఖరున భోజనం చేయడం అలవాటుగా వస్తున్నది. కుటుంబ పనిభారం అధికంగా ఉండుట జరుగుతుంది. దీంతో మిగిలిన ఆహారం భుజించడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించకపోవడంతో తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మైక్రో న్యూట్రీషన్లు అనగా ఐరన్, జింక్, ఫోలిక్ వంటివి లభించక బలహీనత ఏర్పడుతుంది.దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు అని ఇటీవల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతెలిపింది. ఇక కోవిడ్ కారణంగా చాలామంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం వల్ల చాలా కుటుంబాల్లో మూడు పుటలా తిండిలేని స్థితిలో ఉండటంతో, మహిళలు ఆరోగ్యపరిస్థితి క్షీణిస్తుంది అని వైద్యనిపుణులు చెబుతున్నారు. సంపాదన లేమి కారణంగా మహిళలకు స్వయం సమృద్ధి లేకపోవడంవల్ల సరైన ఆహారం అందుటలేదు. చాలా కుటుంబాల్లో వేతన జీవులు మగవారే. దీంతో మహిళలు తమకు కావలసిన ఆహారం,ఆరోగ్య అవసరతలు తీర్చుకోవడానికి మగవారిపై తరచూ ఆధారపడి ఉండుట వలన వీరి జీవితాలు అసంపూర్ణంగా ఉండుట గమనార్హం. ఒకవేళ ఏ రకమైన ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొన్నా, నేటికీ పురుషులతో సమానంగా మహిళల వేతనాలు సౌకర్యాలు పొందుట లేదు. అసంఘటిత రంగంలో, వ్యవసాయరంగంలో ఈ వివక్షత ఎక్కువగాకొనసాగుతోంది. నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, కుటుంబ కట్టుబాట్లు, సామాజిక అంశాలు మహిళల విషయంలో పెద్దపాత్ర పోషించుటచే నేటికీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వెనుకంజలో ఉంటున్నారు.పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి విషయాల్లో సమాన హక్కులున్నా, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నా నేటికీ అవి అన్నియు నీటిమీదరాతలే అన్నట్లు ఉన్నది. మహిళలు, బాలికలు పట్ల వివక్షత కుటుంబస్థాయి నుంచి కొన



సాగుతున్న వైనం. పురుషాధిక్య సమాజంలో మహిళలకు రక్షణ, విద్య,వైద్యం, స్వయం సమృద్ధి, స్వావలంబన సాధించాలంటే పురుషుల ఆలోచనాధోరణి మారాలి. మహిళలు విద్య అభ్యసించాలి. ప్రభుత్వాలు కోర్టులు కలిగించిన సౌకర్యాలు, ఉత్తర్వులు మహిళలు సాధ్యమైనంత త్వరగా అవగాహన చేసుకోవాలి. వారి జీవితాలు వెలుగుమయం చేసుకోవాలి. ప్రభుత్వాలు, పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలు బాలికలకు రక్షణ భద్రత కల్పించాలి. ఇప్పటికే ఆరోగ్యం చికిత్సలు,అమ్మఒడి,బాలింతలకు పోషకాహారం, విద్యాసౌకర్యాలు,మధ్యాహ్నభోజన పథకం ద్వారా చిక్కీలు, గుడ్లు అందించడం శుభపరిణామం.అలాగే శానిటరీ నేపకిన్స్ వంటివి అందించుట జరుగుతుంది.ఎంత తిన్నాం అని కాకుండా ఏమితిన్నాం అనే భావన అందరిలోరావాలి. శరీరానికి అవసరమైన పోషకాలు ప్రాధాన్యంగా ఆహారం తీసుకోవాలి. అయితే ప్రస్తుతం ఉన్న అధికధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటివి కుంగదీస్తున్నాయి. పేదరికం రోజురోజుకు పడగ విప్పి నాట్యం చేస్తున్నది. వారానికి ఒక రోజు కూడా పని దొరకని పరిస్థితుల్లో అనేక కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా మరెన్నో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. భవిష్యత్తులో భారత్ జనరేషన్ తరం బలంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యం, శక్తిమీదనే ఆధారపడి ఉంటుంది అనే విషయాన్ని మరువరాదు. లేనియెడల భవిష్యతు తరం బలహీనంగా మారుట తథ్యం. అనారోగ్యంతో బాధపడుతూ రోగాలతో, నిసత్తువతో నీళ్లేనమిలే పరిస్థితి ఏర్పడుతుంది. దీనినిఅధిగమించడానికి ముఖ్యంగా మహిళలు,బాలికలుఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ముఖ్యంగా ప్రభుత్వాలు సరైన చర్యలు చేపట్టాలి. విద్యవైద్యం మహిళాసంక్షేమ పథకాల పట్ల ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. పురుషులు, మహిళలు సమానమే అనేభావన ఇంటి నుంచి ప్రారంభంకావాలి. ముఖ్యంగా గృహహింస విడనాడాలి.మహిళలు లేకపోతే పురుషులు మనుగడేలేదని గ్రహించాలి.సాటిమానవుల వలే మహిళలను చూసేవిధానం అందరిలోరావాలి.మహిళలను దేవతలువలే చూసే ఈ దేశంలో, మహిళలపట్లమగవారిలో ఉన్నవివక్షత ఇకనైనా తొలగిపోవాలి.●

# పరస్పర హనన విధానాలతో మానవాళికి ముప్పు

**బి.లలితానంద ప్రసాద్**

ప్రపంచ ఆర్థికం మరోమారు సంక్షోభం ఎదుర్కొంటుంది. ఈసారి ప్రచ్ఛన్న యుద్ధ అనంతరం ప్రపంచమంతా పరస్పర సహకార లోపం వలన ఇప్పటి వైఫల్యం మరింత క్లిష్ట పరిస్థితిగా మారింది. గతంలోలాగా సహకారానికి బదులు సంపన్న శక్తివంత దేశాలు ఇప్పుడు ఒకరినొకరు కుదించుకునే ప్రయత్నాలూ ఎంతకు ముగియని ఆర్థిక సంక్షోభాలకు కారణం అవ్వడం ఎంతైనా దురదృష్టకరం.ఇది మానవాళికి ఎంతో ముప్పు. ఎంతగానో అభివృద్ధి నిరోధకం. బహురూపాల ఈ రిణామాలు ప్రపంచ మానవాళి అందరికీ ప్రమాదకరం, ఆందోళనకరం.ఈ అవాంఛిత పరిణామాల్ని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్స్ ప్రెసిడెంట్ అయిన ఆడమ్ పోసిన 'ఆర్థిక అంశాలను ఒక స్థాయిలో ఇంతగా ఆయుధీకరించడం గత దశాబ్దాల్లో బహుశా ఎన్నడూ చూడలేదు' అన్నారు. "మనకు జీ-20 ఆర్థిక వ్యవస్థలు మరో జి-20 ఆర్థికవ్యవస్థలకు హాని కలిగించేవిగా ఉన్నాయి.ఇది ఒక విభిన్న ప్రపంచం' అని విపులీకరించారు. ఇటీవల ముగిసిన జీ-20 దేశాలసమావేశం వీటికి ఎలాంటి పరిష్కారాలు చూపించనున్నదో మన దేశ నేతృత్వంలో అని ఆసక్తితో వేచి చూస్తుంది ప్రపంచమంతా.యూరోప్ ఇప్పటికే ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతోంది. అందుకు పెరిగిన ధరలతో పాటు రష్యా నుంచి తగ్గిపోయిన సహజ వాయువు సరఫరా రష్యా ఇంధన సప్లై పై యూరోపు నిషేధాల కారణమని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 1.75 శాతం పెంచింది గతంలోని 0.75 శాతం నుండి. దీనికి ద్రవ్యోల్బణం నివారణ కారణంగా చెబుతున్నారు.ఇప్పుడు యూకేలో గత 41సంవత్సరాలలో ఎన్నడూ లేనంత అధిక ద్రవ్యోల్బణం ఉంది. ఈ వడ్డీల ప్రభావం ఉత్పత్తి వ్యయంపై మరింతగా చూపక మానదు. అమెరికా వాణిజ్య విభాగం గత నెల మొదటివారంలో ప్రకటించిన ప్రకారం ద్రవ్యోల్బణంతో సవరించిన జి.డి.పి.2.6 శాతం ఈ సంవత్సరం సెప్టెంబరులో ముగిసిన మూడోక్వార్టర్లో పెరిగినట్లు పేర్కొన్నారు. ఇది గత రెండు క్వార్టర్లో లేక తొలి అర్థ సంవత్సరంలో తగ్గిన జిడిపితో పోల్చినప్పుడు మెరుగుదల. కానీ అక్కడ వినియోగ వ్యయం కొనుగోలు శక్తితగ్గడంతో మందగించింది. ట్విట్టర్, అమెజాన్, మెటా లాంటి అనేక పెద్దసంస్థలు సైతం పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో ఇవి అనేక దుష్పరిణామాలకు దారితీస్తున్నాయి. వేతనాలు లేక పెరగక అక్కడ హౌసింగ్ కుదించుకుపోయింది. ఈ పరిణామాలు అక్కడ మరోసారి ఆర్థిక బలహీనతలు చూపిస్తున్నట్లు ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ పెంచిన వడ్డీరేట్లు గృహ నిర్మాణంపై ప్రతికూలంగా ప్రభావితం గావిస్తుంది. అదే విధంగా చమురు ధరలు వేసవి అనంతరం తిరిగి పెరగడం ప్రారంభించాయి.ఈ సమస్యల్లో అంతర్లీనంగా సౌదీఅరేబియా ప్రమేయంఉంది.అమెరికా ఎంత మొరపెట్టుకున్నా వినకుండా మొహం చాటు చేసింది. వారి కోరిక మన్నించలేదు. పైగా వ్యతిరేకంగా వ్యవహరించింది. వారి చమురు ఉత్పత్తి పెంచకపోగా తగ్గించింది.పర్యవసానంగా అమెరికా తన ఆయిల్ ఉత్పత్తి పెంచుకోకతప్పలేదు. అది ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసింది. ఇప్పుడు అక్కడ ద్రవ్యోల్బణం గత నలభై సంవత్సరాలలో ఎన్నడూ లేనంతా ఉంది. ఈ పరిణామాలతో ఉభయ దేశాలు తమ దీర్ఘకాల వ్యూహాత్మక పొత్తుపై పునరాలోచన దిశగా పయనించడం తాజా పరిణామం. ఒకప్పటి అంతర్జాతీయ పరస్పర సహకార వికాసం అంతా కనుమరుగై పరస్పరం పరిహరించే కపట, స్వార్థ వ్యూహాలు తెర పైకి వచ్చి ద్వంద్వ ప్రమాణాల గజ్జె కట్టి నాట్యం చేస్తున్నాయి. పరస్పర హననం గావించుకునే ఈ ప్రయత్నాల్లో మానవాళి అంతాఅనుదినం అనంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోక తప్పడంలేదు. వీటికి కారకులెవరయినా ఫలితం మాత్రం ప్రతిఒక్కరు నిత్యం ఏదో రూపంలో అనుభవిస్తూనే ఉన్నారు. వీటి కారణంగా ప్రతిచోట ఉత్పత్తి, లాభాలు తరిగిపోవడం, నిరుద్యోగం పెరగడం సర్వసాధారణమైంది. ఏక కాలంలో అనేక దేశాలలో ఈ పరిణామాలు వేతనాలతో పాటు స్టాక్ మార్కెట్ల పైన, పరోక్షంగా జన జీవనంపైనా పడటం గమనార్హం. ప్రపంచ ఆర్థిక ఉద్రిక్తతలకు మరో మూల కారణం 'ఫెడరల్ రిజర్వ్'. అది తన వాణిజ్య భాగస్వాముల్ని తక్కువ చేయకున్నా ప్రపంచ వ్యాప్తంగా వాటి వృద్ధికి దోహదపడింది తక్కువ.వడ్డీరేట్లు పెంచడం ద్వారా వినియోగ డిమాండ్ తగ్గడానికి కారణమైంది. దీంతో మూడోక్వార్టర్లో దిగుమతులు గణనీయంగా తగ్గాయి. అమెరికాతో పాటు ఈ ఫెడ్ రిజర్వ్‌వడ్డీరేట్లు పెంపు విశ్వవ్యాపిత పరిణామాలకు కారణమైంది. ఇతర దేశాల్లోని ఇంత కాలంగా ఉన్న ద్రవ్య పెట్టుబడులు ఇక ఆ దేశాలను వదిలి బాండ్లు, డిపాజిట్ల రూపంలో అమెరికాకి ప్రవహిస్తాయి. దీని పర్యవసానంగా ఆయా దేశాల కరెన్సీ మారకం విలువ తగ్గి డాలర్ విలువ పెరుగుతుంది. పర్యవసానంగా ఆయా దేశాలవారు ఇంతవరకూ చెల్లించే వాటికి అదనంగా ఇంధన, ఆహార, ఇతరఅవసరాలకి చెల్లించాల్సి వస్తోంది. అందునా ఆ ధరలు డాలర్లపై ఆధారపడి ఉన్నప్పుడు మరింతగా. దీనితో కొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ మారకపు విలువ పతనం నిలుపుకునే ప్రయత్నంలో భాగంగా వారివడ్డీరేట్లనుపెంచుతున్నారు. అది అంతిమంగా వారివారి ఆర్థిక వ్యవస్థల పైన వివిధ రూపాలలో ప్రభావితమవుతుంది.ఏ రూపంలో, ఏ స్థాయిలో, ఎక్కడైనా, ఏ అంశానికి సంబంధించిన పరస్పర హనన ప్రయత్నాలూ ఉభయులకు ఉపయోగించవు. పైపెచ్చు వారితో పాటు మిగతా ప్రపంచానికి దీర్ఘకాల తీవ్రహాని కలుగజేస్తాయి. ఈ సదవగాహన, విజ్ఞత, వివేకాలు విధాన నిర్దేశకులకి తప్పనిసరిగా ఉండి తీరాలి. అప్పుడే వారు తమ ప్రజలకు నిజాయితీగా, సమర్థవంతంగా తగిన మేలు చేయగలరు. ఇక సరఫరా గొలుసులకు చెందిన ప్రతిబంధకాలు అనేకం. ఇప్పుడు సడలి మెరుగుదల కనిపిస్తుంది. ఈ కారణంగా విశ్వవ్యాప్త వాణిజ్యంలో ధరల పెరుగుదల ఒత్తిళ్లను తగ్గించే అవకాశం ఉంది. ●

23-11Pg5:Layout 1 11/23/22 11:57 PM Page 1



# ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై విచారణకు సుప్రీం సమ్మతి

## అన్ని పెండింగ్ పిటిషన్లపై డిసెంబరు ఆరున విచారణ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎలక్టోరల్‌బాండ్ల జారీని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సమ్మతించింది. వచ్చేనెల ఆరవ తేదీ ఈ బాండ్లకు సంబంధించిన అన్ని పిటిషన్లను కలిపి విచారణచేయనున్నట్లుప్రకటించింది. అంతేకాకుండా ఎన్నికల బాండ్లజారీని మరో 15 రోజులు పొడిగిస్తూ జారీచేసిన నోటిఫికేషన్‌ను కూడా సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను కూడా అదేరోజు విచారణచేయనున్నట్లు బెంచ్‌ప్రకటించింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జెబి పార్ధీవాలాలతోకూడిన బెంచ్ కాంగ్రెస్ నేత జయఠాకూర్ దాఖలుచేసిన పిటిషన్‌తోపాటు ఇతర పెండింగ్ పిటిషన్లు అన్నింటినీ కూడా విచారణచేస్తామని ప్రకటించింది. అలాగే 2018 ఎన్నికల బాండ్లపథకం విడుదలను, చెల్లుబాటును సవాల్‌చేస్తూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. నగదు విరాళాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్టోరల్ బాండ్లను రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చేందుకు కేంద్రం నోటిఫైచేసింది. 2018 జనవరి రెండోతేదీని బాండ్ల జారీని కేంద్రం నోటిఫైచేసింది. ఈస్కీంలో ఎన్నికల బాండ్లను ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ భారత ప్రభుత్వం గుర్తించినదై ఉండాలి. వ్యక్తి భారతీయ పౌరుడై ఉండాలి ఎవ్వరైనాసరే విరాళాలకు బాండ్లను కొనుగోలుచేయవచ్చని తేలింది. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29ఎ కింద బాండ్లజారీని చట్టబద్ధంచేసింది. ఎన్నికలు జరగనున్న అసెంబ్లీలపరిధిలో ఈ బాండ్ల జారీ గడువును 18 నెలలపాటు పెంచింది. ఇటీవలే తాజా నోటిఫికేషన్‌జారీచేస్తూ కేంద్రం ఈ ఎన్నికల బాండ్లపథకం మరో 15రోజులపాటు పెంచింది. కాంగ్రెస్ నేత జయాఠాకూర్ ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసింది. జస్టిస్ బిఆర్ గవాయితోఉన్న మరో బెంచ్ పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్తంభింపచేసింది. స్వచ్ఛంద సంస్థ ఎడిఆర్‌తోపాటు సిపిఎం మరికొందరు పిటిషనర్లు ఈ నోటిఫికేషన్‌ను సవాల్‌చేసారు. గత అక్టోబరు 14వ తేదీ కేంద్రం బెంచ్‌కు ఈ ఎలక్టోరల్ బాండ్లపై వివరణ ఇచ్చింది. ఎంతో పారదర్శకంగా రాజకీయ విరాళాలకు ఈపథకం తెచ్చామని, దీనివల్ల ఎలాంటి నల్లధనం, లెక్కలు తేలని గుప్తధనం చట్టబద్ధం అయ్యే అవకాశం ఉండదని వివరించింది. విరాళాల స్వీకరణ కూడా ఎంతో పారదర్శకంగా ఉందని వివరించింది. దశలవారీగా అన్నింటినీ వివరిస్తామని చెప్పిన కేంద్రం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలాంటి విఘాతం ఉండదని వాదించింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా వాదనలు వినిపించారు. ఎడిఆర్ తరపున న్యాయవాదిప్రశాంత్‌భూషణ్ తన వాదనలు వినిపించారు. పిటిషన్లనఅన్నింటినీ మొత్తం వచ్చేనెల ఆరవ తేదీ విచారిస్తామని చట్టబద్ధమా కాదా లేక పారదర్శకత ఉన్నదా లేదా అన్నది పరిశీలించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఈ బాండ్లస్కీం విచారణను విస్తృత ధర్మాసనానికి బదలీచేసింది. అంతకుముందు ప్రశాంత్‌భూషణ్ తాము దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని అత్యవసర విచారణచేయాలనికోరారు. గత ఏడాది అక్టోబరు నాల్గవ తేదీ లిస్ట్ అయిందని, అత్యవసర విచారణచేయాలని కోరారు. సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లపథకంపై స్టే ఇచ్చేందుకు గతంలో నిరాకరించింది. ఈకేసును మరింత లోతుగా విచారణచేయాల్సి ఉందని, కేంద్రం, ఎన్నికల సంఘాలు కొన్ని కీలక అంశాలను లేవనెత్తినందున ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న2019 ఏప్రిల్‌నెలలోనే స్టేకు నిరాకరించింది. కేంద్రం, ఎన్నికలసంఘాలు రెండు కూడా విభిన్న వాదనలు వినిపించాయి.

# అసోం, మేఘాలయ సరిహద్దుల్లో హింస

## అటవీ గార్డు సహా ఆరుగురు మృతి

## సరిహద్దు జిల్లాల్లో హైఅలర్ట్



**షిల్లాంగ్, నవంబరు 22:** అస్సాం మేఘాలయ సరిహద్దుల్లో చెలరేగిన హింసలో ఒక అటవీశాఖ గార్డు సహా ఆరుగురు వ్యక్తులుచనిపోయారు. సరిహద్దుల్లోని పశ్చిమ కార్బిఇ ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ తెల్లవారుఝామున హింస ప్రజ్వరిల్లిందని మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా వెల్లడించారు. ఆరుగురిలో ఐదుగురు మేఘాలయ నివాసితులని ఒకరు అస్సాం అటవీశాఖ గార్డు అని తెలిపారు. అక్రమంగా కలపను తరలిస్తున్న ఒకట్రక్కును పట్టుకోవడంతోనే ఈ ఘర్షణ చెలరేగిందని తేలింది. ఈ సంఘటన తర్వాత అస్సాం పోలీసులు అన్ని జిల్లాల్లోను హై అలర్ట్‌ప్రకటించారు. మేఘాలయకు సరిహద్దుల్లో ఉన్న అన్ని జిల్లాల్లోనుశాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గట్టిచర్యలు తీసుకున్నారు. అస్సాం అటవీశాఖ బృందం ముక్రు ప్రాంతంలో అక్రమ కలపను రవాణాచేస్తున్న ఒక ట్రక్కును నిలిపివేసారు. పశ్చిమ జైంతియా హిల్స్ జిల్లాకు వెళుతున్నట్లు గుర్తించారు. మేఘాలయలోని పశ్చిమ కార్బి ఆంగ్లాంగ్ ప్రాంతానికి వెళుతుండగా అస్సాం అటవీశాఖ అధికారులు గుర్తించ ఇపట్టుకున్నట్లు ఎస్‌పి ఇమాందాద్ ఆలి తెలిపారు. అయితే ట్రక్కును ముందుకు పోనిచ్చేందుకు ప్రయత్నించగా అటవీ శాఖ గార్డులు కాల్పులు జరిపారని, టైర్ల పంక్చరుతో నిలిచిందని అన్నారు. దీనితో వాహన డ్రైవర్, ఇతర సిబ్బంది మరొక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, మరికొందరు తప్పించుకున్నట్లు తెలిపారు. అటవీశాఖ గార్డులు జిరికెండింగ్ పోలీస స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెనువెంటనే ఆప్రాంతానికి చేరుకున్నారు. స్పాట్‌కువెళ్లినవెంటనే మేఘాలయనుంచి భారీ సంఖ్యలోప్రజలు డాగర్లతో వచ్చారు. ఉదయం ఐదుగంటల ప్రాంతంలో వీరంతా ఆప్రాంతానికి చేరుకున్నట్లు తెలిపారు.

ఈ మూకలు అటవీశాఖ గార్డులను ఘెరావ్‌చేసారని, అదుపులోకి తీసుకున్న అందరినీ వెంటనే విడుదలచేయాలని వారిపై దాడికి దిగారని ఎస్‌పి తెలిపారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసేందుకు కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. మేఘాలయలోని ఖాసి ఆతికి చెందిన ముగ్గురు, ఒక అటవీశాఖ హోంగార్డు ఈ సంఘటనలో చనిపోయారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. అయితే అటవీగార్డు మిద్యాసింగ్ లేక్తే బుల్లెట్‌గాయంతో చనిపోయాడా మరే ఇతరకారణాలతోచనిపోయాడా అన్నది నిర్ధారణ కాలేదు. ఇరురాష్ట్రాలసరిహద్దుజిల్లాల్లోని పోలీసు స్టేషన్లు అన్నింటినీ అప్రమత్తంచేసి హై అలర్ట్ ప్రకటించారు. అయితే వాహనాల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవు. అలాగే ప్రనయాణీకుల రాకపోకలకు అంతర్‌రాష్ట్రన టసరిహద్దులవద్దకూడా ఎలాంటి ఆంక్షలు లేవు. అస్సాం మేఘాలయ సరిహద్దుప్రాంతంలో 12 ప్రాంతాలపై సుదీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. 884.9 కిలోమీటర్ల అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ రెండు ఈశాన్యరాష్ట్రాలు ఇప్పటికే గత మార్చిలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమక్షంలో ఒక ఒడంబడికను కూడా చేసుకున్నారు.

12 అంశాల్లో ఆరు అంశాలు పరిష్కరించుకోగలిగాయి. రెండురాష్ట్రాల్లోను మిగిలిన ఆరుప్రాంతాల్లో సమస్యలుపరిష్కారానికి సామరస్య వాతావరణంలో చర్చించుకునేందుకు కూడా అంగీకరించాయి. 1972లోనే మేఘాలయ అస్సాంనుంచి వేరుపడి ప్రత్యేకరాష్ట్రంగా ఆవిర్భవించింది. అంతేకాకుండా అస్సాం పునర్వ్యవస్థీకరణచట్టం 1971ని సవాల్‌చేయడంతో వివాదం అప్పటినుంచీ కొనసాగుతోంది.



# 268కి పెరిగిన ఇండొనేసియా భూకంప మృతులు

**సియాంజూర్, నవంబరు 22:** ఇండోనేసియాలోని జావా ద్వీపకల్పంలో సంభవించిన భూకంపంలో మృతులసంఖ్య 268కి పెరిగింది. శిథిలాలు, కూలిన ఇళ్లకింద చిక్కుకున్నవారి మృతదేహాలను ఇంకా వెలికితీస్తున్నారు. శిథిలాలనుంచి సేకరించినశవాలను మృతుల కుటుంబీకులు సేకరించి అంత్యక్రియలకు తరలిస్తున్నారు. రోడ్లపైకి అనేక అడ్డంకులు రావడంతో మృతదేహాలను వెలికి తీయడం మరింత కష్టం అవుతోంది. రిక్టర్‌స్కేలుపై 5.6 అయస్కాంతశక్తితీవ్రతతో నమోదయిన భూకంపం తక్కువ తీవ్రతతో ఉన్నప్పటికీ నష్టం అపారంగా ఉంది. సియాంజూర్ నగరంలోనే ఎక్కువమంది చనిపోయారు. వందలాదిమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొన్ని డజన్లమంది శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. 162 నుంచి ఒక్కసారిగా 268కి మృతుల సంఖ్యపెరిగింది. ఇండోనేసియా ఉపద్రవ నివారణసంస్థ చీఫ్ సహార్యాంతోమాట్లాడుతూ ఇప్పటికి 151 మంది ఆచూకీ గల్లంతయిందని, వెయ్యిమందికిపైగా గాయపడినట్లు తెలిపారు. ముందు శిథిలాలకింద చిక్కుకున్నవారి మృతదేహాలను సేకరించడమే ప్రధాన లక్ష్యంగాపెట్టుకున్నట్లు చెప్పారు. అధ్యక్షుడు జోకో విడోడో మంగళవారం ఈప్రాంతం మొత్తం పర్యటించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. అదనపు సిబ్బందిని రప్పించి వెంటనే సహాయకార్యక్రమాలు ముమ్మరంచేయాలని ఆదేశించారు. ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌లు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఇప్పటికే కెనడా, ఫ్రెంచ్ నేతలు భూకంపబాధితులకు తమ సంతాప సందేశాలుప్రకటించారు. పసిఫిక్ రింగ్‌ఆఫ్ ఫైర్‌లో ఉన్న ఇండోనేసియాలో తరచూ భూకంపాలు, భారీ వరదలు సంభవిస్తున్నాయి. 2021జనవరిలో సులవేసి ద్వీపంలో సంభవించిన భూకంపంతో వందమందికిపైగా చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. రిక్టర్‌స్కేలుపై 7.2తీవ్రతతో నమోదయింది.

## సాల్మన్ ద్వీపంలో

# భారీ భూకంపం

## సునామీ హెచ్చరికల జారీ

**హోనైరి, నవంబరు 22:** సాల్మన్ ద్వీపంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. భూకంప లేఃనిపై దీని తీవ్రతను 7గా నిర్ధారించారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీఅయ్యాయి. భూకంప సమయంలో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారు. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా దాదాపు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతుగా భూకంప కేంద్రం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం ధాటికి 20 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇళ్లు కదిలి, ఇంట్లోని టివి, ఇతర సామాన్లు కిందపడిపోయినట్లు పేర్కొన్నారు. ప్రజలు భయంతో ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసినట్లు వివరించారు. భూకంపం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ సముద్ర అలు ఎగసిపడే ప్రమాదం ఉందని పసిఫిక్ సునామీ కేంద్రం నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాకపోతే భారీ స్థాయిలో ఈ సునామీ ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ఈ భూకంపం మీటరు ఎత్తు అలలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు పపువా న్యూగినియా, వనవాటువంటి ప్రదేశాల్లో కూడా ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండొచ్చని పేర్కొన్నారు. సాల్మన్ ద్వీపం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంది. ఇక్కడ చాలా అగ్నిపర్వతాలు సముద్రం అడుగున ఉండడంతో ఇవి బద్ధలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి.

# 64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమందిచనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికికరోనాసోకి 19.56 లక్షల మంది చనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మంది పరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 65.76లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమందివైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58, 023 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22, 064 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా 2,98, 364 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికల ందాయి.

64.36 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

66.28 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, నవంబరు 22: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరా అందని చిన్న దేశాలకు ఈ వైరస్ పెరుగుదల మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 64.36 కోట్లమందికిపైగా కరోనాబారినపడి 66.28 లక్షలమంది చనిపోయారు. మరో 36,139 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 72.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.69 కోట్లమందికికరోనాసోకి 19.56 లక్షలమంది చనిపోయారు. మరో 7650 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.88 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.61 లక్షలమందిచనిపోయారు. మరో 7932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.75 కోట్లమందికి కరోనాసోకి 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9452 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 18.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 65.76లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.30 కోట్లవరకూ రికవరీకాగా మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగాకరోనాబాధితులుంటే వారిలో 2,58,023 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,26,792 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 22,064 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,98,364 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



# మంచుదెబ్బకు స్తంభించిపోయిన 72 రోడ్లు


## హిమాచల్‌ను వణికిస్తున్న చలిపులి

**సిమ్లా, నవంబరు 22:** శీతాకాలంలో మంచు విపరీతంగా కురుస్తుండటంతో మంచుదెబ్బకు 72 రోడ్లు స్తంభించిపోయాయి. రెండోవారంలోకూడా మంచు విపరీతంగా కురవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. సుమారు వంద రోడ్లకుపైగా ఈపరిస్థితి ఎదురవుతున్నదని, గతవారంలోనే వాహనాల రాకపోకలకు అనుమతించినా మళ్లీ మంచు విపరీతంగా కురుస్తుండటంతో రోడ్లపై పేరుకునిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. లాహౌల్, స్పిటి ప్రనాంతాల్లో 61 రోడ్లు, కుల్లూలో ఐదు రోడ్లు, రోహతంగ్‌పాస్‌రూట్, కాంగ్రాలో మూడురోజడ్లు, చంబాలో రెండు రోడ్లు మంచుతో నిండిపోయాయి. సిర్మౌర్ జిల్లాల్లో ఇప్పటికీ ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. కనీస ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. ప్రతిరోజూ మైనస్ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. రాత్రివేళల్లో మరింతగా చలిపులి వణికిస్తోంది. గిరిజనలాహౌల్, స్పిటి ప్రాంతాల్లోని కుకుమ్‌సేరి అత్యంత చలిప్రాంతంగా నమోదయింది. 3.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఆ తర్వాత కేలాంగ్‌లోమైనస్ 3.2డిగ్రీలు, కల్పాలో 0.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మనాలి, నర్కండ, సిమ్లా, డల్హౌసీ, ధర్మశాల ప్రాంతాల్లోకూడా 3.2డిగ్రీల నుంచి 10.2 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలున్నట్లు అధికారులుతెలిపారు. స్థానిక వాతావరణశాఖ అధికారులు మరో ఐదురోజులపాటు ఈ పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు.

# గుజరాత్‌లో భూపేంద్రపటేల్ ఒక పప్పెట్ సిఎం

## ఎన్నికల ప్రచారంలో ఆప్ అధినేత కేజ్రీవాల్



**దేవ్‌భూమిద్వారక, నవంబరు 22:** గుజరాత్‌ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఒక కీలుబొమ్మ ముఖ్యమంత్రి అని ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ విమర్శించారు. ఆయన తన ప్యూనును కూడా తాను నియమించుకోలేడని అన్నారు.ఖంబాలియాలోజరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్‌లమధ్య రహస్య ఒప్పందం ఉందని ఎన్నికల్లో లబ్దికోసం కుమ్మక్కవుతున్నారని ఆరోపించారు. ఖంబాలియానియోజకవర్గంనుంచే ఆప్ సిఎం అభ్యర్థి ఇసుదాస్ గాధ్విపోటీలో ఉన్నసంగతి తెలిసిందే. గుజరాత్‌ఎన్నికల్లో ఇపుడు రెండు ముఖాలే కనిపిస్తున్నాయని, ఒకటి తమ పార్టీనుంచి ఇసుదాస్ గాధ్వి, రెండోది బిజెపినుంచి భూపేంద్రపటేల్ అన్నారు. మీరు ఎవరికి ఓటువేస్తారని, మీరు ఎవరిని ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకోసం తపనపడే వ్యక్తి గాధ్వి అని ఆయన కూడా ఒక రైతు కుమారుడేనని ఢిల్లీ సిఎం అన్నారు. టివిలో ఒక షో చేస్తున్నత్న సమయంలోనే ఆయన రైతుల సమస్యలుప్రస్తావించారని, ఎప్పుడూ తూతూమైమై చర్చలునిర్వహించలేదని రైతులకోసం నిరంతరం శ్రమించారని అన్నారు. నిరుద్యోగ యువత, రైతులకోసమే తన జీవితం అంకితంచేసారని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. అదే భూపేంద్రపటేల్‌ను చూస్తే ఆయనకు అధికారాలు లేవని, ఆయన ఒక పప్పెట్‌సిఎం అని పేర్కొన్నారు. ఆయన ఎంతో మంచివారని, చెడ్డవ్యక్తికాదని, ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ ఉన్న వ్యక్తి అని తనకు తెలిసిందనిఅన్నారు. అయితే ఏం ప్రయోజనం ఏ ఒక్కరూ ఆయనమాట వినడంలేదన్నారు. విద్యావంతుడైన సిఎం కావాలా మీకు పప్పెట్‌సిఎం కావాలా అని ఆయన ప్రజలనుప్రశ్నించారు. ముందురోజు ఖంబాలాలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ర్యాలీకి ఖాళీకుర్చీలే ఉన్నాయన్న అంశం కూడా ఆయన ప్రస్తావించారు. కంభాలియా ప్రజలు ఆయన ర్యాలీకి హాజరుకాలేదని, మా అభ్యర్థి ఇసుదాస్‌ఖు మాత్రం హారతులు పట్టారన్నారు. బిజెపిని గద్దెదించేందకు ఇప్పటివరకూ ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించలేదని, ఇపుడు గుజరాత్‌ప్రజలు తమ భూమి పుత్రుడు ఇసుదాస్‌ను ముఖ్యమంత్రిని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# ప్రతి 11 నిమిషాలకో మహిళ మృతి

## గుటెరస్ వ్యాఖ్యలు


**వాషింగ్టన్, నవంబరు 22:** ఐక్యరాజ్య సమితి చీఫ్ అంటోనియా గుటెర్రస్ కీలక వ్యాఖ్యలుచేశారు. ప్రపంచంలో ఏదో ఒక చోట ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక భాగస్వామి లేదా కుటుంబసభ్యుల చేతిలో



చనిపోతున్నారని అన్నారు. వారిఐ హింస ప్రపంచంలో అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. దీనిని అధిగ మించేందుకు జాతీయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని ప్రభుత్వాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 25 మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం నేపథ్యంలో గుటెర్రస్ ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా మహమ్మారి తర్వాత శారీరక, ఇతర దుర్వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. స్త్రీలు, బాలికలు కూడా స్త్రీ ద్వేషపూరిత ప్రసంగం నుంచి లైంగిక వేధింపులు, ఫోటోల దుర్వినియోగంతో పాటు ఆన్‌లైన్ హింసను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. మొత్తం మానవాళిలో సగం మందిని లక్ష్యం చేసుకున్న ఈ వివక్ష, హింసకు మూల్యం తప్పదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో అన్ని రంగాలలో మహిళలు, బాలికల భాగస్వామ్యాన్ని పరిమితం చేస్తుందన్నారు. వారి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను నిరాకరించడమే కాకుండా, మన ప్రపంచానికి ఆర్థిక పునరుద్ధరణ, స్థిరమైన వృద్ధిని అడ్డుకుంటుందని తెలిపారు. అయితే ప్రభుత్వాలు ఈ విపత్తును పరిష్కరించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని పిలుపునిచ్చారు. నిధులు సమకూర్చడం, నిర్ణయం తీసుకునే ప్రతి దశలోనూ అట్టడుగు వర్గాలు, పౌర సమాజ సమూహాలు పాల్గొనేలా చేయాలన్నారు. అంతేకాకుండా చట్టాలు అమలు విషయంలో పక్షపాత ధోరణి కూడదన్నారు.

# ఆర్టెమిస్ తొలి చిత్రం: జాబిల్లి చాటున

## నీలిపుడమి!



**న్యూఢిల్లీ, నవంబరు 22:** నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్-1 యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా ఒరియన్ క్యాప్సుల్ చంద్రుడి ఉపరితలాంపై 81 మైళ్ల ఎత్తులో దూసుకెళ్లి, పెద్ద కక్ష్యలోకి ప్రవేశిస్తోంది. ఇది గంటకు 5,102 మైళ్ల వేగంతో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో 34 నిమిషాలపాటు భూమితో సంబంధాలు తెగిపోయాయి. ఎందుకంటే చంద్రుడికి అవతలవైపు ఈ ప్రక్రియ జరగడంతో ఇలా జరిగినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ ఆర్టెమిస్-1 అనుకున్నదాని కంటే ఎక్కువ విజయం సాధించిందని నాసా వర్గాలు తెలిపాయి. అక్కడి నుంచి తీసిన చిత్రాలను ఒరియన్ క్యాప్సుల్ పంపింది. దీనిలో భూమి చిన్న నీలం చుక్కలా కనిపిస్తోంది. నాసా డైరెక్టర్ జెబులున్ స్కోవిల్లె మాట్లాడుతూ మీరు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న, కలలుగంటున్న రోజుల్లో ఇదొకటి. త్వరలో మానవయాత్ర కోసం సిద్ధం చేస్తున్న వాహనాన్ని తీసుకెళుతున్న క్రమంలో మంగళవారం ఉదయం చంద్రుడి వెనుక ఉన్న భూమిని చూశాం అని పేర్కొన్నారు. నాసా కూడా ఒరియన్ పంపిన సెల్ఫీలను ఇటీవల షేర్ చేసింది. దాదాపు 50యేళ్ల తర్వాత తొలి స్పేస్ క్యాప్సుల్ చంద్రుడి మీదకు వెళ్లింది. రెండు నెలల పాటు వాయిదాపడిన నాసా ఆర్టెమిస్-1 ప్రయోగం ఎట్టకేలకు గత బుధవారం నుంచి మొదలైంది. రెండు హరికేన్లు, సాంకేతిక లోపాలను దాటు కొచ్చింది. ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి చరిత్రలోనే అత్యంత శక్తిమంతమైన రాకెట్‌ను ప్రయోగించారు.

# చైనా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం, 38మంది మృతి

**బీజింగ్, నవంబరు22:** సెంట్రల్ చైనాలోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 38మంది చనిపోగా, ఇద్దరు గాయపడ్డారు. సోమవారం సాయంత్రం హెనాన్ ప్రావిన్స్



అన్యాంగ్ నగరంలోని కాయిక్సిండా ట్రేడింగ్ కంపెనీకి చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. విద్యుత్ పరికరాల్లో తలెత్తిన లోపాల వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ పారిశ్రామిక వస్తువులు, రసాయనాల టోకు వర్తకం చేస్తుంది. ప్రమాదం అనంతరం ఆ ఫ్యాక్టరీ నుంచి అనుమానాస్పద పదార్థాలను చైనా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అధికారుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఎలక్ట్రిక్ వెల్డింగ్ సమయంలో కార్మికులు భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. దీనికి సంబంధించి పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఇటీవల చైనాలో జరిగిన అతిపెద్ద ప్రమాదాల్లో ఒకటిగా దీనిని పరిగణిస్తున్నారు. 2015లో టింజిన్‌లోని రసాయన గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175మంది మృతి చెందారు. గతేడాది షియాన్ నగరంలో జరిగిన గ్యాస్ పేలుడు వల్ల 25మంది చనిపోయారు.

# సేవలకు సత్కారం

గాజువాక, నవంబర్22, ప్రభాతవార్త.



శ్రీ గౌరీ సేవా సంఘం హైస్కూల్ రోడ్డు కొత్త గాజువాక శ్రీ గౌరీ సేవా సంఘం కార్తీకమాసం సందర్భంగా జరుగుతున్న మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కార్తీక 4వ సోమవారాన్ని పురస్కరించుకొని వేద గాయత్రి కృత్య కళాశాల బృందంచే చిన్నారులు కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి హాజరయి చిన్నారులకు, ఉత్తమ సేవలందించిన సంఘ సభ్యులకు మెమెంటోలను అందజేశారు. అనంతరం తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొడ్డేటి అచ్చెంనాయుడు, ప్రధాన కార్యదర్శి పెంటకోట వెంకటఅప్పలనాయుడు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహార్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం



గాజువాక, నవంబర్22, ప్రభాతవార్త

జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్‌కు మంగళవారం విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. విజయనగరం పర్యటనలో భాగంగా విశాఖ వచ్చిన ఆయనకు జనసేన నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గాజువాక జనసేన ఇంచార్జి కోన తాతారావు, సీనియర్ నాయకులు కరణం కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడివాడ గురునాధ్‌రావు 21వ వర్ధంతి

గాజువాక, నవంబర్22, ప్రభాతవార్త



మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధ్‌రావు 21వ వర్ధంతి కార్యక్రమం ఆయన స్వగ్రామం మిందిలో ఘనంగా జరిగింది. గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని పేదలకు చీరలు పంపిణీ చేశారు. 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుడివాడ అప్పలరామ్మూర్తి, గుడివాడ అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కశింకోట విద్యార్థి



కశింకోట, నవంబరు 22,ప్రభాతవార్త

మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటి గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల అథెలెటిక్స్ 100 మాటర్స్ హర్డల్స్ విభాగంలో కశింకోట దూరిసెటి పెద్ద నరసింహం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకకు చెందిన ఎలువాడ జాషువ డేనియల్‌కు రజిత పతకం సాధించి నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీ ఎ.శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థి లాంగ్ జంప్‌లో కాంస్యపతకం సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెదుల ప్రభాకర రావు తెలిపారు. 100 మాటర్స్ హర్డల్స్ పోటీలకు త్వరలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాలుగుంటాడు. ఈ విద్యార్థినినీ పాఠశాల విధ్య తల్లిదండ్రులు కమిటీ ఛైర్మెన్ బుద్ధా దీపా, ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

# 24న కొయ్యూరులో ఉమ్మడి జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలు

## రెజ్లింగ్‌అకాడమి కోచ్, పిడి అంబటి నూకరాజు వెల్లడి

కొయ్యూరు, నవంబర్ 22, ప్రభాతవార్త



ఈనెల24న మండలకేంద్రంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల1 కేంద్రంగా ఉమ్మడివిశాఖజిల్లాస్థాయి రెజ్లింగ్‌పోటీలు నిర్వహించనున్నట్లు రెజ్లింగ్‌కోచ్, మరియు పిడి అంబటినూకరాజు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు బివిఎస్ మూర్తి సహాయసహకారాలతో నిర్వహించనున్న ఈ పోటీలను అండర్-14, అండర్-17 విభాగాలుగా నిర్వహించనున్నట్లు, ఈ పోటీలకు పాడేరు టిడబ్ల్యుడిడి ముఖ్యఅతిధిగా విచ్చేయనున్నట్లు పిడి అంబటినూకరాజు వివరించారు.

# డైరెక్టర్ కాంతిలాల్ దండే జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలి : గిరిజన సంఘం



ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నుంచి గిరిజన సంక్షేమశాఖ ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ప్రవేశించకూడదని ఉత్తర్వులు జారీ చేయడం పైన విద్యార్థి ప్రజా సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం శ్రీను, ముంచంగిపుట్టు మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాలు, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ విద్యార్థులు, మరణాలపైన పోరాటం సాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సంఘాలను నిషేధం విధించడం రాజ్యాంగం విరుద్ధమని మండిపడ్డారు. హాస్టల్ లోపల విద్యార్థులకు పలు సమస్యలు బయటకు వెలికి తీసి పోరాటం చేస్తున్నారని సమస్యలపైన ప్రశ్నిస్తున్నారని ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసి హాస్టల్లో జరుగుతున్న అక్రమాలు బయటకు రానీయకుండా ఉండడానికి ఇలాంటి విధానాలు అవలంభించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# వంజంగి శ్రీ భోగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్



పాడేరు,నవంబర్ 22,ప్రభాతవార్త:

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పాడేరు మండలం వంజంగి గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీ భోగలింగేశ్వర స్వామి వారిని పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ అభిషేక్ పేరిట ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాన్ని ఆలయనిర్వాహకులు అందజేసారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధ కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి భోజన ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాథనాయుడు,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి,పేదేరు రామకృష్ణ,ఉపాధ్యాయినులు సువర్ణ,హేమలత వంజంగి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్ర వ్యాప్త వ్యాసరచన పోటీలు



చోడవరం, నవంబరు 22, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఏపీ వారు రాష్ట్ర వ్యాప్తంగా హైస్కూలు ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ తరపున 54మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో పి.శ్రీలక్ష్మి తెలుగు మీడియం 8వ తరగతి విద్యార్థికి వచ్చింది. సమితి స్థాయిలో 8పాఠశాలలో ప్రథమ స్థానం బి.నిఖిత, 10వ తరగతి విద్యార్థికి వచ్చింది. స్కూలు లెవెల్లో ఎనికే గుల్సన్, జీ.పద్మిని, ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచారు. కె.మౌనిక, కుసుమ, ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచారు.

# ముత్తంశెట్టికి ఆహ్వానపత్రం అందజేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ట్రస్టుబోర్డు సభ్యులు

విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో వున్న శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవ ఆహ్వానపత్రికను మంగళవారం ఉదయం సీతమ్మధారలో వున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు దేవస్థానం ధర్మకర్త మండలి అందజేసింది. అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ముత్తంశెట్టిని కోరారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ట్రస్టుబోర్డు సభ్యులు మారుతీప్రసాద్, సతీష్, సుబ్రహ్మణ్యం, బెహరా వెంకటరత్నం, అనురాధ, మళ్ళ ధనలత తదితరులు ముత్తంశెట్టికి ఆహ్వానపత్రం అందజేశారు.

# అనంత పద్మనాభ స్వామి కోటి దీపోత్సవం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

పద్మనాభం గ్రామంలో బుధవారం జరిగే శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి కోటి దీపోత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా ప్రకటనలో పేర్కొన్నారు.

### పార్కింగ్ ప్రదేశాలు...

సింహాచలం, నీళ్ళకుండీలు మీదుగా వచ్చే వాహనాలకు మద్ది చెరుకు కాటా వద్ద ఆర్టీసి బస్సుల టర్నింగ్ పాయింట్, మోహనరావు బ్రిక్ ఇండస్ట్రీ వద్ద, వెంకట్రావు బ్రిక్ ఇండస్ట్రీ వద్ద బి.ఎర్రినాయుడు బ్రిక్ ఇండస్ట్రీ (ఫోర్ వీలర్ అండ్ ఆటో పార్కింగ్) వద్ద, పద్మనాభం బ్రిడ్జి కింద (టూ వీలర్ పార్కింగ్), విలాస్కాన్‌పాలెం వెళ్లే మార్గంలోనూ తెలకల రవి ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. విజయనగరం, చిన్నాపురం మీదుగా వచ్చే వాహనాలకు పద్మనాభం ఎంఆర్ కాలేజీ గ్రౌండ్, జడ్పీ గెస్ట్ హౌస్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. మహారాణిపేట, రేవిడి మీదుగా నుంచి వచ్చే వాహనాలకు కృష్ణాపురం స్ప్రింగ్‌ఫీల్డ్ స్కూల్ వద్ద, ఎఫ్‌సి గొడౌన్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు.

### మళ్లింపు మార్గాలు..

సింహాచలం, పెందుర్తి వైపు నుంచి నేరుగా విజయనగరం వెళ్లే అన్ని వాహనాలను ఆనందపురం హైవే మీదుగా దారి మళ్లించారు. విజయనగరం వైపు నుంచి చిన్నాపురం, పద్మనాభం మీదుగా నేరుగా హైవేకి వెళ్లే అన్ని వాహనాలను కొత్తవలస-పెందుర్తి మార్గముకి దారి మళ్ళించారు. తగరపువలస, మహారాజుపేట వైపు నుంచి వచ్చే అన్ని వాహనాలను హైవే వైపు దారి మళ్ళించారు. కావున ప్రజలు పోలీసులు పేర్కొన్న నిబంధనలను దృష్టిలో పెట్టుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రానున్న రోజుల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మాజీ మంత్రి బండారు

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధనాగజగదీష్ అధ్యక్షతన జరిగింది. ఈనేపద్యంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి కష్టాలన్నీ ఆయన ధ్వజమెత్తారు. టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ పర్యటన చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో సమస్యలపై పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఇదేం కర్మ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం వల్ల ప్రజల్లో సమస్యలు తెలుసుకోవడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు, అనిత, కార్పొరేటర్ లో మాధంశెట్టి చిన్నతల్లి రౌతు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీలో యోగా శిక్షణ తరగతులు

పిఎంపాలెం నవంబర్ 22 ప్రభాతవార్త




జాతీయ విద్యా విధానం అనుసరించి ఆధ్రప్రధేశ్ ఉన్నత విద్యామండలి వారు రూపొందించిన విద్యా ప్రణాళిక ప్రకారం గాయత్రీ విద్యాపరిషత్, డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్)లో మూడవ సెమిస్టర్, ఐదవ సెమిష్టరు విద్యార్దులకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. వీటిని దవళ సత్యనారాయణ, భీమిలి యోగా కేంద్ర సభ్యులు, వేదుల సరోజినిదేవి నిర్వహించి నిత్య జీవితంలో యోగా ఆవశ్యకత యోగా విద్యలో మెళకువలను వీటివలన ప్రయోజనాలను విద్యార్దులకు వివరించారు. యోగాను గురువుల ద్వారా నేర్చురోవడం వలన శారీరకంగా, మానసికంగా భావోద్వేగ పరంగా వుంది. ఉత్తమ పమాజనిర్మాతలుగా తీర్చిదిద్దబడి విశిష్ట నైపుణ్యములు సంతరించుకున్నారు. ఈ యోగా తరగతులు 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 5రోజులు నిర్వహింపబడ్డాయి. ఈ సందర్బంగా ముగింపు సమావేశంలో విద్యార్దులకు వివిద కరాల యోగాసనాలు నేర్పి వీటి వలన విద్యార్దుల మానసిక వికాసంతో పాటుగా మేధో వికాసం పొంది సర్వతోముఖంగా అభివృద్ధి సాదించి నిత్యం ఉత్సాహవంతంగా ఉండి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం జీవితాలను అంకింతం చేస్తారని ఆశించారు. రజని, కళాశాల ప్రిన్సిపాల్, అయ్యగారి ఆనంద్, డైరక్టర్, యూజీకోర్సెస్, అదేరీతిగా యజమాన్యం విద్యార్దుల ఆసక్తిని అభినందించారు.

# పాల్తేరులో స్టాల్ యాక్టివిటీ పోగ్రాం



పాయకరావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్‌కంట్రోల్ సొసైటీ అలాగే చైల్డుఫండ్ ఇండియా లింకు వర్కర్‌స్కీం ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం పాల్తేరుగ్రామంలో మంగళవారం స్టాల్ యాక్టివిటీ పోగ్రాం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో లింక్‌వర్కర్ జిసిహెచ్ నరసింగరావు, ఆదినారాయణ సచివాలయం సిబ్బంది ఆశాకార్యకర్తలు ఏఎన్ఎం ఉమామహేశ్వరి, గ్రామసెక్రటరీ షేక్‌హుస్సేన్ వీరంతా పాల్గొని ఈ పోగ్రాం ముఖ్యోద్దేశంపై వివరించారు.

# విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు

పాయకరావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త



విద్యార్దులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో పాయకరావుపేట కనోసాస్కూలు విద్యార్దులు అత్యంత ప్రతిభకనపరిచారు. డ్రాయింగ్‌పోటీలతో జూనియర్సు ఎండేవిశ్రీ, ప్రధమస్థానంలో నిలవగా వ్యాసరచన పోటీలలో సీనియర్సు విభాగంలో ఎంధన్య ద్వితీయ బహుమతి, జూనియర్సులో ఎందీక్ష ప్రధమస్థానం అలాగే డిబేట్ పోటీలలో సీనియర్సు విభాగంలో ఎంకీర్తన తృతీయస్థానం, జూనియర్సుకోటాలో ఎన్‌లిసాప్రవర్ష ప్రధమస్థానంలోనూ తమప్రతిభను కనపరిచారు. గెలుపొందిన విద్యార్దులకు ప్రిన్సిఫాల్ సిస్టర్ సోఫియా, పిఇటిశ్రీను ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# అటవీ హక్కుల పత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త



అటవీ హక్కు పత్రాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్ అన్నారు. మండలంలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయితీ దోరగూడ, జభద గ్రామాల్లో నూతనంగా మంజూరైన అటవీ హక్కు పాసు పుస్తకాలను 58 మంది రైతులకు సర్పంచ్ త్రినాథ్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న అటవీ హక్కు పత్రాల కోసంఅనేక పోరాట లు ఫలితం అందించడం జరుగుతుందని రైతులంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లాభాలు వచ్చే పంటలు వేస్తే ఆర్థికంగా ఎదగాలని సర్పంచ్ త్రినాథ్ అన్నారు. ఈ కార్యరకమంలో వార్డు సభ్యులు సోద, నీలకృష్ణ, గణపతి, గ్రామ వాలెంటీర్లు, సుబ్బారావు, గురుమూర్తి, తిరుపతి లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో 'సంక్షేమ' ఆశ్రమ పాఠశాలలు

## సంక్షేమ హాస్టల్ పోరుబాటలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు

కొయ్యూరు, నవంబర్ 22, ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రంలోని, ఏజన్సీలోని అన్నిరకాల సంక్షేమ హాస్టళ్లు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో వైసిపిప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పొటుకూరిసన్యాసిరావు, మండల టిడిపిప్రధానకార్యదర్శి తోటదొరబాబు ధ్వజమెత్తారు. మంగళవారం మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. గత టిడిపిప్రభుత్వంలో విద్యార్థులకు కాస్మోటిక్స్, చెప్పులు, పెట్టెలు ప్రస్తుతం ఇవ్వడంలేదని, గతంలో వాచ్‌మెన్, ఎఎన్ఎం ఉండేవారని కాని ఇప్పుడు లేరన్నారు. కొన్ని ఆశ్రమపాఠశాలల్లో ఇప్పటికీ కొన్ని సబ్జెక్టులకు సంభంధించి ఉపాధ్యాయులు లేరని ఎద్దేవా చేశారు. కేవలం అమ్మఒడి పేరుతో వైసిపిప్రభుత్వం జిమ్మిక్కులు చేస్తోందని దుయ్యబట్టారు. ఆశ్రమ పాఠశాలల సమస్యలపై ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు కొర్రుపుల్లయ్య, మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు చేపలప్రసాద్, తెలుగుయువత ప్రధానకార్యదర్శి వజ్రపురమణ తదితరులు పాల్గొన్నారు.

# 'స్ఫూర్తి'తో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోండి

## గరిమండ వారపుసంతలో 'గిరి'యువతకు పోలీసు హితబోధ





కొయ్యూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

పోలీసుశాఖ మరియు ఐటిడిఎ సంయుక్తంగా నిర్వహిస్తోన్న 'స్ఫూర్తి'ని గిరిజనయువత సద్వినియోగపర్చుకుని తద్వారా ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, గరిమండ వారపుసంతలో గిరిజనయువతతో మంపఎస్ఐ, సిబ్బంది ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంతకు వచ్చిన చుట్టుప్రక్కల గ్రామాలైన గరిమండ, అన్నవరం, గొర్రెలమెట్ట, కన్నవరం తదితరగ్రామాలకు చెందిన యువతీ యువకులతో ఎస్ఐ మాట్లాడుతూ ఎస్ఎస్‌సి జిడికానిస్టేబుల్స్ ఎగ్జామ్ నోటిఫికేషన్‌పై అవగాహన కల్పించారు. ఆసక్తిగల ఎస్టీఎస్సీలకు చెందిన 18నుండి 28సం.ల మధ్య వయస్కులైన పదోతరగతి ఉత్తీర్ణతపొందిన 162.5సెం.మీల ఎత్తుగల పురుషులు, 150సెం.మీ.ల ఎత్తుగల మహిళలు స్థానిక పోలీసుస్టేషన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఎగ్జామ్‌కు ధరఖాస్తుచేసుకున్న అభ్యర్ధులకు పోలీసుశాఖ, ఐటిడిఎద్వారా ఉచితశిక్షణ, ఉచితవసతి,భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ఆసక్తిగల అర్హులంతా సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

# కార్పొరేషన్ డైరెక్టర్ల అత్యవసర సమావేశంలో 'గాడి'

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త



మంగళవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్రంలోని 56వ కార్పొరేషన్ల డైరెక్టర్లతో నిర్వహించిన అత్యవసరసమావేశంలో మండలంలోని కంతారం గ్రామానికిచెందిన రాష్ట్ర వెలమకార్పోరేషన్ డైరెక్టర్ గాడినాగమణి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్రబిసిశాఖామంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ, సజ్జలరామకృష్ణారెడ్డి, లెల్లఅప్పిరెడ్డి, నవరత్నాల చైర్మన్ రెడ్డినారాయణమూర్తిలతో కార్పోషన్ల అభివృద్ధికోసం జరిగిన ప్రత్యేకచర్చలో గాడినాగమణి పాలుపంచుకున్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కార్పోరేషన్‌లను అభివృద్ధిచేసి తద్వారా వైసిపిని మరింత బలోపేతం చేస్తామని వెలమకార్పోరేషన్ డైరెక్టర్ గాడినాగమణి అన్నారు. కార్యక్రమంలో మండలవైసిపిసీనియర్‌నేత గాడిసత్యనారాయణ పాల్గొన్నారు.

# 24న మండలానికి మాజీమంత్రి బాలరాజు

## బైక్‌ర్యాలీ, 'రేవళ్ల' వనభోజన మహోత్సవానికి హాజరు



కొయ్యూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

ఈనెల 24న మాజీగిరిజన సంక్షేమశాఖా మంత్రి, వైసిపి సీనియర్ నేత పసుపులేటి బాలరాజు మండలంలో పర్యటించనున్నట్లు ఆపార్టీనేతలు జుర్రా రాంబాబు, కూనిశెట్టిరాంబాబు, మట్టపర్తిరాజుబాబు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని రేవళ్లలో వైసిపికార్యకర్తలు, నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న వనభోజన మహోత్సవంలో మాజీమంత్రి బాలరాజు పాల్గొననున్నట్లు నేతలు వివరించారు. ఈ సంధర్భంగా మండలకేంద్రం నుంచి రేవళ్లవరకు బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి వైసిపిశ్రేణులు, బాలరాజు అభిమానులు పెద్దత్తునపాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇదిలాఉండగా ఈ వనభోజన కార్యక్రమంతో బలప్రదర్శనచేసి బాలరాజు ఉనికిని మరోసారి చాటేందుకు ఆయన అభిమానులు పెద్దఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

# కోడపుట్టుబిరిగూడ మధ్యలో తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టాలి

ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయితీ కొడపుట్టు, బిరిగూడ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మండల టీడీపీ నాయకులు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ కొడపుట్టు సమీపంలో బిరిగూడ వద్ద బ్రిడ్జి నిర్మాణం తక్షణమే మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు గెడ్డలో దిగి నిరసన చేస్తూ వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిరిగూడ కొడపుట్ టంకుగూడ గ్రామాలను అనుసంధానం చేస్తూ గడ్డిబంద మీదుగా ముంచంగిపుట్టు చేరుకోవడానికి తారురోడ్డు నిర్మాణం చెయ్యాలని వంతెన లేక పోవడం వల్ల బూంగాపుట్టు లక్ష్మీపురం పంచాయితీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. వర్షాకాలంలో గడ్డలు దాటే క్రమంలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి బ్రిడ్జిలు ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలు ప్రాణాలు కాపాడాలని కోరారు. బూంగాపుట్టు ప్రజలు, లక్ష్మీపురం బరడ మీదగా ముంచంగిపుట్టు వెళ్లాలంటే 2 గం.లు సమయం పడుతుంది. బిరిగూడ కొడపుట్ మీదుగా ప్రయాణం చేస్తే ఒక గంటలో ముంచంగిపుట్టు చేరుకోవచ్చని వైద్య సదుపాయాలు లేక ముంచంగిపుట్టు మండల కేంద్రంలో చేరుకునే లోపే ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జిలు రహదారి తక్షణమే నిర్మాణం చేపట్టాలని టీడీపీ పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠం, పాత్రో కోచ్చో, రామదాసు మఠం, రఘుపతి పడాల్ కిల్లో భగత్‌రామ్, పూజరి, గురుమూర్తి కూడా, సుబ్రహ్మణ్యం కత్తి రామదాసు స్థానిక పంచాయితీ నాయకులు బురిడి రాజేష్, బురిడి సూరిబాబు నాగేశ్వరరావు రాజకుమార్, రామచందన్ విశ్వనాథం లింగరాజు లక్ష్మణ్ తదితరులు దివడు కొంటి జమోపిలకు సైభో అర్జున్ తదితరులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# గిరిజన సంక్షేమ శాఖ అర్హతగల ఉపాధ్యాయులకు ఎంఈఓలుగా పదోన్నతులు కల్పించాలి

## గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొరకు వైఎస్ఆర్ టిఎఫ్ వినతి

పాడేరు,నవంబర్ 22,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులుగా,ఉప విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి పీడిక రాజన్నదొరకు వినతి పత్రం అందజేసినట్టు వైఎస్ఆంటీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మండి నాగేశ్వరరావు,జిల్లా ప్రధానకార్యదర్శి కమిడి సుబ్బారావు పేర్కొన్నారు.మంగళవారం అరకులోయలో పర్యటించిన మంత్రి పీడిక రాజన్నదొరను కలిసి వినతి పత్రంఅందజేసినట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శి నాగేశ్వరరావు,సుబ్బారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్ ఉద్దేశించి విద్యావ్యవస్థ పర్యవేక్షణ నిమిత్తం మండల స్థాయిలో 2వ ఎంఈఒ పోస్టులను సృష్టించి ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారం 2వ ఎంఈఒ పోస్టులకు పదోన్నతులకు శ్రీకారం చుట్టడంతో ప్రజలు మన్ననలు ప్రభుత్వం పొందించదన్నారు.అయితే గత ఐదు దశాబ్దాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అన్ని అర్హతలు కలగి ఉన్నారన్నారు.గ్రేడ్-2 హెచ్ఎం ప్రమోషన్లు తప్పా తదుపరి ఉన్నత అధికార ప్రమోషన్‌లకు నోచుకోలేక తీవ్ర ఆవేధనకు గురౌతున్నారని నాగేశ్వరరావు,సుబ్బారావు అన్నారు.ఈ నేపధ్యంలో ఇటీవల మంజూరు కాబడిని 2వ ఎంఈఒ పోస్టుల్లో కూగా గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న ఉపాధ్యోయులకు ప్రాధాన్యత ఉండదేమోనని ఆందోళన చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో అసమానతలను తొలగించి అర్హత కలిగిన గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఎంఈఒ,డిప్యూటీ డిఈఒ,డిఈఒలుగా ప్రమోషన్లు పొందేందుకు అవకాశం కల్పించాలని సంబందిత శాఖ మంత్రి,డిప్యూటీ సిఎం రాజన్నదొరకు వినతి పత్రం అందజేసినట్టు వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు మండి నాగేశ్వరరావు,కమిడి సుబ్బారావు తెలిపారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 23 నవంబర్ 2022



# మార్గశిర మాసోత్సవాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్



అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

మార్గశిర మాస ఉత్సవాల సందర్భంగా ఈనెల 24 నుంచి డిసెంబర్ 23 వరకు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు నిర్వహించబడు ప్రత్యేక ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పగడ్బంది ఏర్పాట్లు గావించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్ అన్నారు. మంగళవారం సాయంత్రం శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాసోత్సవాల ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ మళ్లింపు వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు ఆర్టిసి బస్సుల మళ్లింపు భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్‌లు ఏర్పాటు తదితర విషయాలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దేవస్థానం పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చేయడం, క్లీనింగ్ డస్ట్ బిన్‌ల ఏర్పాటు భక్తులకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరా తదితర విషయాలపై జివిఎంసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవస్థానం పరసర విద్యుత్ మిగతా11లో

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

### రాబోయే కాలంలో విశాఖకు మంచి భవిష్యత్

### - రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




పరవాడ, నవంబర్ 22, ప్రభాతవార్త

భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని రాబోయే రోజుల్లో దేశంలో పలు ప్రధాన నగరాలతో బాటు విశాఖపట్నంకు మంచి భవిష్యత్ ఉండనుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్టీపిసి సింహాద్రిలో రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారినుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువశక్తిని కల్గిన భారత్ భవిష్యత్ ఎంతో బాగుండనుందని అన్నారు. జి20 సదస్సును త్వరలో భారత్‌లో నిర్వహించనున్నామని అన్నారు. విశాఖలో కూడా జి20 సద ‹స్సు సందర్భంగా 2 సదస్సులుకు అతిధ్యమివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. యువత భారత్ లక్ష్యం నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. కరోనా కష్టకాల ంగా భారత్ కొంత మేర వెనుకంజ పడిన ప్రపంచ దేశాల్లో భారత్‌ను ప్రధాని నరేంద్ర మోడి మెరుగైన దిశగా అడుగులు వేయడానికి అనేక కఠిన నిర్ణ యాలు కారణంగా కోవిడ్ మహమ్మరి నుండి ప్రజల దిరికి టీకాలు వేయించి ప్రజలకు బరోసా కల్పించారని అన్నారు. భారత్‌లో యువశక్తికి ప్రధా న్యతనిసిస్తు ఖర్మ భారత్ పేరుతో ఉపాధి అవకా సాలు కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెల 70 మందికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో మిగతా11లో

# సింగపూర్‌లో పారిశ్రామిక సదస్సుకు హాజరైన మంత్రి అమర్‌నాథ్





విశాఖపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ప్రఖ్యాత కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సింగపూర్‌లో మంగళవారం జరిగిన 12వ సౌత్ ఏషియా ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సింగపూర్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సుకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరయ్యారు. వివిధ కంపెనీలు, సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్ నాథ్ సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయాల గురించి వారికి విశదీకరించారు. వచ్చే ఏడాది విశాఖలో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ మీట్‌కి హాజరు కావలసిందిగా పలువురు పారిశ్రామిక వేత్తలను మంత్రి మిగతా11లో




# అరకులోయలో ఉపముఖ్యమంత్రి రాజన్న దొర పర్యటన

### హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభం



అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర మంగళవారం అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దీనిలో భాగంగా ముందుగా అరకులోకు విచ్చేసిన మంత్రి రాజన్న దొర అరకులోయ పానిరంగిణి గ్రామం వద్ద సుమారు 85 లక్షల రూపాయిలతో హెచ్‌పిసిఎల్, పాడేరు ఐటిడిఏ సంయుక్తంగా ఏర్పాటుచేసిన హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంక్‌ను అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, జెడ్పీచైర్మన్ జల్లి సుభద్ర, జిసిసి చైర్మన్ శోభా స్వాతి రాణి, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, వైసీపీ యువజన విభాగం రా ష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, పాడేరు ఐటిడిఏ పిఓ గోపాలకృష్ణ రోణంకి, సబ్ కలెక్టర్ అభిషేక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మంత్రి రాజన్న దొర మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో పెట్రోల్ బంక్ అలాగే డుంబ్రిగుడ మండలంలో పాఠశాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో పెట్రోల్ కావాలంటే మైదాన ప్రాంతం కు వెళ్ళాల్సి వచ్చేదని, లేకుంటే బ్లాక్ మార్కెట్ లో కొనుగోలు చేయాల్సి వచ్చేదని అన్నారు. కాని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గిరిజనుల సౌకర్యార్థం సిఎం ఆదేశాలతో ఏజెన్సీ ప్రాంతంలో పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులన్నా, గిరిజన ప్రాంతాలన్నా ఎంతో ఇష్టమని చెప్పారు. గిరిజన సంక్షేమమే ధ్యేయంగా పథకాలను ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలియజేసారు. కాగా గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఇటీవల గిరిజన నాయకులతో సిఎం ప్రత్యేకంగా మిగతా11లో



# ప్రజా సంక్షేమమే నిజమైన అభివృద్ధి అంటున్న ముత్తంశెట్టి



అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయితీ సచివాలయం మంగళవారం శొంఠ్యాం పంచాయితీలో గల మిందివానిపాలెం నీలకుండీలు, గుమ్మడివానిపాలెం, ఆబోతువానిపాలెం లో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మిందివానిపాలెం లో 15 లక్షలు రూపాయులు నిధులతో ఎలిమెంబరీ స్కూల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం అవంతి రెండవరోజు గడప గడపకు 438ఇళ్లు తిరిగి జగనన్న 3ఏళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగితెలుసుకోవడం జరిగింది. శొంఠ్యాం పంచాయితీ మిందివానిపాలెం నీలకుండీలు గుమ్మడివానిపాలెం ఆబోతువానిపాలెంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలికసమస్యలు వున్నాయని వాటిని నీలకుండీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టాలని, జాతీయ రహదారి నుంచి మిందివానిపాలెం గ్రామం వరకూ సిసి రోడ్డు వెడల్పు చేయాలని, ఆంబోతువానిపాలెం నుంచి రహదారి వరకూ సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రకృతి వారి కళ్ళాలు నుంచి గ్రామం లోకి సిసిరోడ్డు కావాలని రైతులు కోరడం జరిగింది. వైఎస్సార్ కాలనీలో అండర్ గ్రౌండ్ పైపు లైన్ మరమ్మత్తులు చేయాలని., జాతీయ రహదారి నుంచి మెట్టు వానిపాలెం వరకూ ఎప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని 5 ఎలక్ట్రికల్ స్తంబాలు వేయాలని కోరారు. సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చారు. ముత్తంశెట్టి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు యంపిపి వైస్ యంపిపిలు జెడ్పిటీసీ, యంపిటీసీలు సర్పంచ్‌లు ఆయా పదువుల్లో ఉన్నవారు మండలం ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలి


### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన టూర్స్ అండ్ ట్రావల్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు



విశాఖపట్నం, నవంబర్ 23, ప్రభాతవార్త

ఏపీలో సుందర నగరమైన విశాఖను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంగళవారం టూర్స్ అండ్ ట్రావల్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేసింది. ఉత్తరాంధ్రలో అధ్యాత్మక కేంద్రాలైన అరసవిల్లి సూర్యనారాయణ దేవస్థానం, శ్రీకూర్మంతో పాటు.. ద్రాక్షారామం, పితాపురంలోని శక్తి పీటాలను అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖపట్నం నుంచి వారణాసికి కనీసం 2 హైస్పీడ్ రైళ్లను కూడా పరిచయం చేయాలని విన్నవించారు. విశాఖ నుంచి తిరుపతి వరకు ప్రయాణ నాణ్యతను మెరుగుపరచాలని, మరింత సమర్థవంతమైన పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్ల ప్రయోజనం, సందర్శన కోసం ఈ రైళ్లలో ప్యాలెస్ ఆన్ వీల్స్ మాదిరిగానే మన్నేరా కోచ్ కూడా ఏర్పాటు చేయాలని, అలాగే అరకు విస్టా డోమ్ కోచ్‌ల రైల్‌ను మంజూరు చేయాలని కోరారు. సింపుల్ లైట్ షోస్ (వింగ్స్ ఆఫ్ టైమ్) తరహాలో లైట్ అండ్ సౌండ్ షో మంజూరు చేయమని అభ్యర్థించారు. విశాఖపట్నంలో సెంటోసా ఐలాండ్, తోట్లకొండపై వున్న బుద్ధునిపై సౌండ్ అండ్ లైట్ షో అంతర్జాతీయ పర్యాటకుల కోసం అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలోసిన టూర్స్ మిగతా11లో

## నేడు శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం



వార్త 12లో

# జగన్ గత చరిత్ర అందరికీ తెలుసు

### - జనసేనకు కాండక్ట్ సర్టిఫికెట్ సీఎం దగ్గర తీసుకోవాల్సిన అవసరం లేదు

### జనసేన పీఏసీ చైర్మన్ నాదేంట్ల



ప్రభాతవార్త, విశాఖపట్నం

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చరిత్ర అందరికీ తెలుసుని, జనసేనకు కాండక్ట్ సర్టిఫికెట్ సీఎం దగ్గర తీసుకోవాల్సిన అవసరం లేదని జనసేన పీఏసీ చైర్మన్ నాదేండ్ల మనోహర్ అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా మిగతా11లో

# జెడ్పీ సీఇవో ఆకస్మిక తనిఖీ

### సిబ్బంది పనితీరుపై సంతృప్తి

### సకాలంలో భవనాలు పూర్తి చేయాలి : సిఇవో



నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహాధికారి (సిఇవో) పి.శ్రీరామమూర్తి మంగళ వారం ఆకస్మికంగా మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశా రు. ముందుగా 14,15వ ఆర్థిక సం ఘం నిధులకు సంబంధించిన వివరా లను, ఏఏ పనులకు కేటాయిస్తు న్నా రనేది ఎండివో దెందుకూరి సీతారా మరాజును అడగ్గా పూర్తి స్థాయి వివరాలను ఆయన సీఇవోకు వివరించారు. పలు రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణకు సంబంధించి సిబ్బంది పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎండివో సీతారామరాజు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, కార్యదర్శులను అభినందించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు సీసీ రోడ్లు, మరమ్మత్తులకు ఉపయోగపడాలి తప్పా ఏమాత్రం కూడా వృధా మిగతా11లో

# అండర్-19 క్రికెట్ క్రీడాకారిణీ షబ్నంను ఘనంగా సన్మానించిన ఐ.హెచ్.ఫారుఖీ




అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ మర్రిపాలెంకు చెందిన మహమ్మద్ షబ్నం అంతర్జాతీయ అండర్-19 క్రికెట్ టీంలో సెలెక్ట్ అయిన సందర్భంగా రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారుఖీ కార్యాలయంలో ఫారుఖీ యువసేన టీమ్ విశాఖ తరపున రాష్ట్ర మైనారిటి శాఖ ప్రధాన కార్యదర్శి ఫారుఖీ పాల్గొని మిగతా11లో

# నేరాల నియంత్రణకు పోలీస్ నిఘా

### - విస్తృతంగా వాహనాల తనికీలు - డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా

### - 39 మందిపై కేసుల నమోదు - సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరాలను నియంత్రించేందుకు నగరమంతా పోలీసులు విస్తృత తనికీలు నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి ప్రజా శాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈనెల మిగతా11లో



# విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేకపూజలు




చోడవరం, నవంబరు 22, ప్రభావార్త

కార్తీక మాసం సందర్భంగా మంగళవారం మాస శివరాత్రి పర్వదినం ఉదయం నుంచి విఘ్నేశ్వర స్వామి పూజతో ప్రారంభమై సరగడం సిమ్మినాయుడు దంపతులు భక్తుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం పాలాభిషేకం రుద్రాభిషేకం, లక్ష ప్రతిపూల లక్ష కుంకుమార్చన జరిగాయి. అనంతరం స్వామివారి రథోత్సవం శివాలయం నుంచి ప్రారంభమై పురవీధుల గుండి విఘ్నేశ్వర స్వామి ఆలయం వరకు రథోత్సం జరిగింది. సాయంత్రం ఆరు గంటలకు ఆకాశ దీపారాధన శాంతి క్యాలన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంల ఆలయ కమిటీ చైర్మన్ గునూరు సత్యనారాయణ, వడ్డాది నరసింహమూర్తి, పంతులు బువిరెడ్డి శ్రీనివాస్, పసుమర్తి మల్లిక్, శ్రీనివాస థియేటర్ పెదబాదబు, మండా శ్రీరామ్మూర్తి, దేవరపల్లి సత్య, కందర్ప మాధురిశంకర్, కొడమంచిలి చలపతి, మహేష్, శ్రీనివాస్ అధిక సంఖ్యలో శివయ్యలు భక్తులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన అయ్యప్ప అంబలం పూజ



గాజువాక, నవంబర్ 22, ప్రభాతవార్త.

గాజువాక హైస్కూల్ రోడ్డు సాయిరాంనగర్‌లో భారీ అయ్యప్ప అంబలం పూజ హోట్‌చాట్ శివ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. గురుస్వాములు తొలుత వినాయకుని పూజ చేసి అనంతరం కలశాలను ఏర్పాటు చేసి పడి వెలిగించి శాస్త్రోక్తంగా అంబలం పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అనడానికి నిదర్శనమే శివ అని మొదటి నుండి కష్టపడి వచ్చిన వ్యక్తి ఈ రోజు అందరి మన్ననలు అందుకుంటున్నాడని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక చింతన ఉన్న యువత నేటి సమాజానికి ఎంతో అవసరమని చెప్పారు. అంబలం పూజను ఇంత ఘనంగా ఏర్పాటు చేసినందుకు అభినందించారు. 3వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఇమ్రాన్, గంధం శ్రీనివాస్, చందు, పల్లా శ్రీనివాస్, కేబుల్‌మూర్తి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, నాయకులు పల్లా పెంటారావు, ప్రసాదుల శ్రీనివాస్, పొట్టిమూర్తి, వివిధ పారిశ్రామికవేత్తలు, వ్యాపావేత్తలు, డాక్టర్లు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ద్వారకానగర్ బ్రాంచ్
మోహన్ మాన్షన్, 1వ అంతస్తు, 4వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016.
☎ 0891-2746636 & Email id: ubin0550612@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). సోములు వలగర, తండ్రి: వలగర యల్లయ్య, ఫ్లాట్ నెం. T4, దుర్గా రెసిడెన్సీ, నక్కవానిపాలెం, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (2). సోములు వలగర, C/o శ్రీ సోమి వెంకట రమణ, ఫ్లాట్ నెం. 501, వినాయసాగర్ సౌత్ గార్డెన్, బార్బీక్యూ నేషన్ ప్రక్కన, పాండురంగాపురం, విశాఖపట్నం-530003, (3). సోములు వలగర, డోర్ నెం. 50-22-1, రాజీ మాన్షన్, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - సోములు వలగర మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ద్వారకానగర్ బ్రాంచ్ నందలి శ్రీ సోములు వలగర అనే పేరున గల మీ ఖాతాను తేది 31.03.2022న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.03.2022 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 11,07,726.25 (అక్షరాల పదకొండు లక్షల ఏడు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | బకాయి మొత్తం | తేది. 31.03.2022 నాటికి ఆర్.ఎల్. నందు బకాయి | తేది. 31.03.2022 నాటికి డి.ఎల్. ప్రకారం వడ్డీ | తేది. 31.03.2022 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| OD మార్టుగేజ్ లోన్ (509104050000037) | రూ.15,00,000 | రూ. 10,74,273.25 | రూ. 33,453.00 | రూ.11,07,726.25 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.11,07,726.25 (అక్షరాల పదకొండు లక్షల ఏడు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు) మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం మరియు భీమునిపట్నం ఎస్‌ఆర్‌ఒ, నేరేళ్లవలస గ్రామం, సర్వే నెం. 69/1 నందు 1000 చ॥గ॥ విస్తీర్ణం గల భూమి. హద్దులు: తూర్పు: సోమి ఎస్టేట్ లే-అవుట్ రోడ్డు, దక్షిణం: సోమి ఎస్టేట్ యొక్క భూమి, పడమర: సోమి ఎస్టేట్ యొక్క భూమి, ఉత్తరం: షేక్ మహమ్మద్ ఖాసీం యొక్క భూమి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 18-04-2022, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ద్వారకానగర్ బ్రాంచ్
మోహన్ మాన్షన్, 1వ అంతస్తు, 4వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016.
☎ 0891-2746636 & Email id: ubin0550612@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). శ్రీమతి సోమి రాణి, భర్త: సోమి వెంకట రమణ, డోర్ నెం. 49-53-7/13, సంపద గెలాక్సీ, బాలయ్య శాస్త్రీ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530022. (2). సోమి వెంకట రమణ, M/s. సోమి ఎస్టేట్స్ అండ్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 50-22-1, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530022. (3). శ్రీమతి సోమి రాణి, భర్త: సోమి వెంకట రమణ, ఫ్లాట్ నెం. 501, వినాయసాగర్ సౌత్ గార్డెన్, బార్బీక్యూ నేషన్ ప్రక్కన, పాండురంగాపురం, విశాఖపట్నం - 530003.
డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - శ్రీమతి సోమి రాణి మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ద్వారకానగర్ బ్రాంచ్ నందలి శ్రీమతి సోమి రాణి అనే పేరున గల మీ ఖాతాను తేది 28.11.2021న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.03.2022 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 16,20,329.55 (అక్షరాల పదహారు లక్షల ఇరవై వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఐదు పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | బకాయి మొత్తం | తేది. 31.03.2022 నాటికి ఆర్.ఎల్. నందు బకాయి | తేది. 31.03.2022 నాటికి డి.ఎల్. ప్రకారం వడ్డీ | తేది. 31.03.2022 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| OD మార్టుగేజ్ లోన్ (506104050029077) | రూ.15,00,000 | రూ. 14,84,827.73 | రూ. 52,922.83 | రూ.15,37,750.56 |
| టర్మ్ లోన్ (506106350000027) | రూ.1,98,665 | రూ. 69,138.51 | రూ. 13,440.48 | రూ. 82,578.99 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.16,20,329.55 (అక్షరాల పదహారు లక్షల ఇరవై వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఐదు పైసలు) మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-జిల్లా, ఆనందపురం మండలం మరియు పెద్దిపాలెం గ్రామపంచాయితీ, పెద్దిపాలెం గ్రామం, సర్వే నెం. 99/1, పట్టా నెం. 527 నందు 3630 చ॥గ॥ లేదా 3049.2 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం. ఆస్తికి హద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: సోమి ఎస్టేట్ యొక్క భూమి, పడమర: కూరాకుల సంజీవరావు మరియు ఇతరుల యొక్క మెట్ట భూమి, ఉత్తరం: సోమి వెంకట రమణ భూమి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 18-04-2022, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం అర్హత మాత్రమే ప్రామాణికం, అదే రాజన్న రాజ్యం

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వెల్లడి

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సచివాలయం వీధి పరిధిలో 28వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. 400 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి, వున్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటికెంటి బద్రీనాథ్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు, 61వ వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, 63వ వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, పీలా మాధవ, అనంతకుమార్, భీశెట్టి గణేష్, సోమాదుల సురేష్, డా.చింతా ప్రభాకర్ సూరాడ అనుదీప్, ఆడారి నాగరాజు, మళ్ల వాసు, పెద్దాడ ప్రసాద్‌రావు, వెంకట రత్నం, ఉమ్మడి చంటి సింగారపు సత్యనారాయణ, రఘునాథరెడ్డి, రావాడ అప్పారావు, వరకూరం, భారతి అనంతలక్ష్మి, నియోజక వర్గపు సోషల్ మీడియా స్పందన బాబూరావు, సంపత్‌వర్మ నాయకులు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది, అర్హులు, వాలంటీర్లు యువత, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



# పాడేరులో ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి వారి సన్నిధానం పూజ

## అధిక సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు




పాడేరు,నవంబర్ 22,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో అమ్మవారి అయ్యప్పస్వాములు పీఠం బృందం సభ్యులు సౌజన్యంతో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్పస్వామి వారి సన్నిధానం పూజా కార్యక్రమం గురుస్వామి వెయ్యాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా సన్నిధానం పూజా కార్యక్రమం నిర్వహించారు. సన్నిధాన పూజా కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వాములు ఇతర ప్రాంతాల నుంచి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అరటి దుంగలు పైన కేరళ కళాకారుడు రమేష్ చేసిన అయ్యప్ప స్వామి సన్నిధానం ఎంతో ఆకర్షణీయంగా తయారు చేసారు.అయ్యప్పసన్నిధానంలో ఉండే 18 మెట్లను అయ్యప్ప ఉండే గర్భగుడిని చాలా అందంగా రూపొందించారు.శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిధానం పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వాముల శరణ ఘోషతో ఆడిటోరియం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో మార్మోగింది.ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు భవాని మాలధారణ చేసిన భవానీలు,పట్టణంలో ఉన్న భక్త జనం అధిక సంఖ్యలో రావడంతో ఆడిటోరియం కళకళలాడింది.

# భారత్ కోజానో ప్రాంత్ పోటీలలో శ్రీప్రకాష్ విద్యార్థులకు ప్రథమ బహుమతి



పాయకరావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

భారతవికాస్‌పరిషత్ జాతీయ సంస్కృతి సామాజికసేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీప్రకాష్ విద్యామందిర్ విశాఖపట్నంలో ఈనెల 20వతేదిన జరిగిన భారత్‌కోజానో 22 క్విజ్‌పోటీలనందు 8వ తరగతికి చెందిన సిహెచ్‌మోహన్‌కార్తీక్, సిహెచ్‌నాగచైతన్య, 7వ తరగతికి చెందిన అజితేజ్ త్రిపాఠి వీరంతా ప్రథమ బహుమతులు సాధించారని వీరు డిశెంబర్ 11న బెంగళూరులో జరగనున్న తదితర పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దాసరి శ్రీనివాస్ తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిఫాల్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ఎంపీడీవో ఈవోఆర్‌డిలకు సత్కారం



నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో దుర్గాభవానీ గురుపీఠాన్ని మంగళవారం ఎంపీడీవో సీతారామరాజు, ఈవోఆర్‌డి వెంకటనారాయణ దర్శించుకున్నారు. అమ్మవారి నిత్యపీఠం ఎంతో అద్భుతంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సంధర్భంగా దవరసింగిరాంబాబు అమ్మవారి శేషవస్త్రాలతో ఎంపీడీవో, ఈవోపిఆర్‌డి వెంకటనారాయణను సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు. రెండున్నర దశాబ్ధాల పాటు అయ్యప్పదీక్షలో తరిస్తూ ఎన్నో ఆధ్యాత్మికకార్యక్రమాలు చేపడుతున్న ఎంపీడీవో సీతారామరాజుసేవలను గురుభవానీ రాంబాబు ప్రశంసించారు.

# పేట మెయిన్‌రోడ్ అభివృద్ధికి అంతా సహకరించండి

## స్ట్రీట్‌వెండర్లకు ప్రత్యామ్నాయం చూపిస్తాం : అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి



పాయకరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

రూ5న్నరకోట్లతో చేపట్టనున్న పాయకరావుపేట మెయిన్‌రోడ్ అభివృద్ధికి అంతా సహకరించాలని రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణదారులకు ప్రత్యామ్నయంగా స్థలం చూపించడం జరగనుందని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి అన్నారు. మంగళవారం సాయంత్రం పాయకరావుపేట స్థానిక గౌతమ్ జంక్షన్ వద్దనుండి మెయిన్‌రోడ్‌ను ఎమ్మెల్యే గొల్లబాబూరావు సమక్షంలో సందర్శించారు. వివిఎంఆర్‌డిఎ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ, డిఇ, ఎఇ డిఆర్‌డిఎ స్థాయి అధికారులను రోడ్డుకొలతలు గురించి అడిగి తెలుసుకున్నారు. మెయిన్‌రోడ్ విస్తీర్ణంనకు సంభందించిన వివరాలను అధికారులు ఎంపి సత్యవతికి తెలియచేసారు. ఈ సంధర్భంగా ఎంపి సత్యవతి మాట్లాడుతూ పాయకరావుపేట మెయిన్‌రోడ్ పనులు 2018 నుండి దీర్ఘకాలికంగా నిలిచిపోయాయన్నారు. నియోజకవర్గంనకే తలమానికంగా ఉన్న మేజర్‌పంచాయితీ పాయకరావుపేట ఎప్పటినుంచో వ్యాపారకేంద్రంగా ఎడ్యుకేషనల్ హబ్‌గా చుట్టుప్రక్కల గ్రామాలకు సౌకర్యవంతంగా ఉందన్నారు. వుడా నిదుల నుంచి రూ5న్నర కోట్లు 2018లోను మంజూరయ్యాయని అన్నారు. అపోహాలతో కొంతమంది అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో న్యాయస్థానంను ఆశ్రయించారన్నారు. స్ట్రీట్‌వెండర్సుకు ఇబ్బందులు లేకుండా ఉథాతరుపున చేపట్టనున్న మెయిన్‌రోడ్ పనులకు అంతా సహకరించాలన్నారు. వ్యాపారాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్నామ్యాయంగా స్థలం చూపించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ పేటమెయిన్‌రోడ్ విస్తరణ అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రజలకు అభివృద్ధిచేసే విషయంలో అంతా కలసికట్టుగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లంక సూరిబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణ పార్టీఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, గారా ప్రసాద్, జగతాశ్రీను, ధనిశెట్టిబాబి తహసిల్ధార్ జయప్రకాష్, పట్టణఇవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# పొల్నాటిని పరామర్శించిన అనిత

నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



తుని టిడిపి మాజీఎంపిపి పొల్నాటిశేషగిరిరావును టిడిపి రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత మంగళవారం ఆయన ఇంటివద్ద పరామర్శించారు. జరిగిన దాడిసంఘటనను అడిగితెలుసుకున్నారు. నక్కపల్లి మండల నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాలలక్ష్మణరావు, పేట మండల నాయకులు పెదిరెడ్డిచిట్టిబాబు, కోటఉరట్ల నాయకులు జానకిశ్రీను తదితరులు పొల్నాటిశేషగిరిరావును పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బిఎల్‌ఓల వ్యవస్థ బలోపేతం చేయాలి

## -ఎన్నికల జాబితా పరిశీలకులు పోలా భాస్కర్

అనకాపల్లి, ప్రభాతవార్త



స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు బూత స్థాయి ఓటర్ల నమోదు వ్యవస్థను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని ఎన్నికల జాబితా పరిశీలకులు పోలా భాస్కర్ చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణకు పోలింగ్ కేంద్రమే నాంది అని తెలిపారు. ఓటర్ల నమమోదు తొలగింపు ప్రక్రియ జరిగే సమయంలోనే రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించాలన్నారు. దాని మూలంగా కొత్త ఓట్ల నమోదు వేగవంతం కావడమే కాకుండా తప్పులు దొర్లకుండా ఉంటాయన్నారు. తలెత్తే లోపాలను అధికారులకు తెలియజేస్తారని చెప్పారు. స్పెషల్ సమ్మరీ సలహాలు సూచనలు ఇచ్చేవాళ్లు వేగంగాపని జరిగేటందుకు తోడ్పడాలన్నారు. జనాభా ఓటర్ల నిష్పత్తి స్త్రీ పురుష ఓటర్ల నిస్పత్తి, తొలగింపులు చేర్పుల పట్ల సూక్ష స్థాయిలో దృష్టి సారించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు, ప్రత్యేక సవరణకు చేపట్టిన ప్రక్రియను ప్రచారాన్ని గురించి వివరించారు. జిల్లాలో గల పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు, వాటిలో గల ఓటర్ల సంఖ్య మండలాలను నిష్పత్తుల తేడాలను గూర్చి తెలియజేశారు. డిసెంబర్ 26 నాటికి ముసాయిదా జాబితా తయారు చేస్తారని జనవరి 3వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి 5వ తేదీ నాటికి తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఈనెల తేదీ నుంచి వరకు సమయాన్ని కేటాయించారని స్పెషల్ డ్రైవ్‌గా నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమాలను వివరాలను తెలియజేశారు. ఈసమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బుద్ధ నాగజగదీష్ చదరం నాగేశ్వరరావు, ఎస్ శ్రీనివాస్ ఆర్ శంకర్రావు, ఏ రాజు అసిస్టెంట్ కలెక్టర్ ధరిత్రి రెడ్డి, ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, ప్రత్యేక ఉపకలెక్టర్ అనిత, ప్రమీల గాంధీ, మాడుగుల చోడవరం, అనకాపల్లి, ఎలమంచిలి,పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల ఏఆర్‌ఓ లైన తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శరణఘోష.... అన్నదానమే శ్వాస

## 20 ఏళ్లుగా అవిశ్రాంత సేవ- నిర్విరామంగా 60 రోజులపాటూ అన్నదానం- అనుదినం 2వేల మందికి పైగా అన్నప్రసాదం- నిరుపేదలకు ఉచిత శబరీసుని దర్శనయాత్ర- షీలానగర్ కేంద్రంగా స్వామి భక్తుల సేవా భావం- శ్రీ స్వామి అయ్యప్పసేవా సంఘం పలువురు ప్రశంసలు

గాజువాక, నవంబర్ 22, ప్రభాతవార్త



తమ ఇష్టదైవమైన శబరిమలేసుడి పై ఉన్న భక్తి భావం వారిలో సేవాభావానికి తోడయ్యింది. ఆ ఎరిమేలివాసుడు తమ పై చూపుతున్న కరుణాకటాక్షాలను తమ తోటివారిపైనా చూపాలన్న ఆలోచన వారిమదిని తొలిచింది. అదే షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘంగా జన్మించింది. గత 20ఏళ్ల క్రితం గురుస్వామి ఆదపాక వెంకటరమణ ఆధ్వర్యంలో 50మంది సభ్యులు బృందంగా ఏర్పడి నేటికీ అదే బాటలో నడుస్తూ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతీ ఏటా అయ్యప్ప మాలధారణ సమయంలో సుమారు 60రోజుల పాటూ నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అయ్యప్ప స్వాములతో పాటూ సాధారణ భక్తులు, నిరాధార బాలల ఆకలిని తీరుస్తున్నారు షీలానగర్‌లోని శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం సభ్యులు. ప్రతీ ఏటా పూజా కార్యక్రమాలతో పాటూ అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూనే నిరుపేద భక్తులను ఉచితంగా శబరిమలై యాత్రకు తీసుకొని వెళ్లి ఆ మణికంఠుని దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు.




ఆకలితోనే ఆరంభం: 1989వ సంవత్సరం ఇప్పటి గురుస్వామిగా ఉన్న ఆదపాక వెంకటరమణ అయ్యప్ప మాలధారణ చేసిన సమయంలో సమయానికి భిక్ష దొరకక ఇబ్బందులు పడేవారు. అప్పుడు వచ్చిన ఆ ఆలోచన నేటి అన్నదాన కార్యక్రమానికి పునాది అయింది. తమలా ఏ అయ్యప్ప కూడా భిక్ష దొరకక ఇబ్బంది పడకూడదు అనే ఆయన సంకల్పం 2003లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించేలా చేశాయి.

అనుదినం వేలాదిగా:రోజుకు 2వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే అన్నసమారాధనలో ప్రతీ రోజూ సుమారు 2వేల మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఇంకా ఎంత మంది వచ్చినా లేదు అనకుండా ఒక్కడ భిక్ష పెట్టడం మరోక విశేషంగా చెప్పుకోవచ్చు.

అందరి సహకారంతోనూ: శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆరంభం నుండి సుమారు 5ఏళ్ల వరకూ ఎటువంటినిధులు సమకూరలేదు. అప్పుడు సంఘ ప్రతినిధుల సహకారంతోనే అన్నదానం కార్యక్రమం జరిగేది. ప్రస్తుతం కొంత మంది దాతల సహకారంతో సభ్యులు కూడా నిధులు సమకూర్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కరోనా కాటులోనూ: కరోనా సమయంలో కూడా షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో నిత్యన్నదానం కార్యక్రమం ఎటువంటి ఆటంకం లేకుండా జరిగింది. అప్పుడు కూడా కరోనా నిబంధనలు పాటిస్తూ అన్నదానాన్ని చేసేవారు. సభ్యులు సేవకులై: మురళీశ్వరరావు, టెంటు. సత్యనారాయణ, తమటపు అప్పలనాయుడు, పొలమరలశెట్టి భూలిరాజు, కోరాడ అప్పలనాయుడు, మజ్జి రామినాయుడు, పాతిన సూర్యనారాయణ, మట్టి వేణుగోపాల్, నాగోతి రవికుమార్, పి.సత్యారావు, తనకాల భూలిరాజు, ఎ.సత్యనారాయణ, పి.రమేష్, పొలమరశెట్టి సత్యారావు(చిరు), సీహెచ్. లక్ష్మణ్‌రావు లతో కూడిన సభ్యులు ఇక్కడ సేవకులుగా మారి అన్నదానం విజయవంతం చేస్తున్నారు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

గురుస్వామి ఆదపాక వెంకటరమణ మాటల్లో:ఈ ఏడాది అక్టోబర్ 27న ప్రారంభమయిన అన్నదానం డిసెంబర్ నెల 27వ తేదీతో ముగియనుంది. ప్రతీరోజు మద్యాహ్నం 12గంటల నుండి సాయింత్రం 4గంటల వరుకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం

గాజువాక, నవంబర్22, ప్రభాతవార్త



కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి, రాష్ట్ర బీజెపి అధ్యక్షులు సోము వీర్రాజుకి ఏపీసీ సభ్యులు, గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్ మంగళవారవ విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమువీర్రాజు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా ఉన్న యువతకు రోజ్గార్‌మేళ ద్వారా 71వేల మందికి వివిద కేంద్ర ప్రభుత్వం సంస్థల్లో ఉద్యోగ నియామక పత్రాలు వర్చువల్‌గా ప్రారంభిస్తారని, ఆ యొక్క పత్రాలను నేరుగా 370 మంది యువతకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారని అన్నారు. వివిద కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఐఎస్ఎఫ్ బ్యాంకింగ్ బీఎస్ఎఫ్ రైల్వే పోస్టల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో దేశ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా బటన్ నొక్కి దేశ వ్యాప్తంగా 71వేల మందికి ఆయా సంస్థల్లో నియామక పత్రాలను వర్చువల్‌గా అందజేశారని అన్నారు. ఉద్యోగం వచ్చిన ప్రతీ ఒక్కరూ తన కుటుంభంతో పాటు భారతదేశ అభ్యున్నతికి కూడా పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దిలీప్, బాలరాజేశ్వరరావు, మహేష్, పరశురాంరాజు, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జనం అంతా జనసేన అంటున్నారు

## జనసేన పార్టీపై అనుచిత వ్యాఖ్యలు తగదు

పాయకరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త



జనసేన పార్టీని రౌడీసేన పార్టీఅంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుచితవాఖ్యలు చేయడం తగదని జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. మంగళవారం పాయకరావుపేట జనసేనపార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జనసైనికుల సమక్షంలో జరిగిన పత్రికా మీడియా సమావేశంలో శివదత్ మాట్లాడారు. జగన్ చేస్తున్న మోసాలను ప్రజలకు పవన్ పరిచయం చేసాడని ఇది సహించలేక జగన్ జనసేన పార్టీని రౌడీసేన పార్టీఅని నోటికొచ్చినట్టు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులను, మత్సకారులను, నిరుపేదల ఇళ్ళ విషయంలో మోసం చేసారని ఈ విషయాలు మాట్లాడుతుంటే పవన్‌ను దత్తపుత్రుడు అంటూ వ్యంగీకరించడం మంచిపద్ధతి కాదన్నారు. గత ఎన్నికలలో కూడా పవన్‌పై బురదజల్లుతూ పబ్బంగడుపుకున్నారన్నారు. ప్రజలను నమ్మించేందుకు జగన్ ఎత్తుగడలు వేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. జనసేన ప్రస్తుతం ప్రజాదరణతో ఉందని పవన్‌కళ్యాణ్ ఎక్కడకు వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇది ఓర్వలేక పవన్‌ను కించపరచేవిధంగా వాఖ్యలు చేస్తున్నారన్నారు. పవన్ ఎక్కడకు వెళ్ళినా సీఎం పవన్ అంటూ జనం అంటుంటే వారిలో ఇప్పటినుంచే భయాందోళనలు మొదల య్యా యన్నారు. జనం అంతా జనసేన అంటున్నారన్నారు. ప్రజల్లో మీరు విశ్వాసం కోల్పోయారని వచ్చే ఎన్నికలలో తప్పకుండా బుద్ధిచెపుతారని ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, ఆచంటిదొర, నారపురెడ్డిపద్మావతి, శివలంకనాగమల్లి, సిహెచ్‌నాగేశ్వరరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరంనందు చికిత్స పొందిన 100 మందికి ఉచిత కళ్లద్దాలు అందజేత

### అందించిన పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ సమక్షంలో ఆడారి తులసిరావు ట్రస్ట్ (ఏటీఆర్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన నిర్వహించిన ఉచిత కంటి శిబిరం ద్వారా చికిత్స పొందిన 100 మంది ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఆయన చేతుల మీదుగా వంద మందికి కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కె కె రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపిన 43వ వార్డు నాయకులు

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



గత మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజును 2024 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు నాయకులు అందరూ 43వ వార్డు నాయకులు అందరూ 43వ వార్డు కార్పొరేటర్ పి ఉషశ్రీ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె కె రాజును నార్త్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కె కె రాజు గెలుపునకు మేము కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుప్పలపూడి శ్రీనివాసరావు, పద్మాశేఖర్, సతీష్, వెంకట్, పి.యస్ నాయుడు, వల్లి, వీరబాబు, లక్ష్మణ్ యన్ కుమార్, యడ్ల శ్రీనివాసరెడ్డి, పరదేశి, ప్రసాద్, రాము, రాణి, రమ, సింహాచలం, బంగారమ్మ, నరసింహారావు, బాధ, శ్రీను నాగరాజు, మౌలిక సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ విమానాశ్రయ సలహామండలి సభ్యుడిగా గంట్ల

### - ఉత్తర్వులు అందజేసిన విమానాశ్రయ డైరెక్టర్


అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు విశాఖ విమానాశ్రయ సలహా మండలి సభ్యుడిగా నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విమానాశ్రయం డైరెక్టర్ కె శ్రీనివాసరావు మంగళవారం గంట్ల శ్రీనుబాబుకు అందజేశారు. రెండేళ్ల పాటు శ్రీనుబాబు ఈ పదవిలో కొనసాగ నున్నారు. విశాఖ విమానాశ్రయ అభివృద్ధికి తగిన సలహాలు సూచనలు, ఇచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డైరెక్టర్ కోరారు. సభ్యుడిగా నియమితులైన శ్రీనుబాబు మాట్లాడుతూ దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖకు విమానాశ్రయమే అత్యంత కీలకమన్నారు. ఇక్కడ నుంచి మరిన్ని ప్రాంతాలకు కొత్త సర్వీస్‌లు కార్గో సర్వీస్‌లు నడప గలిగితే పర్యాటకులు సంఖ్య వ్యాపార అభివృద్ధి ఘననీయంగా పెరుగుతుందన్నారు. తద్వారా విమానాశ్రయ అభివృద్ధికి తమ పరిధి మేరకు కృషి చేస్తామన్నారు. తన నియామకానికి కృషి చేసిన కేంద్ర విమానయాన సంస్థ విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తదితరులందరికీ శ్రీనుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ ఎయిర్‌పోర్ట్ అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా అంబటి శైలేష్

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు అంబటి శైలేష్ విశాఖ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు ఈ ఉత్తర్వులు మంగళవారం ఎయిర్‌పోర్టు అథారిటీ వారు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా అంబటి శైలేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి రావడానికి సహకరించిన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు అంబటి శైలేష్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ మల్లిఖార్జుననను కలిసిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



విశాఖ జిల్లా కలెక్టర్ ఏ.మల్లిఖార్జునను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సీతమ్మధార నుంచి పోర్టు స్టేడియం వెనుకగా మాధవధార మారియట్ హోటల్ వరకు రోడ్డు విస్తరణ పనులు, కొత్త అంగనవాడి కేంద్రాలు, హౌసింగ్, డిగ్రీ కాలేజ్ ఏర్పాటు, గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో వచ్చిన వినతులు, పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ మల్లిఖార్జునకు వినతిపత్రం అందజేశారు.

## జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఆడారి

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శాప్ ఆధ్వర్యంలో జరగబోవు జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో మంగళవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నాయకులతో కలిసి జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాకి శ్యామ్‌కుమార్‌రెడ్డి, అల్ల పైడిరాజు, జగనన్న క్రీడా సంబరాల పశ్చిమ నియోజవకర్గం ఇంచార్జి దేముడు బాబు, కోచ్ గిరీష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకార్యదర్శుల సమస్యల పరిష్కారానికి సచివాలయ అధికారులకు వినతి

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రి.నెం.138/2020 తరుపున వార్డు విద్యా కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం సచివాలయం శాఖ అధికారులతో వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జానిపాషా ఆధ్వర్యంలో సచివాలయాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో వార్డు విద్యా కార్యదర్శుల సమస్యల, గురించి సచావాలయ ఫీల్డ్ స్టాఫ్ బయోమెట్రిక్ హాజరు మినహాయింపు సెంకడ్ ఫేజ్ జాయిన్ అయిన సచివాలయం ఎంప్లాయిస్ పోలీస్ వెరిఫికేషన్ ప్రొబషన్ తదితర విషయాలు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు సాధ్యమైన వాటిని వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయాల శాఖ అడిషనల్ కమిషనర్ హెచ్ ఆర్ కైలాష్ గిరిశ్వర్‌ను కలిసి విద్యా కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లారు అన్నీ విషయాలు పరిశీలించి, వినతికి సంబందించిన పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు జి నవీన్‌కుమార్ యస్ కె మహబూబ్ కె రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా విన్నవించారు వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, పి ఉషశ్రీ, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ సిబ్బందికి మూడు రోజుల శిక్షణా తరగతులు

### -తొలిరోజు కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎండి కె.సంతోషరావు

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త



భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా ఎన్పీటీఐ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మూడ్రోజుల ఆన్‌సైట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏఎమ్ఐ సిస్టం, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కింద విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీ నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. తొలిరోజు కార్యక్రమాన్ని ఈపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు మంగళవారం ప్రారంభిస్తూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్యోగులు ఉపయోగించుకొని వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఏవివి సూర్యప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్ జె శ్రీనివాసరావు, ఎన్ పిటీఐ (బంగళూరు) డైరెక్టర్ ఎం రవిచంద్రబాబు, డిప్యూటీ డైరెక్టర్ అల్లం శ్రీనివాసులు హాజరయ్యారు.

## ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్యశిబిరం ప్రారంభం

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్యశిబిరం మంగళవారం ఉదయం గవర కంచరపాలెంలో శ్రీగౌరీ కళాకేంద్రం ప్రాంగణం నందు 56వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ ఉచిత గుండె వైద్యశిబిరం కార్యక్రమం ప్రారంభోత్వం సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈ ప్రస్తుత సమాజంలో గజిబిజీ పనులు తీవ్రమైన ఒత్తిడి, సున్నితమైన మనస్తత్వాలు కారణంగా నేటి ప్రజలలో నూటికి 90మంది తీవ్రమైన ఒత్తిడికి లోనై వారికి తెలియకుండానే అనేక సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. అందులో ముఖ్యమైనవే ఈ హృదయ సంబంధిత వ్యాధులు, అందుకే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రజలు ఆరోగ్యం అత్యంత అవసరం, ముఖ్యమైనది అని భావించి, అందుకునే పౌరులందరికీ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేం దుకుగాను వారుకు ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకునే వాటిని అధిగమించేందుకుగాను ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని ఆకాంక్షించారు. అందుకే వీటిని తమ శక్తి వంచన లేకుండా వీలైనన్ని ఎక్కువ నిర్వహించి ఆరోగ్యవంతమైన ప్రజలతో కూడిన సమాజం నిర్మాణమునకై తను ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గుండె సంబంధిత వైద్యులు గణేష్ పర్యవేక్షణలో సుమారు 140 మంది తమ పేర్లను రిజిస్టర్ చేయించుకుని డాక్టర్ సలహా మేరకు ఉచిత మందులను పొంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి చిన్న మిత్రమండలి, 56వ వార్డులోని సీనియర్ నాయకులు, ముఖ్యమైన వైఎస్ఆర్సిపీ కార్యకర్తలు, ఆర్పీలు వాలంటీర్లు, ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఇతర ముఖ్యనాయకులు పెద్దఎత్తున పాల్గొని ఇటువంటి కార్యక్ర మంలో మరిన్ని తమ వార్డులో నిర్వహించి 56వ వార్డు అభ్యున్నతికి కృషి చేయవలసిందిగా ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు.

## ఆకాష్ బైజూస్ స్కాలర్‌షిప్ పరీక్షకు 2635 మంది విద్యార్థులు

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో జాతీయ అగ్రగామి సంస్థ ఆకాష్ బైసూస్ తమ ప్రతిష్టాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష ఆకాష్ నేషనల్ హంట్ ఎగ్జామ్ 2022 పదమూడవ ఎడిషన్ కోసం రాజమండ్రి నగరం నుంచి 2635 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఇనిస్టిట్యూట్ ఇప్పటివరకు 25 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్‌లను అందుకుంది అత్యధికంగా ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 5 నుంచి 13 వరకు, ఆఫ్‌లైన్ విధానంలో నవంబర్ 6 నుంచి 13 వరకు దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించనున్నారు. ఫలితాలను నవంబర్ 27, 2022న పదవ తరగతి నుంచి 12వ తరదగతి విద్యార్థులకు ప్రకటిస్తే 29 నవంబర్ ఏడవ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు వెల్లడిస్తారు. కాకినాడలో టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో జాతీయ అగ్రగామీ సంస్థ ఆకాష్ బౌజూస్ తమ ప్రతిష్టాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష ఆకాష్ నేషనల్ హంట్ ఎగ్జామ్ పదమూడవ ఎడిషన్ కోసం కాకినాడ నగరం నుంచి అత్యధికంగా 2954 విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెంటల్ ఎబిలిటీలో పరీక్ష ఉంటుంది.

## బిసి శాఖామంత్రి వేణుగోపాల్‌ను కలిసిన చైర్మన్ కోలాగురువులు

నక్కపల్లి, నవంబర్, 22 ప్రభాతవార్త

బిసిశాఖామంత్రివర్యులు వేణుగోపాల్‌ను మంగళవారం విజయవాడలో చైర్మన్ కోలాగురువులు కలిసారు. మత్స కారుల సమస్యలపై వినతిపత్రం అందచేసారు. మత్స కారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMED NASEER AHAMED S/o Sadik Ahmed, R/o 38-30-123/30, Gn Mansion, Fno 305, Marripalem, Vizag Chan ging My Name From Mohammed Naseer Ahamed To Naseer Ahmed S/o Sadik Ahmed Henceforth Being Called As NASEER AHMED For All Purposes.

(Ro.No.40578)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైనసంబంధం లేదు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి, నాతవరం, రోలుగుంట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి బ్రాంచ్ - 06501
మెయిన్ రోడ్డు, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055,
ఫోన్: 08931-231042. ఇ-మెయిల్ ఐడి: ubin0806501@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:
(1). శ్రీమతి వెదుళ్ల నాగరత్నం, భర్త: వి. ప్రకాశరావు, డి.నెం. 3-134/1, తిమ్మాపురం, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531083. (2). శ్రీ వెదుళ్ల రాము, తండ్రి: వి. ప్రకాశ రావు, డి.నెం. 3-134/1, తిమ్మాపురం, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531083. (3). కో-ఆబ్లిగెంట్: శ్రీ ప్రగాడ సన్యాసి రాజు, తండ్రి: తాతబ్బాయి, తిమ్మాపురం, అడ్డరోడ్డు, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531018.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా యలమంచిలి బ్రాంచ్ నందలి శ్రీమతి వెదుళ్ల నాగరత్నం మరియు శ్రీ వెదుళ్ల రాము అనే పేరున గల మీ ఖాతాను తేది 28.10.2022న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 28.10.2022 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 8,33,087.15 (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఎనభై ఏడు రూపాయలు మరియు పదిహేను పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 12,00,000/- | రూ. 8,33,087.15 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 8,33,087.15 (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఎనభై ఏడు రూపాయలు మరియు పదిహేను పైసలు) మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, తిమ్మాపురం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం. 119/2 నందు 17 సెంట్లలో 0.05 & 2/3 సెంట్లు విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందులో నిర్మించబడిన బిల్డింగ్ శ్రీమతి వెదుళ్ల నాగరత్నం, భర్త: వి. ప్రకాశరావు పేరున గలదు. హద్దులు: తూర్పు: గుర్రం మహాలక్ష్మి, జాగు కొండయ్య మరియు ఇతరులు యొక్క భూమి, దక్షిణం: రస్తా, దారి, పడమర: నక్కా అచ్చయ్య నాయుడు యొక్క భూమి, ఉత్తరం: పేరిచర్ల లక్ష్మీపతి రాజు మరియు ఇతరులు భూమి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 15-11-2022, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ద్వారకానగర్ బ్రాంచ్
మోహన్ మాన్షన్, 1వ అంతస్తు, 4వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016.
☎ 0891-2746636 & Email id: ubin0550612@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:
శ్రీ మహమ్మద్ ఖాసిం షేక్, తండ్రి: మహమ్మద్ ఘోష్, ఫ్లాట్ నెం. 401, సాయి సుందర్ రెసిడెన్సీ, శ్రీనివాసనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. మరియొక చిరునామా: శ్రీ మహమ్మద్ ఖాసిం షేక్, డోర్ నెం. 50-22-1, రాజీ మాన్షన్, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ద్వారకానగర్ బ్రాంచ్ నందలి శ్రీ షేక్ మహమ్మద్ ఖాన్ అనే పేరున గల మీ ఖాతాను తేది 21.12.2021న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 21.12.2021 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 11,73,970.18 (అక్షరాల పదకొండు లక్షల డబ్బై మూడు వేల తొమ్మిది వందల డబ్బై రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | బకాయి మొత్తం | తేది. 21.12.2021 నాటికి ఆర్.ఎల్. నందు బకాయి | తేది. 21.12.2021 నాటికి డి.ఎల్. ప్రకారం వడ్డీ | తేది. 21.12.2021 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| OD మార్టుగేజ్ లోన్ (509104050000038) | రూ.15,00,000 | రూ. 11,38,463.18 | రూ. 35,507/- | రూ. 11,73,970.18 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.11,73,970.18 (అక్షరాల పదకొండు లక్షల డబ్బై మూడు వేల తొమ్మిది వందల డబ్బై రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు) మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం మరియు భీమునిపట్నం ఎస్ఆర్ఒ, నేరేళ్లవలస గ్రామం, సర్వే నెం. 69/1 నందు 1000 చ॥గ॥ విస్తీర్ణం గల భూమి యావత్తు. హద్దులు: తూర్పు: సోమి ఎస్టేట్ లే-అవుట్ రోడ్డు, దక్షిణం: పి. సోములు యొక్క భూమి, పడమర: సోమి ఎస్టేట్ యొక్క భూమి, ఉత్తరం: ప్రసాద వినోద్ కుమార్ యొక్క భూమి.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 22.02.2022, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 77991 12666, E-Mail: cs8333@pnb.co.in

మిషనరీ అమ్మకం (బహిరంగ వేలం ద్వారా)

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(2) మరియు (6) మరియు రూల్ (9) ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న చరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి చరాస్తి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం: ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి సిహెచ్.లక్ష్మి, హామీదారులు: 1) కె.మాణిక్యాల రావు, 2) కె.ప్రవీణ్ కుమార్, 3) సిహెచ్.సీతారామ చంద్రమూర్తి, 4) బి.సూరిబాబు. డిమాండ్ నోటీసు తేది.10-11-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై. (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.01-04-2021 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
స్వాధీనతా నోటీసు తేది : 29-01-2022

వేలం తేది మరియు సమయం : 08-12-2022 సా॥ 3.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / చరాస్తుల వివరాలు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| బిస్కెట్లు, మిఠాయి మరియు బేకరీ ఉత్పత్తుల తయారీకి సంబంధించిన మిషనరీ, ఫర్నేస్ / ఓవెన్ క్లోజ్ ఓపెన్ మిక్సర్స్, బిస్కెట్ తయారీ మిషనరీ, ప్యాకింగ్ మిషన్లు, వేడి ఓవెన్లు బ్లోవర్ / బ్లెండర్ మిక్సర్, ఎలక్ట్రిక్ ప్యానెల్స్ మరియు డిజి సెట్ మొదలగునవి. | రూ. 26,63,000/- | రూ. 2,66,300/- |

నియమ నిబంధనలు:
1. షెడ్యూలులో తెలిపిన ఆస్తి పైన తెలిపిన తేదీన వేలం వేయబడును మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర, డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ ప్లాజా, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530020 వద్ద వేలం నిర్వహించబడును. ఆసక్తి కల పార్టీలు/వ్యక్తులును హాజరు కావలసినదిగాను మరియు స్వయంగా లేదా అధీకృత ప్రతినిధి ద్వారా బిడ్ వేయవలసినదిగా ఆహ్వానిస్తున్నాము.
2. ఋణగ్రహీత బ్యాంకు వారికి చెల్లించవలసిన పూర్తి మొత్తమును వేలం తేదీకి ముందుగా చెల్లించినచో, వేలం నిలిపివేయబడుతుంది.
3. వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ మరియు ఏమి ఉంటే అది ప్రాతిపదిక" పైన ఎలాంటి రికోర్స్ (సహాయం) లేకుండా నిర్వహించబడును.
4. ఆసక్తి కల బిడ్డర్స్ తమ దరఖాస్తును బిడ్ ధరతో పాటు విడిగా సీల్డు కవరులో మరియు రిజర్వు ధరలో 10% వాపసు చేసే బయానాను ఖాతా: వి5 ఆగ్రోఫుడ్స్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట శాఖ, విశాఖపట్నం పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పంపాలి.
5. ఆసక్తి కల బిడ్డర్స్ వేలంలో పాల్గొనుటకు ముందుగా 08-12-2022న లేదా ఆలోగా స్టాక్ (మిషనరీ) తనిఖీ చేసుకోవచ్చును.
6. అమ్మకం ముందు వచ్చిన వారికి ముందు పద్ధతిపైన నిర్వహిస్తారు. నిర్ణయించిన రిజర్వు ధర కన్న తక్కువకు అమ్మకం జరుగదు. బ్యాంక్ నిర్ణయమే తుదినిర్ణయం.
7. అమ్మకం తర్వాత, కొనుగోలు దారు అమ్మకం ధరలో 25% మొత్తము డిపాజిట్ చేయాలి మరియు అట్లు డిపాజిట్ చేయుటలో తప్పిదం చేస్తే ఆస్తి మరల వేలంనకు ఉంచుతారు మరియు తిరిగి అమ్మకం చేస్తారు.
8. 25% మొత్తమును డిపాజిట్ చేసినచో, కొనుగోలు మొత్తములో మిగిలిన మొత్తమును ఆస్తి అమ్మకం అధీకృత అధికారి వారిచే ఖాయపరచిన తేదీ నుండి 15వ రోజున లేదా ఆలోగా కొనుగోలుదారు చెల్లించాలి.
9. పైన తెలిపిన నిర్ణీత గడువు లోగా చెల్లింపు చేయుటలో విఫలమైతే, ఆస్తి తిరిగి అమ్మకం చేయబడుతుంది. మరియు డిపాజిట్ స్వాధీనం చేసుకుంటారు మరియు తదుపరి విక్రయించే ఆస్తి పైన లేదా అందలి ఏదైన భాగంపైన తప్పిదం చేసిన కొనుగోలు దారుకు ఎలాంటి క్లైయిమ్ ఉండదు.
10. పైన చెప్పిన అమ్మకం అధీకృత అధికారి వారిచే సెక్యూర్ క్రెడిటర్ (పంజాబ్ నేషనల్ బ్యాంక్) వారి తదుపరి ధృవీకరణకు లోబడి ఉంటుంది. అమ్మకం నిబంధనలు సమ్మతి పైన, మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ (పంజాబ్ నేషనల్ బ్యాంక్) వారి ధృవీకరణపైన, అధీకృత అధికారి అమ్మకం సర్టిఫికెట్‌ను కొనుగోలుదారు పేరున జారీ చేస్తారు.
11. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ వగైరాకు సంబంధించిన అన్ని ఖర్చులను కొనుగోలుదారే భరించవలెను.
12. గోదాము నుండి రవాణా ఛార్జీలు, ఇతర సంబంధిత ఛార్జీలు, పన్నులు వగైరా చెల్లింపు చేయుటకు గెలుపొందిన బిడ్డరు బాధ్యత వహించాలి.
13. పార్టీ అభ్యర్థనపైన పై చెప్పిన ఆస్తి తనిఖీ చేసుకోవచ్చును.
14. బ్యాంకు తన విచక్షణానుసారం వేలంను వాయిదా వేయుటకు లేదా నిలిపివేయుటకు హక్కు కలిగి వున్నది.
15. ఆసక్తి గల బిడ్డర్స్ ఆస్తి తనిఖీ కొరకు లేదా ఏదైనా ఇతర విచారణ కొరకు సంప్రదించండి. శ్రీ కె.శేషుబాబు (మొబైల్ నెం.7799112666) మరియు శ్రీ పి.శ్రీనివాసరావు (మొబైల్: 98850 84217)
16. వస్తువులు అమ్మకం ప్రక్రియ తర్వాత వచ్చిన మొత్తము ముందుగా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిలకు సర్దుబాటు చేయబడుతుంది మరియు మిగిలినది ఏదైన ఉంటే ఋణగ్రహీత ఖాతాకు జమచేయబడుతుంది. ఒకవేళ అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తము బ్యాంకు బకాయిల చెల్లింపునకు సరిపోనిచో, బ్యాంకుకు చెల్లించవలసిన మిగిలిన బకాయి రాబట్టుటకు ఋణగ్రహీత పైన చట్టపరమైన చర్యలు బ్యాంకు చేపడుతుంది.
17. స్వీయ ధృవీకరణ డాక్యుమెంట్లుతో పాటు బయాన డిడి స్వీకరణకు ఆఖరు తేది: 08-12-2022 మ॥ 2.00 గం॥లు.

తేది : 22-11-2022, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## 45వ వార్డులో ప్లాస్టిక్‌పై అవగాహన



**మాధవధార, నవంబర్ 22 ప్రభాతవార్త**

45వ వార్డు రైతుబజార్‌లో స్థానిక ప్రజలకు జెసి-5 ఆర్వీవి కృష్ణ, పైడిరాజు,ఎసీ, ఎస్.జన ధన్, ఎస్ఎస్, బి.భర్గికుమార్, డివైఈఈ -5ఎ, పద్మావతి, ఏపీడి శ్రీలక్ష్మి, టిపిఓ, మలేరియా ఎస్ఐ, వార్డు ఎస్ఐ తదితరులు ప్లాస్టిక్ వాడ కంపై అవగాహన, విభజన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎఎల్ఓ కార్యకలాపాలు, ఇంటింటికి సేకరణ, వినియోగదారుల చార్జీలు, సీఎల్‌పి వాహన తనిఖీ, డెంగ్యూ అవగాహన సమావేశం నిర్వహించారు. వాలంటీర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**చింతపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త**



ప్రతీ గ్రామానికి రక్షిత మంచి నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని పెంటపాడు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ ద్వారా ఆ గ్రామానికి ఇంటింటికి మంచి నీటిని ఎమ్మెల్యే సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా వున్న మంచినీటి సమస్యను పరిష్కరించామన్నారు. గతంలో తాను ఈ గ్రామాన్ని సందర్శించినపుడు మంచినీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. పంచాయితీ వారి సహకారంతో బోరు, వాటర్ ట్యాంక్ నిర్మించారన్నారు. తన నియోజకవర్గ పరిధిలోని గిరిజన గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారం, రహదారుల నిర్మాణమే ప్రధాన లక్ష్యమన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి కోరాబు అనూషదేవి, ఎంపిటిసిలు చిందాడ జయలక్ష్మి, దాసరి పద్మ, వార్డు మెంబర్ కంకిపాటి రమణమ్మ, మండల మైనార్టీ అధ్యక్షులు పెదనాగూరు, కో-ఆప్షన్ మెంబర్ నాజర్ వల్లి(బిబిసి), రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఎఈ స్వర్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వైద్య శిబిరం

**జి.మాడుగుల, నవంబర్ 22 ప్రభాతవార్త**

జి.మాడుగుల నుర్మతి జిటిడబ్ల్యుఎహెచ్ స్కూల్లో విద్యార్థులకు వైద్యాన్ని అందించేందుకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శశికాంత్, ఎం ఎన్.ప్రకాష్ ఎంపిహెచ్ఈఓ తదితరులు పాల్గొన్ని విద్యార్థులకు జ్వరం, ఆర్‌డిటి తదితర పరీక్షలు నిర్వహించడం జరిగిందని దీనిలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

## పూర్వ విద్యార్థి రాజేష్ సేవా స్వభావం

### 70 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పలకలు పెన్సిళ్ల పంపిణీ

**గూడెంకొత్తవీధి నవంబర్ 22 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం పూజారిపాకలు దింసలపాడు కోలనీకి చెందిన కొర్ర రాజేష్ అనే యువకుడు విశాఖపట్నం జోన్-1 లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాను గతంలో విద్యను అభ్యసించిన గూడెంకొత్తవీధి ఎంపీయుపి పాఠశాల విద్యార్థులకు తోచిన సహాయం చేయాలనే తపనతో సుమారు 70 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేసి తన మృదు స్వభావాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థికమైన ఇబ్బందులు కారణంగా చదువులకు వెనుకబడి ఉంటున్నారని గిరిజనుడినైన నేను ఒకప్పటి పరిస్థితులను గుర్తుచేసుకొని నా వంతు సహకారంగా పేద విద్యార్థులకు తోచిన సహాయం చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి విద్యుత్ శాఖలో చిన్న ఉద్యోగం చేసుకుంటున్నానని అందుకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మన్య ప్రాంత కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పే లాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డీ.వి కాళేశ్వరరావు, సహచర ఉపాధ్యాయులు కే వసంత్ కుమార్, భగత్ రామ్, సత్య పావని, రవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

### 22 లక్షల నిధులతో అమృత్ సరోవర్, ఉపాధి హామీ నిధులతో మంజూరు



**గూడెంకొత్తవీధి నవంబర్ 22 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం పెదవలస గ్రామంలో చెరువు పూడికతీత పనులను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రారంభించడం జరిగింది. సుమారు రూ.22 లక్షలతో అమృత్ సరోవర్, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ చెరువు ఉడికితీత పనులను చేపట్టడం జరిగిందని పాడేరు శాసన సభ్యురాలు, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాతకు మేలు జరగాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఆలోచన చేయడం జరిగిందని అందరికీ అన్నం పెట్టే రైతన్న ముఖాల్లో చిరునవ్వును చూడాలన్నదే నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన అని ఆమె తెలిపారు. అన్నదాతల కోసం కేవలం వైఎస్సార్ కుటుంబం మాత్రమే ఆలోచన చేస్తుందని గతంలో గాని, భవిష్యత్తులో గాని మరెవరు ఇటువంటి రైతులకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టే విధంగా ఆలోచన చేయలేరని అన్నారు. రైతులు పంటలు వేసే సమయంలో ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వమే పంట పెట్టుబడిగా ఏటా రూ.13500 వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా అందజేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అన్నదాతల పక్షాన నిలుస్తుందని తమది ప్రజా ప్రయోజనాల, అన్నదాతలను ఆదుకునే ప్రభుత్వమని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, స్థానిక సర్పంచి పాంగి కృష్ణారావు, లక్కవరపుపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరి ప్రసాద్, రామారావు, కంకిపాటి శ్రీరాములు, పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, అంజి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

**మాడుగుల, నవంబర్ 22 ప్రభాతవార్త**



కార్తీకమాస మాసశివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి స్వయంభు గౌరీశ్వర స్వామి వారి ఆలయంలో విఘ్నేశ్వర పూజ విఘ్నేశ్వర స్వామి ఆలయం వరకు రథోత్సవం మహాన్యాస పూర్వక పంచామృతాభిషేకం రుద్రాభిషేకం పాలాభిషేకం వార్షిక లక్షపత్రి పూజ లక్షకుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే రుద్రహోమం సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపారాధన, శాంతికళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు కూడా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శరగడం సిమ్మునాయుడు దంపతులు కుటుంబ సభ్యులు భక్తులు సహకారంతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## భవన నిర్మాణ కార్మికుల జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**చోడవరం నవంబర్ 22 ప్రభాతవార్త**

అఖిల భారత సమాఖ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐసీబీడబ్ల్యూ) జాతీయ మహాసభలు ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు రాజమహేంద్రవరంలో జరగనున్నాయని సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ తెలిపారు. మహాసభల పోస్టర్లను మంగళవారం పట్టణంలోని విఘ్నేశర ఆలయం వద్ద కార్మికులు సెంటర్ వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొసరా తాతారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ, తాతారావు మాట్లాడుతూ 26న మధ్యాహ్నం రెండు గంటలకు రాజమండ్రిలోని మున్సిపల్ స్టేడియం నుంచి కార్మికుల ర్యాలీ బయలుదేరి, కంబాల చెరువు సెంటర్ వరకు కొనసాగించి మూడు గంటలకు బహిరంగసభ జరిగితుందని అన్నారు. రూ.3 వేలకు అందుబాటులో ఉండే ఇసుకను రూ.30వేలకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఇసుక పాలసీని రద్దు చేసి రాష్ట్ర ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, సంక్షేమ బోర్డులో నిధులన్నీ ఇతర పథకాలకు మళ్లిస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మాల. పరదేశి, బాబ్జి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్వెట్టర్ల పంపిణీ

**అనంతగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం గాలికొండ కాఫీ ప్లాంటేషన్ ప్రాంతంలో కాఫీ నిర్వాసితులకు మెర్సీ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ చేతుల మీదుగా సుమారు 50 మంది గిరిజనులకు స్వెట్టర్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నానాటికి పెరుగు తున్న చలి వలన గిరిజనులు రోజువారీ పనులు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న సంద ర్భంలో గిరిజనుల బాధలు గుర్తించి ఉచితంగా స్వెట్టర్లు పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన మెర్సీ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మెర్సీ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్, అనంతగిరి మండల జడ్పీటీసీ దీసారి గంగరాజు, అనంతగిరి పంచాయతీ సర్పంచ్ సింహాద్రి, అనంతగిరి పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చిరు వ్యాపారులకు స్వెటర్లు పంపిణీ

మండలంలో ఎగువసోభ పంచాయితీ విశాఖపట్నం అరకులోయ ప్రధాన రహదారి పక్కన కాఫీ తోటలలో చిరు వ్యాపారులకు మెర్సీ ఫౌండేషన్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ అనంతగిరి జడ్పీటీసీ దిసరి గంగరాజుతో కలసి 50 మంది గిరిజనులకు స్వెట్టర్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పెరుగుతున్న చలి తీవ్రతను గుర్తించి గిరిజన చిరు వ్యాపారులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సర్పంచ్ సింహాద్రి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బాబు డైరెక్షన్లో పవన్ యాక్షన్

### వచ్చే ఏడాది నుంచి విశాఖ నుంచి పాలన : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**చోడవరం నవంబర్ 22 ప్రభాతవార్త**

చంద్రబాబు డైరెక్షన్లో పవన్ కళ్యాణ్ యాక్షన్ చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మీ బాగోతాలన్నీ గమనిస్తున్నారనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మీకు ముందు ముందు రాష్ట్ర ప్రజలే సమాధానం చెప్తుతారన్నారు. ఏది ఏమైనా విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా సాధించి తీరుతామని వచ్చే కొత్త సంవత్సరం నుంచి విశాఖ నుంచే పరిపాలన చేస్తామని అలాగే అమరావతిలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగిస్తామని, కర్నూల్‌లో హైకోర్టు నిర్మిస్తామన్నారు. విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా, కర్నూలు జ్యుడీషియల్ క్యాపిటల్‌గా, అమరావతి లెజిస్లేటివ్ క్యాపిటల్‌గా ఉంటాయన్నారు. ఏది ఏమైనా మా ఎజెండా ఇదే అని జగనన్న హౌసింగ్ లేఔట్‌లో ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు పట్టాలిచ్చి లబ్ధిదారులకు అందించామని ఇప్పటికే కొన్ని వేల మంది పనులు పూర్తి చేసుకున్నారని ఇంకా కొంతమంది పనులు పూర్తి చేసుకుంటున్నారన్నారు. ఏదేమైనా మరో నాలుగు ఐదు నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకుంటారని ఆంధ్రప్రదేశ్లో టిడిపి పార్టీ అనేది ఇక కనుమరుగవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు నమ్మట్లేదని ఒక యాక్టర్‌ని పెట్టుకొని నడిపిస్తున్నారన్నారు. అతను ఎవరో కాదని అతనే దత్త పుత్రుడు జనసేన అనే పార్టీ పెట్టి టీడీపీ అంటే తెలుగు దొంగల పార్టీకి ప్రమోషన్‌గా వ్యవహరిస్తున్న జనసేన పార్టీ ఒక ప్యాకేజీ కోసమే ఈ జనసేన పార్టీని నిర్మించుకున్నారని లేదంటే వీళ్ళు మేము రాష్ట్ర ప్రజల కోసం ఇది చేస్తాం అది చేస్తామని హామీలు ఇవ్వకుంటా, చంద్రబాబు నాయుడుకి బాధ వచ్చినప్పుడు అలా పవన్ కళ్యాణ్ యాక్షన్‌లో దిగి ఏ ఏం మాట్లాడుతాడో అతనికే అర్థం కాదని మీ ఓవరాక్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారనీ ముందు ముందు తగిన సమాధానం చెబుతారన్నారు.

## కాఫీ రైతులకు చెల్లించవలసిన బకాయి ఐటీడీఏ చెల్లించవలసిందే

### -ఐటిడిఏ వద్ద గిరిజన కాఫీ రైతుల ధర్నా -ఆంధ్రప్రదేశ్ కాఫీ రైతు సంఘం డిమాండ్



**పాడేరు, నవంబర్22, ప్రభాతవార్త**

మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రం పాడేరు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి 7 మండలాల కాఫీ రైతులు ర్యాలీ నిర్వహిస్తూ ఐటీడీఏ వద్ద ధర్నా కాఫీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు పాలికి లక్కు అధ్యక్షత జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి కాఫీ రైతుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గిమిలి చిన్నబాబు మాట్లాడుతూ కాఫీ మా జీవనాధారమని లక్ష 30 వేల కుటుంబాలు కాఫీ సాగుపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. 2018 నుండి 2022 వరకు సుమారు 5200 ఎకరాలు కాఫీ సాగుచేస్తున్నారని రూ.60 కోట్లు ప్రభుత్వం బకాయి ఉందని ఆ బకాయి వెంటనే చెల్లించాలి, కాఫీని ప్రభుత్వమే కొనాలని కిలో పార్చ్మెంట రూ.500, చెర్రీ రూ.300 కాఫీలో అంతర పంటకు సాగు చేస్తున్న కిలో మిరియాలకు రూ.1000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆంధ్రప్రదేశ్ కాఫీ రైతు సంఘం చేస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రాముఖ్యత గాంచిన ఏజెన్సీ కాఫీ రైతుల జీవితాలు మార్చాలని కాఫీపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించలేకపోతున్నారని ఒకపక్క దళారుల దోపిడి గురి అవుతుంటే మరోపక్క కాఫీ ప్రాజెక్ట్‌ను ఉపాధి హామీ పేరుతో కొన్ని సంవత్సరాలు కాఫీ ప్రాజెక్టు పేరుతో మరి కొన్ని సంవత్సరాలు ప్రోత్సాహకాలు అందిస్తామని గిరిజన రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. 2018 నుండి 2020 వరకు మూడు సంవత్సరాలుగాను ఉపాధి హామీ పథకం ద్వారా రూ.32 వేలు చెల్లించవలసి ఉండగా కేవలం 12,500 మాత్రమే చెల్లించి మిగిలిన 19500 నేటికీ చెల్లించలేదు. 2020లో ఉపాధి హామీ పథకం కాఫీ ప్రాజెక్టులో రద్దుచేసి 2020-22 నుండి ఐటీడీఏ కాఫీ ప్రాజెక్టు పేరుతో కేవలం రెండు సంవత్సరాలకి కుదించేసి ఒక ఎకరాకు 8500 చొప్పున చెల్లించవలసి ఉండగా ఐటిడిఎ చిల్లి గవ్వ కూడా చెల్లించలేదన్నారు. కాఫీ గిట్టుబాటు ధర చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన వెంటనే కాఫీ పండు రేటు రూ.60కి తగ్గకుండా కొనాలని పార్చ్మెంటు రూ.360 తగ్గకుండా కొనాలని ఒకవైపు చెబుతా ఉంటే మాక్స్ సొసైటీ ఐటిడిఎ సపోర్ట్ ఇస్తున్న రూ.36 ప్రకటించడం మోస పూర్వక నిర్ణయమని దీన్ని ఖండిస్తున్నామని కప్పు కాఫీ ధర 600 ఉంటే కిలో కాఫీకి రూ.36 ఇవ్వడం దారుణమని ఆయన అన్నారు. 7మండలాల కాఫీ రైతులు హాజరయ్యారు. రామన్న రామారావు గురుమూర్తి సురేష్ పోతురాజు అనంతగిరి నుంచి కొండలరావు హుకుంపేట నుంచి కృష్ణారావు కొండలరావు పాడేరు నుంచి భాస్కరరావు అర్జున్ చింతపల్లి నుంచి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్22, ప్రభాతవార్త**



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలలో ఆర్థిక భరోసా లభించిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల రూపంలో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఏర్పడిందని వీటి ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రయత్నించడం సంతోషదాయకమని ఆమె తెలిపారు. చింతపల్లి మండలం గెంజిగడ్డ, వాము గెడ్డ, బయలు కించంగి, ఇంద్రనగర్ కాలనీ, బయలు కించంగి రోడ్ వీధి, మెట్ట వీధి, గున్నలంక, సత్యవరం, చదలవాడ, చీడిపల్లి, గున్న మామిడి వీధి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పాడేరు శాసన సభ్యులు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. మొత్తం 480 గడపలను సందర్శించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని గడపగడపలోను తెలియజేశారు. ఈ గ్రామాల్లో శాసనసభ్యులు పర్యటిస్తున్న సమ యంలో ప్రతి ఇంట ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన కొందరు గొర్రెలను, కొందరు మేకలను, పశువులను మరికొందరు ఇంటి వద్ద ఉండే పిండి మిల్లులను కొనుగోలు చేసుకుని వాటి ద్వారా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చాలామంది ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వచ్చినటు వంటి డబ్బులతో ఉపాధి మార్గాలను ఎంచుకోవడం సంతోషదాయకమని భాగ్యలక్ష్మి చెప్పారు. చౌడపల్లి సర్పంచ్ లలిత, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మీనా కుమారి, ఎంపీపీ అనూష దేవి, పుష్పలత, గొందిపాకలు, దాసరి పద్మ, చింతాడ జయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, బీసీ సెల్ ప్రెసిడెంట్ లోవరాజు, ఓసి సెల్ అధ్యక్షులు దాసరి మత్స్యరాజు, రఘునాథ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శి గుణబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు మోరి రవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, చౌడిపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంగన్న దొర, సైతాన్, సింహాచలం, గంగన్న పడాల్, కరుణానిధి, రాజేష్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 11మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నమోదు చేసిన 11కేసులకు మంగళవారం కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలియజేశారు. వీటిల్లో ఏడుగురికి 1 రోజు జైలు శిక్ష, ఒకరికి ఐదు రోజులు జైలు శిక్ష, ఒకరికి నాలుగు రోజులు జైలుశిక్ష, ఇద్దరికీ రూ.10,000 చొప్పున మొత్తం రూ.20000 జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనం నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## జనరంజక పాలన జగన్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే

**యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త**



మంగళవారం పెదపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. ఈ సందర్భంగా పెదపల్లి గ్రామంలో ప్రతీ గడపకు వెళ్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీలో లబ్ధిదారుడకి కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే ఈ విషయమై లబ్ధిదారు డని ప్రశ్నించగా తాను కట్టుకోలేనని బదులివ్వడంతో వెంటనే అతనికి స్థలాన్ని రద్దు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పి. రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణివైస్ చైర్మన్‌లు నాగేశ్వరరావు, గుప్తా, ఎంపిపి గోవిం ద్, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్యదొర, కౌన్సిలర్లు చిన్నమ్మలు, సత్తిబాబు, వెంకట్, అచ్యుత రావు, మున్సిపల్ ఆర్వో నీలిమ, టిపిఓ శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు కుమా ర్, శివ, డాక్టర్ త్రినాథ్, కొండబాబు, రమణ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్దే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం

### ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



**అరకులోయ, నవంబర్22, ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. రూ.3.76కోట్ల వ్యయంతో నిర్మించిన కిల్లోగుడ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అవినీతిరహితంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను అమ్మలు చేస్తోందని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన మెనూ అందిస్తున్నారని అన్నారు. చిన్నప్పుడు నేను కూడా హాస్టల్లోనే చదువుకున్నానని నాణ్యత లేని ఆహారాన్ని పెట్టే వారని చెప్పారు. మన పక్క రాష్ట్రం ఒరిస్సాలో రూ.500 పెన్షన్ ఇస్తుంటే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి 2500 పెన్షన్ ఇస్తున్నారని వచ్చే జనవరి నుండి రూ.2750కి పెంచుతున్నారని పేర్కొన్నారు. నాబార్డ్ నిధులు రూ.147 కోట్లతో 577 రహదారులను నిర్మిస్తున్నామన్నారు. రూ.కోట్లతో 500 భవనాలు నిర్మాణం చేపట్టి 252 పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.79 కోట్లతో 354 రైతు భరోసా కేంద్రాలు, రూ.39 కోట్లతో 230 వెల్నెస్ సెంటర్లను నిర్మాస్తున్నామన్నారు. రూ.730కోట్లతో 985రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. సంక్షేమ వసతి గృహాలు మెనూ త్వరలో మారుస్తున్నామని అన్నారు. విద్యార్థులకు జగనన్న కిట్లు అమ్మబడి అందిస్తున్నామని చెప్పారు. సమావేశానికి సభాధ్యక్షత వహించిన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గిరిజన ప్రాంతాలలు అభివృద్ధి చెందుతున్న అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో విద్యావసతులు అందుబాటులోకి వచ్చాయని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని బంగారు భవిష్యత్తును పొందాలన్నారు. లక్ష పదివేల 645 మందికి లబ్దిదారులకు అటవీ హక్కులు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రహదారులు ఏర్పాటు, ఆగు నీటి వసతుల కల్పన వంటి ప్రధాన సంస్థల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు అవుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన సంక్షేమ జయంగా వైసిపి పాలన నడుస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సంస్థల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాలు పాటించడం లేదని ఆమె మండిపడ్డారు. ప్రారంభోత్సవాలకు సంబంధించిన శిలాఫలకాల్లో తమ పేర్లు ఉన్నప్పటికీ, ఆహ్వానాలు మాత్రం అందడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి జిల్లా ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలన్నారు. జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి, ట్రై కార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం చంద్రబాబు హాయంలో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. విద్యకు పెద్దపేట వేసిన ప్రభుత్వం, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు పాడేరు ఐటిడిఏ పీవో గోపాలకృష్ణ రోణంకి, సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ డిడిఐ కొండలరావు, డిపిఓ పిఎస్ కుమార్, ఈఈ వేణుగోపాల్, అరకులోయ డుంబురు కూడా ఎంపీపీలు ఉషారాణి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఇవో శ్రీరామమూర్తిని సత్కరించిన జెడ్పీటీసీ కాసులమ్మ




**నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సిఇవో) శ్రీరామమూర్తిని నక్కపల్లి జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నారాయణరావు (నానాజీ)లు సత్కరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆయనను వీరు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి విషయాలపై సిఇవోతో మాట్లాడారు. ఇటీవల జెడ్పీటీసీ గ్రాంటు నుంచి మండలానికి వచ్చిన నిధులు రాజయ్యపేట శివారు బోయపాడు ఎలిమెంటరీ పాఠశాల మరమ్మత్తులకు ఇచ్చామని అంగన్వాడీ భవనానికి ప్రహారీ గోడ నిర్మాణానికి ఇచ్చామని ఈ రెండు పనులకు సంబంధించి కొన్ని సాంకేతిక కారణాల రీత్యా ఈ ప్రతిపాదనలు రద్దు చేసి వేరు పనులకు ప్రతిపాదనలు మేరకు మార్పులు చేయాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సిఇవోను కోరారు. స్పందించిన సీఇవో ప్రతి పాదనలు మార్పు చేసి పంపించాలని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలకు సూచించారు. ఈ మేరకు మండల విద్యాశాఖా కార్యాలయం పూర్తిగా శిథిలా వస్థకు చేరుకుందని, మరమ్మత్తులకైనా నిధులు కేటాయించాలని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండివో దెందుకూరి సీతారామరాజులు సమక్షం లో సిఇవో శ్రీరామమూర్తిని ఎంఇవో డివిడి ప్రసాదు కోరారు. స్పందించిన సిఇవో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మరమ్మత్తులకు కేటాయించే విధంగా సభ్యులతో సంప్రదించి నిధులు కేటాయించాలని ఎండివోకు ఆదేశించారు. వారితో పాటు సీనియర్ అసిస్టెంటు విజయలక్ష్మి, ఇవో ఆర్టి వెంకటనారాయణ మూర్తి కార్యదర్శులు మజ్జి శ్రీను, పిఇపి రాజశేఖర్‌లు ఉన్నారు.


## బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వ పాలన : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

**ఎస్.రాయవరం, నవంబర్22 ప్రభాతవార్త**



గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారి ఆశాజ్యోతి ఆనాటి ప్రియతమ నాయకుడు వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని అటువంటి మహానాయకుడి వారసుడిగా, రాష్ట్ర ప్రజలకు ఒక అన్నగా ఒక బిడ్డగా పేద ప్రజలకు అండగా ఈనాడు ఉన్నటువంటి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రాలలోని లేవని, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు, ఇలా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తు న్నారని ఆయన అన్నారు. ఇటువంటి ప్రజా రంజక పాలన ముందెన్నడు లేదని ఆయన తెలిపారు. అనంతరం గ్రామస్తులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వాధికారులు, రాష్ట్ర మత్స్య కార సొసైటీ ఉపాధ్యక్షులు మాతా గురునాథరావు, మండల వైకాపా నాయకులు అద్దెపల్లి నూకి నాయుడు, మామిడి చంటి, జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు భాష వాలంటీర్ల వినతి



**అరకులోయ, నవంబర్ 22 ప్రభాతవార్త**

అరకు వ్యాలీ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం చేసిన సందర్భంగా విచ్చేసిన డిప్యూటీ సీఎం రాజన్న దొర, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లి సుభద్రకు భాష వాలంటీర్లను తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని మంగళవారం డిప్యూటీ సీఎం రాజన్న దొర, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్రకు భాష వాలంటరీ సంఘం జిల్లా అధ్యక్షురాలు పాంగి కుమారి ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. దీనికి డిప్యూటీ సీఎం రాజన్న స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి.బొంజుబాబు కిలో వీరయ్య, శీదరి చిట్టిబాబు, వి.చంద్రయ్య ఉన్నారు.

## గ్రీన్ బెల్టును ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టండి

### జీవియంసి కమిషనర్ పి.రాజాబాబు

ఆరిలోవ, నవంబర్ 22, ప్రభాతవార్త



జీవియంసి కమిషనర్ పి.రాజాబాబు మంగళవారం ఉదయం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-2 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవ, చినగదిలి, సంతపాలెం తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణితో కలిసి పర్యటించారు. గ్రీన్ బెల్టును ఆక్రమించి ఉన్న చెత్త కొండలను దుకాణాలను తొలగించి, అలాగే గ్రీన్ బెల్ట ఆక్రమణను గురికాకుండా చూడాలని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రిని ఆదేశించారు. ముడసర్లోవ జీవియంసి నర్సరీలో ఒక ప్రక్క నర్సరీ, ప్రక్కనే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యుపిహెచ్‌సి) నిర్మించాలని, మహిళల కోసం మహిళా పార్కు, అదే విధంగా కంపోస్ట్ యార్డ్ ఎదురుగా ఉన్న ఆట స్థలమును చుట్టు ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, శ్రీకాంత్ నగర్ లే- అవుట్ లో ఉన్న ఖాళీ స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేయాలని కమిషనర్ ను కార్పొరేటర్ కోరారు. దీంతో కమిషనర్ సానుకూలంగా స్పందించి ఆయా అధికారులను అంచనాలతో అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ ఎల్ శాస్త్రి, ఎంఏ.హెచ్ డాక్టర్ ఎస్.కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు మత్స్య రాజు, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదరరావు, సహాయక కమిషనర్ పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో ఎన్నికలు నిబంధనల మేరకు జరపాలి

### మాజీ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల స్థాయి అధికారులతో చర్చ



నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఎన్జీవో ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిబంధనలు అతిక్రమించి అక్రమార్గాన ఎన్నికలు నిర్వహించడం దారుణమైన చర్య అని, తక్షణమే ఈ ఎన్నికలు రద్దుచేయాలని ఎన్జీవో ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.రవిశంకర్ అన్నారు. నక్కపల్లి వచ్చిన సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస ఆచార్యులు, సిహెచ్ సత్యనారాయణ, నర్సింగ నాయుడు కె.జగన్మోహన్ లతో కలిసి ఎన్జీవో ఉద్యోగుల ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు, ఓటర్ల జాబితా కార్యాలయాల్లో ప్రచురణ తదితర విషయాలపై ఎండిఓ దెందుకూరి సీతారామరాజు తహసీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రిలను కలిసి చర్చించారు. ఏ ఒక్కరూ సభ్యత్వాలు చేయలేదని, ఎక్కడా ఓటర్ల జాబితాలు తయారు కాలేదని నిబంధనలను ఉల్లంఘించి ఎన్నికల నిర్వహణ జరిపించడాని దీనిపై ఆలోచించాలని కోరారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆర్.రవిశంకర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ పద్దతిని అతిక్రమించి ఎన్నికలు నిర్వహణ జరిపించడం, ఇది దారుణమన్నారు. ఎన్జీవో ఎన్నికల నియమావళిని పూర్తిగా అతిక్రమించారని మొదటిగా తాలూకా అనంతరం జిల్లా చివరిగా రాష్ట్ర స్థాయిలో ఎన్నికలు జరగాలని, ఓటర్ల నమోదులేదు, కార్యాలయాల్లో ప్రచురణ లేదు, సభ్యత్వాలు పూర్తి చేయలేదు కాని ఎన్నికలు నిర్వహించడం ఎంత వరకు సరైనదని ప్రశ్నించారు. గత సభ్యత్వాలు ఆధారంగా ఎటువంగటి సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత బదిలీల్లో భాగంగా సుమారు వెయ్యిమంది వరకు సభ్యులు చేరిక ఉందని, అది జరగకుండా ఎన్నికలు జరిపించాలని చూడడం నిబంధలనకు విరుద్ధమని అన్నారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా పర్యటించి అందరిని కలవడం జరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని కోర్టుకు వెళ్లనున్నట్లు రవిశంకర్ తెలిపారు. వీరితో పాటు వైఎస్ రత్నం ఉన్నారు.

## చిరు అభిమానుల సంబరాలు

నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ -2022 పురస్కారం మెగాస్టార్ చిరంజీవికి దక్కడం పట్ల నియోజకవర్గంలోని చిరంజీవి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మెగాస్టార్ భారతదేశం గర్వించదగ్గ మహానటుడు పురస్కారం అందుకోవడం అభిమానులందరికి పండగేనని జిల్లా మెగా ఫ్యామిలీ యువత ప్రధాన కార్యదర్శి లంకా శ్రీనివాసరావు (టిఆర్ఎస్) అన్నారు. చిరంజీవి నిండు నూరేళ్ల ఆ దేవుడు ఆశీర్వదించాలని కోరుతూ అవార్డు అందుకున్న సందర్భంగా లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మీగడ సత్యనారాయణమూర్తి, తూము కామేశ్వరరావు, బాలాజీ, తూము దుర్గా ప్రసాదులు ఆంజనేయస్వామికి పూజలుచేసిన అనంతరం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

## వాల్తేర్ డివిజన్‌లో 117వ డిఆర్‌యుసిసి సమావేశం



విశాఖపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త

117వ డివిజినల్ రైల్వే వినియోగదారులు కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్‌యుసీసీ) సమావేశాన్ని వాల్తేర్ డివిజన్ అధ్యక్షతన నిర్వహించింది. వాల్తేర్ డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్లే డిఆర్ఎం డివిజినల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశానికి చీఫ్ ఇంజనీర్ (కనస్ట్రక్షన్) కె.ధనుంజయరావు, చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ (గతిశక్తి) టి.ఎం.రావు, డివిజినల్ బ్రాంచ్ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ పరిశ్రమలు, సాంస్కృతిక సంఘం, గుర్తింపు పొందిన ప్యాసింజర్ అసోసియేషన్, ప్రత్యేక ఆసిక్తి, ఎంపీ నామినీలు వంటి వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 11 మంది సభ్యులు హాజరయ్యారు. సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి, సెక్రటరీ డిఆర్‌యుసీసీ సభ్యులను స్వాగతించారు. సభ్యులకు చైర్మన్, ఇతర అధికారులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా అనూప్ సత్పతి మాట్లాడుతూ వినియోగదారులకు రైల్వే సేవలను మెరుగుపరచడానికి వారి విలువైన సూచనలు, సలహాలు, అభిప్రాయాలను పంచుకోవాలని కోరారు. నిర్మాణాత్మక పాత్ర పోషించినందుకు డిఆర్‌యుసిసి సభ్యుల పాత్రను ఆయన ప్రశంసించారు. సమావేశానికి హాజరైన సభ్యులు ఎర్రం వెంకటరెడ్డి, నామినేట్ నెక్కంటి భాస్కరరావు, ఎంపీ (ఆర్ఎస్) రాయగడ తాడేల ఉమావెంకట మహేశ్వరరావు, నామినేట్ బెల్లాన చంద్రశేఖర్, ఎంపీ (ఎల్ఎస్) విజయనగరం మనోజ్‌కుమార్ ఆచార్య కోరాపుట్, కొప్పిశెట్టి శంకరరావు, నామినేట్ చేసిన సురేష్ ప్రభాకర్లు ఎంపీ (రాజ్యసభ) డి.రామారావు, నామినేట్ గొడ్డేటి మాధవి, ఎంపీ (ఎల్ఎస్) అరకు శ్రీనాథు శ్రీనివాసరావు, విశాఖపట్నం, బి.వి.సత్యవతి, ఎంపి/ఎల్ ఎస్ అనకాపల్లి ద్వారా నామినేట్ చేయబడిందని షేక్ ఇబ్రహీం, కోరాపుట్, కోరాపుట్ వికాష్ పరిషత్ నుంచి నామినేట్ చేయబడిందని, ఎ.లక్ష్మణ్‌రావు, విశాఖపట్నం వికలాంగుల సంఘం మంత్రి సింహగిరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం నుంచి నామినేట్ చేయబడిందని, సత్యప్రకాష్ పాండా ప్రాతినిధ్యం, ఆంధ్రా ఒడిస్సా రైల్వే యూజర్ అసోసియేషన్ నుంచి నామినేట్ చేయబడిందని, ఏపీ టూరిజం నుంచి కె.హరిత, ఎన్ఎండిసి నుంచి పి.హరికృష్ణ వర్మ నామినేట్ చేయబడిందని తెలిపారు. డిర్‌యూసీసీ సభ్యులు పరిశుభ్రత ఎస్కలేటర్లు, లిఫ్టులు, రిటైరింగ్ రూమ్‌లు, రైళ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మొదలైన వివిధ ప్రయాణీకుల సౌకర్యాల కోసం విజ్ఞప్తి చేశారు. నిబంధనలు, పరిమితుల ప్రకారం అవసరమైన చర్యలకు డిఆర్ఎం హామీ ఇచ్చారు. ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తీసుకున్నా కార్యక్రమాలకు డిఆర్‌యుసీసీ సభ్యులు డిఆర్ఎంకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీని ఉద్దేశించి డిఆర్ఎం సానుకూల దృక్పధంతో సభ్యులు లేవనెత్తిన సమస్యలకు వీలైనంత మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.అవినాష్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏవో డీసీహెచ్ ప్రభాకర్ మృతి

ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న డీసీహెచ్ ప్రభాకర్ (55) తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఏవో పని చేస్తున్న ప్రభాకరం స్థానిక ఎంపీడీవో క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. మంగళవారం ఉదయం వాంతులు అవ్వడం, శరీరం అంతా చెమట పట్టడంతో అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో స్థానికులు దీనిని గమనించి హుటాహుటిన సీహెచ్‌సీకి తరలించారు. వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించే లోపే ప్రభాకరం కన్నుమూశారు. షుగర్ స్థాయి తగ్గిపోయి, గుండెకు ఆక్సిజన్ అందక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అందరితో ఎంతో కలుపుకోరుగా ఉంటూ ఆప్యాయంగా పలకరిస్తూ, గత 4 సం.లుగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న ప్రభాకరం మృతి చెందడం కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల వాసులు అంతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభాకరం నివాసం ఉంటున్న పెందుర్తిలోని పులగాని పాలెంకు మృతదేహాన్ని అంబులెన్స్‌లో తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు తోటి ఉద్యోగులు అప్పగించారు. ప్రభాకరం భార్య ఇప్పటికే మృతి చెందగా ఇప్పుడు అతను మృతి చెందడం వారి ఇద్దరు మగ పిల్లలు అనాధలు అవ్వడం పులగానిపాలెంలో విషాధఛాయలు అలముకున్నాయి.

## మార్గశిరమాస ఉత్సవాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

7వపేజీ తరువాయి

అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అదికారులు ఆదేశించారు. ప్రస్తుతం సుమారు వంద బస్సులు పోస్టాఫీసు వరకు నడుపుతున్నామని ఆర్‌టిసి అధికారులు జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భక్తులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను దర్శన అనంతరం బైటకు వెళ్లే మార్గం ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు టికెట్ల విక్రయ కౌంటర్లు ఉచిత అన్నదాన ప్రదేశం శానిటేషన్, మరుగుదొడ్ల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, కార్యనిర్వహణిదికారిణి కె శిరీష, జివిఎంసీ జోనల్ వైద్యాధికారిణి కె విజయలక్ష్మి, పోలీసులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతిలోనే దేశ భవిష్యత్





7వపేజీ తరువాయి

ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. యువతకు మౌళిక సదుపాయాల రంగంలో కూడ ముందజంలో ఉండడానికి స్కిల్ దవలప్‌మెంటు కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణ నిస్తున్నామని అన్నారు. స్టర్టప్ ద్వారా ప్రెవేట్ కంపినీల్లో విధులు నిర్వహించడానికి స్కిల్డు డవలప్‌మెంటు కార్యక్రమాలు, శిక్షణలు యువతకు ఎంతగానో ఉపయెగపడనున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అద్వర్యంలో యువతకోసం మరిన్ని స్కిల్డు డవలప్‌మెంటు సెంటర్‌లు నెలకొల్పనున్నామని అన్నారు. కరోనా సమయంలో వైద్య పరికరాలు,వేక్సిన్‌లు సయతం విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగిందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో అవీనితిలేని భారత్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు.2014 నాటికి దేశంలో 723 యూనివర్సిటీలు ఉంటే ప్రస్తుతం 1050 యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని అన్నారు.విదేశీ యువతను విద్య కోసం ఆకరి ంచే స్థాయికి భారత్‌ను చేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోడి జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రధాన్యత నిస్తున్నారని అన్నారు.గ్రీన్ ఫీల్డు రహదారులు అభివృద్ధి పనులు ప్రారంభమైయ్యాయని అన్నారు.యువతకు ప్రభుత్వ రంగంలో ఉపాది కల్పించేందుకు రోజ్‌గార్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం అజాదికా అమృత మహోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు.వచ్చే ఏడాది ఆగష్టు నాటికి అన్ని రంగాల్లో కలుపుకుని ఉపాధి అవకాసాలు పెంపొందిచేందుకు కృషి చేస్తామని అన్నారు.2047 నాటికి స్వాతంత్రంవచ్చి 100 ఎళ్లు పూర్తి అవుతుందనిఅన్నారు.అప్పటికి దేశ వ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తామని అన్నారు.అనంతరం ఈకార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నూతనంగా ఉద్యోగాలు పొందిన 70 మందికి నియామక పత్రాలు అందించారు. వీరు సిఐఎస్ఎఫ్, బ్యాంకింగ్,ఎఐఎంసి,బిఎస్ఎఫ్, ఐటిబిపి తదితర విభాగాల్లో నియమితులైయ్యారు. ఈ మేళానుద్దెశించి దేశ ప్రధాని నరేంద్ర మోడి పర్చువల్ సందేశాన్ని అందించారు. రోజ్‌గార్ మేళా ఉద్దేశాలతో కూడిన విడియె ప్రదర్శన ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి సిజియం రమేష్ చంద్ర,సిఐఎస్ఎఫ్ డిఐజి నందన్,అనకాపల్లి ఎంపి సత్యవతి,ఎఐఎంఎస్ డైరెక్టర్ ముఖేష్,బిజెపి రాష్ట్ర అద్యక్షులు సోము విర్రాజు,ఎమ్మెల్సి మాధవ్ ,మాజి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఉపముఖ్యమంత్రి రాజన్న దొర పర్యటన

7వపేజీ తరువాయి

సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారని, ఏఏ అభివృద్ధి పనులు చేపట్టాలి, ఏ పనికి ఎంత నిధులు కావాలోనని అడిగి తెలుసుకున్నారని చెప్పారు. వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందిందని మంత్రి రాజన్న దొర స్పష్టం చేసారు. అనంతరం డుంబ్రిగుడ మండలంకు పయనమయ్యారు. మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక సిఐ జి డి బాబు నేతృత్వంలో ఎస్ఐ సంతోష్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ కొండలరావు, ఈఈ వేణుగోపాలరావు, స్థానిక తహసీల్దారు వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, టిడబ్ల్యూ డిఈఈ సుబ్బారావు, ఎంపిపి రంజపల్లి ఉషారాణి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఇవో ఆకస్మిక తనిఖీ

7వపేజీ తరువాయి

కాకూడదని, ఈ విషయాన్ని మండల ఇంజనీరుకు తెలియజేయండని ఎండివోకు సూచించారు. సచివాలయ భవన నిర్మాణాలు, రైతు భరోసా, చెత్తనుంచి సంపద తయారు చేసే కేంద్రాల నిర్మాణాలపై చర్చించారు. ఉద్ధండపురం, దేవవరం భవనాలు పూర్తయ్యాయని చెప్పగా మిగతా భవనాలు పూర్తి కావాలని, ఆలస్యమైతే బిల్లుతో ఇబ్బంది పడుతామన్నారు. జిల్లాకు 15వ ఆర్థిక సంఘం నిధులు 18 కోట్లు వచ్చిందని, మండల పరిషత్ ల వారిగా విడుదల చేశామని సీఇవో స్థానిక విలేకరులకు తెలిపారు. ప్రధానంగా అత్యవసర విభాగమైన త్రాగునీరుకు, పాడైన భవనాల మరమ్మత్తులకు తప్ప మిగతావాటికి నిధులు లేవని, వాటికి ఖర్చు చేస్తున్నామన్నారు. అనంతరం జలజీవన్ మిషన్ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని ఆరా తీశారు. జెఇ మండలానికి 66 పనులు మంజూరయ్యాయని 34 పనులు మంజూరయ్యాయని పనులు ప్రారంభమైయ్యాయని చెప్పారు. ఇది ఒక మంచి కార్యక్రమమేనని, ప్రతీ ఇంటికి కుళాయి ఇచ్చే కార్యక్రమాన్ని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జెఇకి సూచించారు. అనంతరం సీఇవోను ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్టీ వెంకటనారాయణల ఆధ్వర్యంలో మండలం లోని పంచాయితీ కార్యదర్శులు మజ్జి శ్రీను, పివిపి రాజశేఖర్, బాబూరావు, కిరణ్, నర్సింగరావు, అప్పలరాజులతో పాటు సత్యనారాయణలు కలిసి వారి సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు, సచివాలయాల నిర్వహణ సక్రమంగా ఉండేటట్టు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, మూర్తి తదితరులు ఉన్నారు.

## అండర్-19 క్రికెట్ క్రీడాకారిణీ షబ్నంను ఘనంగా సన్మానించిన ఐ.హెచ్.ఫారుఖీ

7వపేజీ తరువాయి

మాట్లాడుతూ షబ్నమ్ క్రీడల్లో రాణించిన మాతృదేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారిణి షబ్నం మాట్లాడుతూ తనను సన్మానించిన ఐహచ్ ఫారుఖీకి షబ్నం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా వీడియో కాల్ ద్వారా షబ్నంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపధ్యంలో షబ్నం మాట్లాడుతూ భారతదేశానికి మంచి పేరు తీసుకువస్తానని అన్నారు.

## నేరాల నియంత్రణకు పోలీస్ నిఘా

7వపేజీ తరువాయి

21న ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్, బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 315 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 66 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమెదు చేశారు. పోలీసులు, సెట్ అధికారులు దాడులు నిర్వహించి, 2 కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి, 3.06 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 91 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్‌నందు 39 కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1507 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 534 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు, విజిబుల్ పోలీసింగ్, దిశా, పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## విప్రో కన్స్యూమర్ ఏపీ రాష్ట్రంలో సంతూర్ స్కాలర్‌షిప్స్

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

విప్రో కేర్స్‌తో కలిసి విప్రో కన్స్యూమర్ కేర్ తమ ఏడవ ఎడిషన్ సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్ కార్య క్రమాన్ని కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ప్రారంభించింది. మొట్టమొదటిసారిగా ఈ స్కాలర్‌షిప్‌ను ఛత్తీస్‌ఘడ్‌లో సైతం ప్రారంభించనున్నారు. ఉన్నత విద్యనభ్య సించాలనే కోరిక ఉన్నప్పటికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలకు తగిన మద్దతునందించడంలో భాగంగా ఈ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నారు. రెండు రాష్ట్రాలలో కర్నాటక రాష్ట్రాలలో 10వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లను గుర్తించబడిన సంస్థ అందించే కోర్సులలో కనీసం మూడు సంవత్సరాలు వ్యవధి కలిగిన డిగ్రీ కార్యక్రమంలో చేరి ఉండాలి. ఈ కార్యక్రమం గురించి విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ ఎస్ ప్రసన్నరాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మేము నాలుగు రాష్ట్రాలలోనూ కలిపి 1800 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించనున్నాము, మేము ఈసారి తెలుగు రాష్ట్రాలకు కర్నాటక రాష్ట్రాలలో ఉన్న ఒక్కో రాష్ట్రానికి 300 స్కాలర్‌షిప్‌ల సంఖ్యను ఇప్పుడు రాష్ట్రానికి 500 స్కాలర్‌షిప్ చొప్పున పెంచాం, మొట్ట మొదటిసారిగా ఛత్తీస్‌ఘడ్‌లో ఈసారి 300 స్కాలర్‌షిప్‌లను అందించబోతునా న్నము. అర్హతకలిగిన 4500 మంది బాలికలకు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడంలో సహాయపడ్డాము అని అన్నారు. దరఖాస్తులు నవంబర్ 30వ తేదీ వరకు తెరవబడతాయి. విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సంతూర్‌స్కాలర్‌షిప్స్.కమ్‌లో ఆన్‌లైన్‌లో దరఖస్తు చేసుకోవాలి. విద్యార్థులు తమ దరఖాస్తులను నవంబర్ 30వ తేదీ 2022లోగా పంపాలని కోరారు.

## ఆధార్‌తో యాక్టివేషన్ ఎనేబుల్ చేసిన యాప్‌గా ఫోన్ పే ఘనత

అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త

ఇండియా ఆధార్ ఆధారిత ఓటిపి అథెంటికేషన్ ద్వారా యుపిఐ ఎనేబుల్ చేసుకునే సదుపాయాన్ని కల్పించామని భారతదేశపు సుప్రసిద్ధ ఫిన్‌టెక్ వేదిక ఫోన్‌పే నేడు ప్రకటించింది. తద్వారా ఆధార్ ఆధారిత యుపిఐఆన్ బోర్డింగ్ విధానాన్ని ప్రారంభించిన మొదటి యుపిఐ టాపప్ యాప్‌గా ఫోన్‌పే నిలించింది. దీనిద్వారా కోట్ల మంది భారతీయు ఇప్పుడు మొదటిసారిగా సులభంగా సురక్షింతంగదా యుపిఐ వాతాకరణంలతో భాగమవుతారు. ఇది వరకటి యుపి ఆన్‌బోర్డింగ్ విధానంలో యుపిఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా యుపిఐ పిన్‌సెటప్ చేయడానికి చెల్లుబాటయ్యే డెబిట్‌కార్డ్ అవసరం తప్పనిసరిగా ఉండేది దీనివల్ల పెద్ద సంఖ్యలో డెబిట్ కార్డ్ లేని భారతీయ బ్యాంక్ ఖాతాదారులకు యాక్సెస్ లభించలేదు యుపిఐ కోసం ఆధార్ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా వాళ్లందరికీ మార్గం సుగమవుతుంది. ఇది ఆర్‌బిఐ ఎన్‌పిసిఐ యుఐడిఏఐల ఒక గొప్ప పురోగతిహిత ప్రయత్నం అని మేము నమ్ముతున్నాం అలాగే యుఐడిఏఐ వారి ఆధార్ ప్రోగ్రామ్ ద్వారా డిజిటల్ ఆర్థిక సమ్మిళితానికి గొప్ప ఉదాహరణ అనుకుం టున్నాం దీన్ని అన్ని దేశాలు అమలుచేయడానికి చూస్తున్నాయి. భవిష్యత్తులో యుపిఐని అంతర్జాతీయ స్థాయికి తీసుకళ్లడానికి ఎన్‌పిసిఐతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు.

## సింగపూర్‌లో పారిశ్రామిక సదస్సుకు హాజరైన మంత్రి అమర్‌నాథ్

7వపేజీ తరువాయి

అమర్‌నాథ్ కోరారు.



### తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఘన సన్మానం...

ఇదిలా ఉండగా సింగపూర్ చేరుకున్న మంత్రి అమర్‌నాథ్‌కు సింగపూర్ తెలుగు సమాజం నాయకులు కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగు సమాజం సభ్యులై ఎన్ఆర్ఐలు ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రేట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్ వారితో ముచ్చటిస్తూ, రాష్ట్రంలో ఇప్పటికే వచ్చిన పరిశ్రమలు, తద్వారా యువతకు లభించిన ఉపాధి గురించి వారికి తెలియజేశారు. సింగపూర్ తెలుగు సమాజం సభ్యులు, ఎన్ఆర్ఐలు మంత్రి అమర్‌నాథ్‌ను ఘనంగా సత్కరించారు.

## పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలి

7వపేజీ తరువాయి

అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు సింబోసిస్ నరేష్‌కుమార్, మోహన్, విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ గత చరిత్ర అందరికీ తెలుసు

7వపేజీ తరువాయి

నియోజకవర్గ సమీక్షల కోసం వెళ్ళేందుకు మంగళవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిత్యం ప్రజల పక్షాన పోరాడుతూ వారికి సాయం అందిస్తున్న జనసేన పార్టీకి ముఖ్యమంత్రి కాండక్ట్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు వైసీపీ పై తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారని జగన్ తన స్థాయి తగ్గించుకుని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. సీఎంలో రెండు ముఖాలు ఉన్నాయని బయటకు కనిపించేది ఒకటైతే.. తెర వెనుక మరొకటి ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. పరదాలు లేకుండా సొంత నియోజకవర్గంలో కూడా సీఎం తిరగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం సభలో మహిళల చున్నీలు తీయించడం వాళ్ళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అన్నారు. నల్లచున్నీలు వేసుకున్న వాళ్ళను పోలీసులు అడ్డుకోవడంపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టామన్నారు. వారం పాటు సమీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పార్టీ ప్రణాళికబద్ధంగా పటిష్టత కోసం అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచనలు చేశారన్నారు. ఉత్తరాంధ్రలో జనసేన నేతలు వైసీపీ భూ దందాలపై గట్టిగా పోరాటం చేస్తునా న్నరని కితాబిచ్చారు. ప్రజలతో ప్రజల కోసం ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి ప్రజలకు కనిపించకుండా పరదాలు కట్టుకుని, బారికేడ్లు పెట్టుకుని, దుకాణాలు మూయించి మరీ పర్యటనలకు రావడం ఎక్కడా చూడని వింత చర్య అన్నారు. ప్రజలను దగ్గరకు రానివ్వకుండా స్కూళ్ళు, కాలేజీలు బంద్ చేస్తూ పరిపాలించడం జగన్మోహన్‌రెడ్డికే చెల్లుబాటు అయిందన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**యలమంచిలి బ్రాంచ్ - 06501**
మెయిన్ రోడ్డు, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055, ఫోన్: 08931-231042. ఇ-మెయిల్ ఐడి: ubin0806501@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:
(1). శ్రీ ప్రగడ సన్యాసిరాజు, తండ్రి: తాతబ్బాయి, తిమ్మాపురం, అడ్డరోడ్డు, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531018. (2). శ్రీ ప్రగడ సత్యనారాయణ, తండ్రి: తాతబ్బాయి, తిమ్మాపురం, అడ్డరోడ్డు, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531018. (3). కో-ఆబ్లిగెంట్: శ్రీ ప్రగడ బాబ్జి, తండ్రి: తాతబ్బాయి, తిమ్మాపురం, అడ్డరోడ్డు, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా-531018.
డియర్ సర్ / మేడమ్
విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా యలమంచిలి బ్రాంచ్ నందలి శ్రీ ప్రగడ సన్యాసిరాజు & శ్రీ ప్రగడ సత్యనారాయణ అనే పేరున గల మీ హౌసింగ్ లోన్ ఖాతాను మరియు శ్రీ ప్రగడ సన్యాసిరాజు అనే పేరున గల బిజినెస్ లోన్ ఖాతాను తేది 28.10.2022న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.10.2022 నాటికి క్రింద చూపిన విధముగా హౌసింగ్ లోన్ క్రింద రూ. 35,38,995.37 (అక్షరాల ముప్పై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు) మరియు రూ. 2,65,278.20 (అక్షరాల రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 31,20,000/- | రూ. 35,38,995.37 |
| బిజినెస్ లోన్ | రూ. 7,20,000/- | రూ. 2,65,278.20 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.38,04,273.57 (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నాలుగు వేల రెండు వందల డబ్బై మూడు రూపాయలు మరియు యాభై ఏడు పైసలు) మరియు తేది. 31.10.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
(ఎ) విశాఖపట్నం జిల్లా, ఎస్. రాయవరం మండలం, నక్కపల్లి సబ్ డివిజన్, పెదగుమ్మలూరు గ్రామం & పంచాయతీ, వార్డు నెం.2, సర్వే నెం. 207/3 నందు 150 చ॥గ॥ లేదా 125.85 చ॥మీ॥ విస్తీర్ణంలో నివాస భూమి మరియు అందులో నిర్మించబడిన బిల్డింగ్ శ్రీ ప్రగడ సత్యన్నారాయణ తండ్రి: తాతబ్బాయికి పేరునగలదు. తూర్పు: వివి సత్యనారాయణ రాజు & ఇతరుల ఆస్తి, దక్షిణం: కె. తాతాలు ఆస్తి, పశ్చిమం: షేక్ మీరా సాహెబ్ ఆస్తి, ఉత్తరం: పి. సన్యాసి రాజు ఆస్తి.
(బి) విశాఖపట్నం జిల్లా, ఎస్. రాయవరం మండలం, నక్కపల్లి సబ్ డివిజన్, పెద గుమ్మలూరు గ్రామం & పంచాయతీ, వార్డు నెం.2, సర్వే నెం. 207/3 నందు 74 చ॥ గ॥ లేదా 62.08 చ॥మీ॥ విస్తీర్ణంలో నివాస భూమి మరియు అందులో నిర్మించబడిన బిల్డింగ్ శ్రీ ప్రగడ సన్యాసిరాజు తండ్రి: తాతబ్బాయికి పేరున గలదు. తూర్పు: ఉమ్మడి మార్గం మరియు నక్కా దొనాద్రి రావు ఆస్తి, దక్షిణం: కె. రామారావు విక్రయించిన పి. సత్యనారాయణ ఆస్తి, పశ్చిమం: షేక్ మీరా సాహెబ్ ఆస్తి, ఉత్తరం: నర్సీపట్నం రోడ్డు.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.
తేది: 03.11.2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ద్వారకానగర్ బ్రాంచ్**
మోహన్ మాన్షన్, 1వ అంతస్తు, 4వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. ☎ 0891-2746636 & Email id: ubin0550612@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:
(1). శ్రీ నారాయణ శెట్టి వెంకటరమణ, తండ్రి: సూర్యనారాయణ, డోర్ నెం. 2-16-21, సెక్టార్-9, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-530017. (2) సోమి వెంకటరమణ, తండ్రి: లేటు రామారావు, ఫ్లాట్ నెం. 501, వినాయగర్ సాత్ గార్డెన్, బార్బీక్యూ నేషన్ ప్రక్కన, పాండురంగాపురం, విశాఖపట్నం - 530003.
డియర్ సర్ / మేడమ్
విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - శ్రీ నారాయణ శెట్టి వెంకటరమణ మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ద్వారకానగర్ బ్రాంచ్ నందలి శ్రీ నారాయణ శెట్టి వెంకటరమణ అనే పేరున గల మీ ఖాతాను తేది 02.05.2022న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 30.04.2022 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 5,40,169.91 (అక్షరాల ఐదు లక్షల నలభై వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మరియు తొంభై ఒక్క పైసలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | బకాయి మొత్తం | తేది. 02.05.2022 నాటికి ఆర్.ఎల్. నందు బకాయి | తేది. 02.05.2022 నాటికి డి.ఎల్. ప్రకారం వడ్డీ | తేది. 02.05.2022 నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| మార్టుగేజ్ లోన్ (506104050032023) | రూ.5,00,000 | రూ. 5,10,516.91 | .......... | రూ. 5,10,516.91 |
| FITL (506106350000029) | రూ.56,016.00 | రూ. 29,653.00 | రూ. 1,420.00 | రూ. 29,653.00 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.5,40,169.91 (అక్షరాల ఐదు లక్షల నలభై వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మరియు తొంభై ఒక్క పైసలు) మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-జిల్లా, ఆనందపురం మండలం మరియు వెల్లంకి గ్రామపంచాయితీ, వెల్లంకి గ్రామం, సర్వే నెం. 110/3 నందు 900 చ॥గ॥ లేదా 756 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం. ఆస్తికి హద్దులు: తూర్పు: సోమి ఎస్టేట్స్ అండ్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి, దక్షిణం: సొండి ఆరోగ్య రావు యొక్క భూమి, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: సోమి ఎస్టేట్స్ అండ్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.
తేది: 04-05-2022, స్థలం: విశాఖపట్నం సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఉద్యోగ అవకాశాలు వినియోగించుకోండి
### స్ఫూర్తి కార్యక్రమంలో ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి

గూడెంకొత్తవీధి నవంబర్ 22 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో మంగళవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ జీకేవీధి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ మేరకు జీకేవీధి మండలానికి సంబంధించిన మహిళా పోలీసులు, గ్రామ వాలంటీర్లతో మాట్లాడుతూ స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిఐ ఎస్ఎఫ్ తదితర ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌కు సంబంధించిన విషయాలు గురించి అవగాహన కల్పిస్తూ, అర్హులైన అభ్యర్థులు ఈ నవంబర్ 30వ తేదీ లోపు పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఈ ఉద్యోగాలకు 10వ తరగతి ఉత్తీర్ణులై వయసు 18 నుంచి 28 సంవ త్సరం లోపు వయసు కలిగిన వారు అర్హులని చెప్పడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులకు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా ఐటీడీఏ, పోలీస్ శాఖ సహకారంతో ఉచిత భోజన వసతి సౌక ర్యం ఉద్యోగ అర్హతకు సంబంధించిన ఉచిత శిక్షణ కల్పించబడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని ఉద్యోగానికి బాటలు వేస్తూ కుటుంబ స్థితిగతులను మార్చే ప్రయత్నం చేయాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో నిరుద్యోగులకు ఈ అవకాశం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, జీకేవీధి సబ్ ఇన్ స్పెక్టర్ అప్పలసూరి, సీలేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, మహిళా పోలీసులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మర్దగూడలో ఏకో టూరిజం : రాష్ట్ర అటవీశాఖ అధికారి మధుసూదనరావు వెల్లడి

అనంతగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త



పర్యాటక ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన అనంతగిరి మండలం మర్దగూడలో ఏకో టూరిజం ప్రాజెక్టుకు అనంతగిరి సెక్షన్ పరిధిలో ఫారెస్ట్ ల్యాండ్‌ను రాష్ట్ర అటవీశాఖ అధికారి మధుసూదనరావు మంగళవారం సిబ్బందితో కలసి పరిచిలించారు. ఆయన మాట్లాడుతూ మర్దగూడ ప్రదేశం పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు అనుకూలంగా ఐదు కోట్ల ఏభై లక్షలతో ఏకో టూరిజం ప్రాజెక్టు మంజూరు చేస్తున్నామన్నారు. ఆయన వెంట సీసీఎఫ్ రామోహనరావు విశాఖపట్నం డిఎఫ్ఓ అనంత శంకర్ పాడేరు డిఎఫ్ఓ వినోదకుమార్ అనంతగిరి దుర్గాప్రసాద్ ఫారెస్ట్ సీతారాం పాల్గొన్నారు.

## ఘనంగా జ్వాలా తోరణం

మాడుగుల నవంబర్ 22 ప్రభాతవార్త

కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ పరమశివుని మందిరం వద్ద సోమవారం రాత్రి జ్వాలా తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది సాయంత్రం ఆలయ అర్చకులు ప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపార్చన నిర్వహించి జ్వాలాతోరణం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ముందుగా పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్వాల తరపున విశిష్టతను తెలియజేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా కార్తీక మాసం నెలరోజులు ఆలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

## వ్యాసరచన పోటీల్లో చోడవరం విద్యార్థుల ప్రతిభ

చోడవరం నవంబర్ 2 ప్రభాతవార్త



సత్య సాయి బాబా 97వ జన్మదిన పురస్క రించుకొని ఈ యాడాది సెప్టెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వ హించారు. దానిలో భాగంగా అనకాపల్లి జిల్లాలో కూడా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చోడవరం విద్యార్థులు ప్రతిభ సాధించారు. జిల్లా స్థాయిలో చోడవరం హైస్కూల్ విద్యార్థిని వ్యాసులకు శ్రీలక్ష్మి ద్వితీయ స్థానం పొందగా, సమితి స్థాయిలో బి,అనిత ద్వితీయ స్థానం దక్కించుకుంది. అలాగే పాఠశాల స్థాయిలో ఎస్కే గుల్వాన్, జి షర్మిల, కే మోనిక, కే.కుసుమ తదితరులు ద్వితీయ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా బాలవికాస్ జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంతి, గోపాల్ చూడడం సమితి కన్వీనర్ త్రినాథ్‌తోపాటు రవికల ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు సత్యసాయి జన్మదిన వేడుకలు

మాడుగుల నవంబర్ 22 ప్రభాతవార్త

భగవాన్ సత్య సాయి బాబా 97వ జన్మదిన వేడుకలు బుధవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించనున్నారు. స్థానిక మోదమాంబ కాలనీలో గల సత్యసాయి మం దిరంలో తెల్లవారుజాము నుంచే వేడుకలు ప్రారంభిస్తున్నారు. అయితే ఈ నెల 19 నుంచి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే బుధవారం తర్వాత జాము నుంచే నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు సాయి సత్యవ్రతలు పారాయణం అన్నదాన కార్యక్రమం, అలాగే పల్లకి సేవ నామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు భక్తుల హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదాన్ని గైకొనాలని మాడుగుల సత్య సేవ సమితి కోరుతుందన్నారు.

## లక్ష్మీపురంలో చోరీ .. సుమారు నాలుగు లక్షల విలువైన ఆభరణాలు నగదు మాయం

చోడవరం నవంబర్ 22 ప్రభాతవార్త

సుమారు నాలుగు లక్షల ఆభరణాలు నగదు చోరీకి గురైన సంఘటన చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఇందు సంబంధించి చోడవరం సిఐ శ్రీనివాసరావు అందించిన వివరాలు ప్రకారం చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గోట్ల సూర్య నారాయణ ఇంట్లో చోరీ జరిగినట్టు మంగళవారం బాధిత కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన జరిపారు. వెనువెంటనే సిసిఎస్ టీము క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగి పరిశీలన జరిగాయి. ఈ చోరీ సంఘటనలో పావు తక్కువ ఆరు తులాల బంగారం, 75 తులాల వెండి, 20వేల నగదు చోరీకి గురైనట్టు గుర్తించారు. ఈ మేరకు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న నగలు నగదు చోరీ చేసినట్టు చెబుతున్నారు.

## 24 వరకు సర్వీసు ప్రొవైడర్ దరఖాస్తుల స్వీకరణ

పాడేరు, నవంబర్ 22, ప్రభాతవార్త

పెట్రోల్ బంకుల్లో సర్వీసు ప్రొవైడర్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 24వరకు పొడిగించడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాల కృష్ణ మంగళవారం తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 24వ తేదీ సాయంత్రం 5గం.లవరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.


## రెండు ఆటోలు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

పాడేరు, నవంబర్22, ప్రభాతవార్త

పాడేరు మత్స్యశాఖ కార్యాలయం వెనుక వంజంగికి వెళ్లే రహదారిలో ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొన్న ప్రమాద సంఘటనలో ఒక యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం పాడేరు సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ ఎదురుగా, వంజంగి రహదారిలో మత్స్య శాఖ కార్యాలయం వెనుక ఈ ఘటన చోటు చేసుకుంది. వంజంగి గ్రామానికి చెందిన కొమర బాలకృష్ణ ఆటో డ్రైవింగ్ చేస్తూ, ఎదురుగా వస్తున్న ఆటోను ప్రమాదపు శాత్తూ ఢీ కొన్నాడు. ఈ ఘటనలో బాలక్రిష్ణ తలకు తీవ్రగాయాలు కాగా క్షతగాత్రున్ని హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య పరీక్షలు అందించారు.

## మతమార్పిడిలను అరికడదాం

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త



సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాంబిల్లిలో ధర్మరక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూరిగాడ నూకరాజు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ధర్మం కోసం ఎన్నో త్యాగాలు చేసి ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. వారిలో కొందరు ప్రాణాలను సైతం బలిచ్చారని అలాంటి వారిలో ఒకరు లక్ష్మణానంద సరస్వతి స్వామి. ఈయన 25 సంవత్సరాల వయస్సులో తన భార్య ఇద్దరు పిల్లలను వదులుకొని ఆధ్యాత్మిక సాధన కోసం హిమాలయాలకు వెళ్లారని అక్కడ 12 సంవ త్సరాలు కఠోర తపస్సు చేసి అనంతరం ఋషికేష్ చేరుకొని శాస్త్ర ధ్యానం చేసి, వేదాంత కేసరి గా పేరుగాంచి 1965లో తిరిగి స్వస్థలానికి చేరుకున్న స్వామీ గో సంరక్షణ ఉద్యమంలో భాగస్వా ములు అయ్యారు. అనంతరం ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. ఈయనను ఎదుర్కొనలేక ఏకే 47 తుపాకులతో 15 మంది మత ఉగ్రవాదులు స్వామిని కాల్చి చంపారని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణ కోసం, ధర్మపరిరక్షణ కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన శ్రీ లక్ష్మణానంద సరస్వతి స్వామీ బలిదానాన్ని సంస్మరించుకుంటూ వారు అందిం చిన స్ఫూర్తితో ధర్మరక్షణ కోసం కలిసి నడవాలని, అదే విధంగా ధర్మాన్ని రక్షించుకోవాలని, గ్రామాలలో మతమార్పిడి జరగకుండా చూడటం, మతాలు మారినవారిని తిరిగి మనం ధర్మంలోకి తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సమరసత సేవ ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, వై.గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్గశిర మాసోత్సవాల పోస్టర్ విడుదల

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలో ధర్మవరంలో కొలువైయున్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో ప్రతి రోజూ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కొఠారు సాంబశివరావు అన్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ ఈ నెల 24 నుండి వచ్చే నెల 23 వరకు ఈ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో మొదటి శుక్రవారం పాలాభిషేకం పంచామృత అభిషేకాలు ఉంటాయని, 2వ శుక్రవారం శాకాంబరీ అలంకరణలో అమ్మవారిని అలంకరించి అదే రోజు అమ్మవారికి సారి ఊరే గింపు ఉంటుందన్నారు. మూడవ శుక్రవారం భారీ కుంకుమ పూజలు, నాల్గవ శుక్రవారం లక్ష పుష్పాల పూజ ఉంటుందని ఆలయంకి వచ్చే భక్తులు విధిగా మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొఠారు కొండబాబు, మడుగుల సత్య నారాయణ, కొఠారు గోవిందు, అలిమెల్ల రాజు, చిన్నాజీ గుజ్జం మురళి, కొసిరెడ్డి నాగు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని అడుగుపెట్టనివ్వననే స్థాయి మీది కాదు : టిడిపి మాజీ ఎమ్మెల్సీ పప్పల

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల కర్నూలులో జరిగిన సభలో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో చంద్రబాబు నాయుడుని అడుగుపెట్టనివనని అనడంపై టిడిపి సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకి లేదని ఏమైనా చేతనైతే ఈ మధ్య కాలంలో కొన్ని మండలాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన పార్టీ నాయకులే ఎమ్మెల్యేకి సహకరించకుండా చుక్కలు చూపించిన విషయాన్ని మరచిపోకుండా ముందు బొడ్డేడ ప్రసాద్‌ని ఎదుర్కొవాలన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం తనపై ఉన్న కేసులను, ఆస్తులను కాపాడుకోవడానికి అదే చంద్రబాబు నాయకత్వాన్ని అనుసరించిన విషయం మరచిపోవద్దని ఎద్దేవా చేశారు. అదే విధంగా టిటిడి బోర్డు మెంబర్‌గా పని చేసినందుకు రోజుకు 30 పాసులు వరకు ఉంటాయని, నెలకు సుమారు 900 పాసులు ఉంటాయని మరి అన్ని పాసులో ఉన్న ఎమ్మెల్యే దగ్గర కాకుండా కొంతమంది తన పార్టీ నాయకులు ఎమ్మెల్యేని అడగకుండా నా దగ్గరకి వచ్చి టిటిడి లెటర్లు పట్టుకుని వెళ్లారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్ల శివన్నారాయణ నానాజీ సెక్రటరీ రమణబాబు, రామ్ లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేసిన ప్రగడ నాగేశ్వరరావు

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త



గత 23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ నేవి నిర్వాసితులు చేస్తున్న శాంతియుత ఆందోళనలకు యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు తన వ్యక్తిగత సమస్యల దృష్ట్యా ఆందోళనా శిబిరానికి నేరుగా చేరుకోలేకపోవడం వలన మంగళవారం ఒక లేఖ ద్వారా తన సంపూర్ణ మద్దతుని తెలుపడమే కాకుండా నిర్వాసితుల భోజన ఖర్చులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లేఖ ద్వారా ఎన్ఏఓబి నిర్వాసితులకు న్యాయం చేయడం లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గతంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలం టూ తాను కూడా ధర్నాలో పాల్గొని, పాదయాత్ర చేశానని తెలియజేశారు. ప్రస్తుతం అనారోగ్య సమస్యల వలన నిర్వాసితుల ఆందోళనలలో నేరుగా పాల్గొన లేకపోతున్నానని నిర్వాసితుల సమ స్యలు తన సమస్యలుగా భావిస్తూ వారి భోజన ఖర్చులకు గాను రూ.50వేలు విరాళంగా అంద జేస్తున్నానని అన్నారు. త్వరలో కోలుకున్న తర్వాత ఆందోళనలలో నేరుగా పాల్గొంటానని తెలి యజేశారు. ఈ నగదు మొత్తాన్ని మండల పార్టీ అధ్యక్షుడు వి.దిన్‌బాబు చేతులమీదగా నిర్వా సిత పెద్దలకు అందజేశారు. నిర్వాసిత ఐక్యవేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు... పట్టించుకోని అధికారులు

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డు యలమంచిలి నుండి తురంగలపాలెం, రామారాయుడుపాలెం గ్రామాలకు వెళ్లే రహదారి దగ్గర గతంలో కురిసిన వర్షాలకు కల్వర్టు పూర్తిగా దెబ్బతినడంతో పాటుగా చాలా భాగం వరకు మరమత్తులకు గురైంది. గతంలో కురిసిన వర్షాలకు ఇదే కల్వర్టులో పడి ఒక వ్యక్తి మరణించిన సంఘటన పట్టణ ప్రజలకు తెలిసిందే. అయితే ఆ తర్వాత రోజులు స్థానికులు కల్వర్టుపై నుండి తాత్కాలికంగా గ్రామాలకు వెళ్ళడానికి ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం గానీ, మున్సిపాలిటీ అధికారులు గానీ, నాయకులు గానీ ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులు కొంత మొత్తంలో వ్యయంతో జెసిబి సహకారంతో మంగళవారం పనులను చేయించారు. ప్రధానంగా రామారాయుడుపాలెం, తురంగలపాలెం గ్రామాలకు నిత్యం వందలాది మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ కల్వర్టు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తాదో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో బెజవాడ శ్రీను, బెజవాడ నానాజీ, బెజవాడ చిరంజీవి, ఏసుదాసు, గొర్ల బాబురావు స్వచ్ఛందంగా ఈ రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి మానవత్వం చాటుకున్నారు.

## నేడు యలమంచిలి-అనకాపల్లి రైల్వే గేటు మూసివేత

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని యలమంచిలి-అనకాపల్లి వెళ్లే రహదారిలో ఉన్న రైల్వేగేట్‌ను బుధవారం మూసివేస్తున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎమ్మార్వో మున్సిపల్‌శాఖతో పాటు పోలీస్ అధికారులకు అందజేశారు. మరమ్మతుల కారణంగా నేడు రైల్వేగేట్ గేట్లు మూసివుంటుందని పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని వాహనదారులు బైపాస్ మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు. పట్టణంలో ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. నేడు కొనసాగే మరమ్మతులకు సహకరించాలని కోరారు.


## గిరి ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు: ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ నవంబర్ 22 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు అవుతున్నట్లు అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ తెలిపారు. మంగళవారం అరకలోయ పానీరంగని గ్రామంలో పెట్రోల్ బంకు, తుంబురుగూడ మండలం కిల్లో కూడాలో ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్న దొరతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రహదారులు, వంతెన నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరైనట్లు చెప్పారు. కాగా మజ్జివలస, బస్కి, బూసిపుట్టు, పెదకోడాపల్లి గ్రామాల్లో పీహెచ్‌సీలను నిర్మిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.510 కోట్ల వ్యయంతో 251 రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. గతవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను పిలిచి ప్రాంత అభివృద్ధికి ఇంకా ఏం చేయాలని అడిగారని చెప్పారు. ముంచంగిపుట్టు మండలం సృజన కోటలో రూ.4కోట్ల వ్యయంతో వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని చెప్పారు. రణజిల్లెడలో రూ.96లక్షలతో మిని రిజర్వాయర్ నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గిరిజన విద్యార్థులు విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్య కుసుమాలుగా ఎదగాలన్నారు. పాడేరులో రూ.500 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని చెప్పారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో 1030 ఆపరేషన్లు చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె.సుభద్ర, జిసిసి అధ్యక్షురాలు శోభ స్వాతిరాణి, ట్రైగర్ చైర్మన్ శతక బుల్లిబాబు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అరకు వ్యాలీ ఎంపీపీ ఆర్.ఉషారాణి, డుంబ్రిగుడ ఎంపీపీ ఈశ్వరి, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ కొండలరావు, ఈ ఈ కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను సందర్శించిన చైర్మన్ ప్రసన్నకుమార్

యలమంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త



డిసెంబర్ నెలాఖరులోగా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్ జెన్నా ప్రసన్న కుమార్ చెప్పారు. సోమవారం ఆయన యలమంచిలి పట్టణంలో టిడ్కో నివాసాలను సందర్శించారు. పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణిని, మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, టిడ్కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ యలమంచిలిలో టిడ్కో పథకంలో 432 టిడ్కో ఇళ్లు నిర్మాణాలలో ఉన్నాయని, 97శాతం వరకు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. అనంతరం మంచినీటి సదుపాయాలు గురించి మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. ఆయా దశల్లో ఉన్న నివాసాలను అంతర్గత నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులకు అందించే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో లబ్దిదారులకు అందించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని అధికారులకు సూచించారు. టిడ్కో లబ్దిదారులను బ్యాంకర్లతో అనుసంధానం చేసే ప్రక్రియను ఎంత వరకు వచ్చిందో కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ.11,54,40,000 బ్యాంకర్ల నుంచి మంజూరు కావాల్సి ఉండగా రూ.7,85,44,000 కోట్లు వరకు మంజూరైందని అధికారులు చెప్పారు. కొంతమంది పూర్తి నగదు కట్టెయ్యగా మిగతా నిధులు కూడా త్వరలోనే విడుదలయ్యేలా బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని ఛైర్మన్ ప్రసన్నకుమార్ కోరారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై చర్చించి త్వరగా లోన్లు మంజూరయ్యేలా ఆదేశాలు ఇస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ పి.రమాకుమారి, మున్సిపల్ డిఈ వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు సత్తిబాబు మున్సిపల్, టిడ్కో అధికారులు, ఉన్నారు.

## గురుభక్తిని చాటుకొన్న యువసర్పంచ్

ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త

ముంచంగిపుట్ మండలం జర్జుల పంచాయితీలోని అమ్లాగూడ గ్రామానికి బోరెవెల్ మంజూరు అయ్యింది. పంచాయితీ సర్పంచ్ పాంగి పద్మారావు ఎప్పుడు నాయకులే ప్రతీ చోట ప్రారంభోత్సవాలు చేస్తుంటారని కానీ ఈ సారి వినూత్న రీతిలో నా తొలి గురువుతో ఈ కార్యక్రమం చేస్తే బాగుంటుందని తలచి, పెనుమాల రాధాకృష్ణ ఎల్ఈఎఫ్ హెడ్ మాస్టర్ ద్వారా సోమవారం రాత్రి అమ్లాగూడలో రిగ్గుతో బోర్‌వెల్‌ను ప్రారంభింప చేయించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ పాంగి పద్మారావు, కరీముకిపుట్ స్కూల్ కమిటీ చైర్మన్ ముక్కి ప్రసాద్, జడ్పీ చైర్ పర్సన్ పీఏ ప్రసాద్ ఎస్ఎంఐ టెక్నికల్ అసిస్టెంట్ తాంగుల గణపతి, గ్రామవార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సిఐటి మండల మహాసభలు

ముంచంగిపుట్టు, నవంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల కళ్యాణ మండపం వద్ద సిఐటి మండలం మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో 18 వర్గాల కార్మికులు హాజరుకానుండగా 13 వర్గాల కార్మికులు పాల్గొన్నారు. మండల మహాసభలు అనంతరం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు మండల అధ్యక్షులుగా సీసా విజయ, మండల కార్యదర్శిగా కుర్ర శంకర్రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ కార్మికులకు 26 వేల పెంచేందుకు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు కృషి చేస్తాన న్నారు. మండలంలో గల కార్వేల కష్టాల కొరకు కంకణం కట్టి పనిచేస్తానని, కార్మికులు కార్మి కుల పక్షాన పోరాట ఉద్యమాలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వివిధ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం

పద్మనాభం నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అత్యంత ప్రఖ్యాతిగాంచిన శ్రీ అనంతపద్మనాభ స్వామి దీపోత్సవానికి అనంత పద్మనాభం గిరిక్షేత్రం అంగరంగ వైభవంగా తయారైంది. 3 లక్షలకు పైగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఉన్నామని శ్రీ వరాహలక్ష్మి అనంత పద్మనాభ స్వామి క్షేత్రాల సమన్వయంలో ఏర్పాట్లు జరిగాయి. గిరిపైన శ్రీమహావిష్ణువు తొలిపావంచ వద్ద పరమశివుడు ఒకే చోట కొలువైన క్షేత్రం పద్మనాభమని గిరిపై అనంత నిరూపంలో కొండ క్రింది భాగాన తొలి పావంచ వద్ద నారాయణేశ్వర స్వామిగా భక్తులచే పూజలు అందుకుంటున్నాడని కార్తీక మాసంలో దీపారాధన చేస్తే పుణ్యఫలం ప్రసిద్ధిస్తుందని నానుడి. అందుచే దీపోత్సవం నాడు భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ రోజు మూడు గంటల ప్రాంతంలో కొండ దిగువన కుంతీ మాధవ స్వామి ఆలయం నుండి స్వామివారి ఉత్సవమూర్తులను మేళ తాళాలు మంగళ వాయిద్యాలు ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలతో స్వామి వారిని ఊరేగిస్తూ తొలిపావంచ వద్దకు తీసుకువస్తారు. ప్రత్యేక మండపంలో ఈ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేస్తారు. సూర్యాస్తమయం కాగానే కొండపైనున్న అనంతరం ఆలయంలో అర్చకులు జే గంట మోగించి అనంతుని గిరిపైనుండి క్రింద వరకు ఉన్న 1280 మెట్లకు ఇరువైపులా సిద్ధం చేసిన దీపాలను భక్తులు వెలిగించి గోవింద నామస్మరణ చేస్తారు. వెనువెంటనే బాణాసంచా కార్యక్రమంతో దీపాల వెలుగులో అనంతుని గిరి సూర్యుని వలె దేదీప్యమానంగా వెలుగుతుంది. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చే భక్తులకు ఏపీఎస్‌ఆర్టీసీ వారు విజయనగరం సింహాచలం విశాఖపట్నం శ్రీకాకుళం అనకాపల్లి ఉభయగోదావరి జిల్లాల నుండి ప్రత్యేక బస్సులను వేశారు. భక్తుల సౌకర్యార్థం టూవీలర్లు కార్ల మీద వచ్చే వాళ్ళకి ప్రత్యేక పార్కింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశారు. త్రాగునీరు వైద్య సదుపాయం ట్రాఫిక్ సమస్యలు పరిష్కారంలో అధికారులు పోలీస్ కంట్రోల్ రూము మైక్ అనౌన్సులు భక్తులకు అందుబాటులో ఉంచారు. ఇటువంటి సదుపాయాలను భక్తులు వినియోగించుకోవాలని అధికార యంత్రాంగం కోరుకుంటున్నామని తెలిపారు.

## వైఎస్సార్సీపి టీ షర్టులతో యువకులు గడపగడప కార్యక్రమం

ఆనందపురం, నవంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని సొంట్యాం పంచాయితీ నేల కుండీల వైఎస్సార్ కాలనీ, మిందివాని పాలెం, గుమ్మడివానిపాలెం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నీలకుండీలు వైఎస్సార్ కాలనీ యువకులు వైఎస్సార్ సిపి టీషర్టు ధరించి వినూత్న కార్య క్రమం చేపట్టారు. వైఎస్సార్ సిపి విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు రౌతు శ్రీను ఆర్థిక సాయంతో సమకూర్చిన 100 టీషర్టులను యువకుల ధరించి వైఎస్సార్సీపి అమలు చేసిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి తెలియ జేశారు. ఈ మేరకు శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు రౌతు శ్రీను, యువకులను అభినందించి ప్రోత్సహించారు.

## దీర్ఘకాలిక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి..!
### - తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి

భీమునిపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల ని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం జీవిఎం సీ ఎదురుగా ఉన్న గాంధీ పార్క్ వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు సంఘీభావం తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు విద్యావ్యవస్థ రాష్ట్రంలో కుదేలయిందని అన్నారు. పాఠశాలల విలీనంతో అనేకమంది విద్యార్థులు బడులకు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర సర్కార్ పూర్తిగా కుదేలయిందని గాడు చిన్ని కుమారి లక్ష్మి అన్నారు.

## భవన నిర్మాణాల పరిశీలన
### సకాలంలో పూర్తిచేయండి : జెడ్పీ సీఇవో శ్రీరామమూర్తి

నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చెత్త సంపద కేంద్రాలు, సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలను జిల్లా పరిషత్ సీఇవో శ్రీరామమూర్తి మంగళవారం పరిశీలించారు. మండల పరిషత్‌ను పరిశీలించడానికి వచ్చిన ఆయన మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో ఉన్న సచివాలయ భవన నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాలకు పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రం ద్వారా తయారయ్యే ఎరువులు ఏ విధంగా ఉపయోగపడతాయో అనేది రైతులకు తెలియజేయాలన్నారు. చెత్త నుంచి సంపదను తయారు చేసే వివరాలను కార్యదర్శి మజ్జి శ్రీను సిఇవోకు వివరించడంతో కేంద్ర నిర్వహణ చూసిన ఆయన సంతోషం వ్యక్తం చేశారు.అ నంతరం రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ భవన నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయనతోపాటు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## విజేతలకు అభినందనలు

నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన నక్కపల్లి కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ శివయ్య అభినందించారు. గ్రంథాలయాధికారి గోవిందరావు ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యధికంగా డిగ్రీ కళాశాల విద్యార్థులే విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపాల్ శివయ్యతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు నాగేశ్వరరావు ఉన్నారు.

## రోగులకు, గర్భిణులకు పండ్ల పంపిణీ

నక్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



నక్కపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకలు ఘనంగా సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళ వారం స్థానిక 50 పడకల ఆసుపత్రిలో రోగులను, గర్భిణులను పలకరించి వారికి పండ్లు, పాలు, రొట్టెలు పంచి పెట్టారు. ప్రార్థించే చేతుల కన్నా సహాయం చేసే మనస్సు గొప్పదని బాబా చెప్పిన మాటలు చెబుతూ రోగులకు సేవ చేశారు. భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్ (కన్వీనర్), కొత్తా భగవాన్, విశ్రాంతి ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, కిరణ్, పాలానాటి నానాజీ, త్రినాథ్, నవరనూకరాజు శర్మ, ముద్దా త్రినాథరావులు ఉన్నారు.

# కూన రవికుమార్ అవినీతి బట్టబయలు!



**ఆమదాలవలస, నవంబర్ 22 ప్రభాతవార్త :** వందలాది మంది ప్రజల సాక్షిగా ఆమదాలవలస నడిబొడ్డున కూన రవి కుమార్ భూకబ్జాలు, ఇసుక దందాలు అవినీతి బట్టబయలైంది. సోమవారం చింతాడ రవికుమార్ ఆహ్వానించిన బహి రంగ చర్చకు కూన రవికుమార్‌గానీ, ఆయన అనుచరులు గాని ఎవరూ వేదిక ప్రదేశానికి కానరాలేదు. అయితే ప్రజలు, పత్రికా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా సాక్షిగా కూన రవికుమార్ తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన భూకబ్జాలు, ఇసుక దందాలు ఆధారాలతో సహా చింతాడ రవికుమార్ నిరూపించారు. విశాఖపట్నం సిటీ మధ్యలో గల కప్పరాడు రెవెన్యూ సర్వే నెంబరు 9/5లో అక్రమంగా 200 కోట్లు విలువల గల 2.5 ఎకరాల కొండను త్రవ్వి కూన రవికుమార్ ఆక్రమించాడని,అలాగే సరుబుజ్జిలి మండలం, వెన్నెలవలస గ్రామంలో గల 102 ఎకరాల ప్రభుత్వ భూమిలో 50 ఎకరాల భూమిని కూన రవికుమార్ పేరు మీద, మరో 50 ఎకరాలు తన భార్య ప్రమీల పేరు మీద ధరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఆమదాలవలస పోలీస్ స్టేషన్ పక్కన గల 20 కోట్ల విలువైన స్థలాన్ని తెలుగుదేశం పార్టీ ఆఫీసు పేరుతో కాజేయాలని ప్రయత్నించినా తాలుక పత్రాలను సాక్ష్యాధారాలతో చింతాడ రవికుమార్ బయట పెట్టారు. ఆమదాలవలసలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్ద ఏర్పాటు చేసిన చర్చా వేదికలో దాదాపు 250 మంది వైసిపి కార్యకర్తలు, నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సాయంత్రం 6 గంటల వరకు వేదిక వద్ద ఎదురు చూసి జైజగన్, జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు గూర్చి చర్చించి, ఎవరైనా జగ నన్నపై పరుష పదజాలంతో విమర్శిస్తే వాళ్లు ఎంతటి వారైనా గ్రామాల్లో తిరగనివ్వబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిగురుపల్లి రవికుమార్, ముద్దాడ ఈశ్వరరావు, బత్తుల లక్ష్మణరావు, దవల శ్యామ్, దానేటి రామ్మోహన్‌రావు, గురుగుబెల్లి తేజేశ్వరరావు, దూబ సురేష్‌కుమార్, కెప్టెన్ రామారావు, గురుగుబెల్లి తులసీరావు, బొడ్డేపల్లి నర్సింగరావు, సైరిగాపు శ్రీనివాసరావు, గురుగుబెల్లి జగన్నాధం పాల్గొన్నారు.

# 254 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



**సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త :** జాతీయ అంధత్వ మరియు దృష్టి లోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గొదలంలో 38 మంది విద్యార్థులకుకంటి పరీక్షలు నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.అవని తెలిపారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 20 మందిని గుర్తించి ఉచిత కళ్లద్దాలకు సిఫార్సు చేశారు. ముగ్గురు విద్యా ర్థులను టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు టి.శ్రీని వాసరావు, ప్రధానోపాధ్యాయులు పి.కళావతి, ఎం.ఎల్‌హెచ్‌పి దారపు హేమలత, ఆశా కార్య కర్తలు, ఎస్.రాజేశ్వరి, ఎస్.పార్వతి, ఎం.కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -వైస్ ఎంపీపీ లోతుగెడ్డ



**కొత్తూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :** సమగ్ర భూసర్వే కార్యక్రమానికై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం జిల్లాలోని నరసన్నపేటకు విచ్చేస్తున్న సందర్భంగా కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు నియోజకవర్గంలోని తన అనుచర వర్గాన్ని సమాయత్తం చేసి బయలు దేరనున్నట్లు లోతుగెడ్డ వర్గీయులు మంగళవారం స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, రైతులకు ప్రజానీకానికి లోతుగెడ్డ పిలుపునిచ్చారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో రేగేటి కన్నయ్యస్వామి, కొయిలాపు సంజీవరావు, లోతుగెడ్డ ఇందిరారామ్, సొంట్యాన జనార్ధన, అగతముడి నాగేశ్వరరావు, పడాల వెంకట కృష్ణ, దారపు రామకృష్ణ, చల్ల ధర్మారావు, కలమట తిరుపతిరావు, శమ్మాన ఉదయ్‌కుమార్, సవర రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మళ్లీ జగన్మోహన్‌రెడ్డే సీఎం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**హిరమండలం, నవంబర్ 22 ప్రభాతవార్త :**

మళ్లీ మళ్లీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని పాతపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు నిచ్చారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హిర మండలం2 గ్రామ సచివాలయం పరిధిలో గల దేవరశెట్టివీధి, గిరిజాలవీధి, అంధవరపువీధిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి 268 ఇళ్లకు తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ల సంక్షేమ పాలనలో లబ్ధిదారులకు చేకూరిన లబ్ధిని వివరిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి అందరి యోగక్షేమాలు అడిగి పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరిచారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అద్యక్షులు అందవరం వెంకట్ సురేష్, సర్పంచ్ దేవుడల సుందరమ్మ, పోలయ్య, ఎంపిడిఓ బి.శైలజ, తహాశీల్దార్ బి.మురళిమోహన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, ఎంపిటిసిలు బెవర గంగాధర్, మండల కోఆప్షన్ మెంబర్ విష్ణుప్రసాద్ పండా, తట్ల శంకర రావు, వార్డు మెంబర్ టి.మాధవరెడ్డి, నక్క ఆనంద్, గొర్లె తిరుపతిరావు, జి.సురేష్, వంజరాపు చిరంజీవి, వి.చిన్నారావు, అల్లు శంకరరావు, పంచాయతీ ఈఓ ఎ.నర్సింగరావు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30న అంతర పాఠశాలల క్రీడాపోటీలు



**బూర్జ, నవంబర్ 22 ప్రభాతవార్త :** బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 30వ తేదీన అంతర పాఠశాలల (గ్రిగ్స్) క్రీడా పోటీలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని ఎంఇఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం బూర్జ హైస్కూల్‌లో పిఈటీలతో సమావేశం నిర్వహించారు. 30న వాలీబాల్, కబడీ, ఖోఖో వంటి ఆటల పోటీలు సీనియర్, జూనియర్ బాలబాలికలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎం ధర్మాన కృష్ణవేణి, స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ, పి.గణపతి, మన్మధ, ఈది అప్పన్న, రమణారావు, సునీత, బుజ్జమ్మ, ఎంఆర్‌పి గేదెల శ్రీరాములునాయుడు ఉన్నారు.

# హౌసింగ్ ఏఈగా కనకయ్య

**సంతకవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త :**

మండల గృహ నిర్మాణశాఖ ఏఈగా కనకయ్యను నియమించినట్లు ఎంపిడిఓ రఘు నాధాచారి తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న కనకయ్యను పదోన్నతి మేరకు ఇక్కడే ఏఈగా నియమించినట్లు ఆయన తెలిపారు. ప్రతి వినియోగ దారుడికి అందుబాటులో ఉంటానని ఏఈ కనకయ్య తెలిపారు.

# సభా ప్రాంగణాన్ని సందర్శించిన మంత్రి అప్పలరాజు



**పలాస, నవంబర్ 22 ప్రభాతవార్త :** బుధవారం శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట నియోజవర్గంలో ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో జరగబోయే బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొననున్నారు. మంగళవారం సభాప్రాంగణాన్ని రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లా ఎస్‌పి రాధిక, జేసీ నవీన్,ఆర్‌డిఓ, డిఆర్‌డిఎ పీడి ఆర్వియం పిఓ, జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, వైస్ జెడ్పీచైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, కోఆప్షన్ గౌరి త్యాడీ మరియు వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలమైన భవనాలపై దృష్టి పెట్టాలి



**వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త :** శిధిలమైన పాఠశాలల భవనాలపై దృష్టి పెట్టాలని జనసేన నియోజకవర్గం బాధ్యులు గర్భాన సత్తిబాబు ఆరోపించారు. మంగళవారం జనసేన పల్లెబాట పర్యట నలో భాగంగా మండలం పాపంపేట గ్రామ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి నివ్వెరపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాలలు అభివృద్ధిచేస్తున్నామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తుందే తప్ప ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో శిధిలమైన పాఠశాల అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రమాదం ఉన్నప్పటికీ నిర్వహణ కొనసాగిస్తున్నారని ఏదైనా ప్రమా దం జరిగితే దీనికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సొంత పంచాయతీలోనే ఇలా ఉందంటే నియోజకవర్గంలో ఇంకెంత ఘోరంగా ఉంటాయో వేరేగా చెప్పనవసరం లేదని ఆయన అన్నారు. తక్షణమే కొత్త భవనాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈయనతోపాటు కూరంగి నాగేశ్వరరావు, సతివాడ వెంకటరమణ, జల్లు సోంబాబు, స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణార్థం మహారుద్రాభిషేకం



**రేగిడి, నవంబర్ 22 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా గార మండలం బైరి గ్రామంలో గల శ్రీరామానందమయి దివ్య క్షేత్రంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామా నికి చెందిన సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు శ్రీవిద్యోపాసకులు అంపోలు ఉమారుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దార్లపూడి బుజ్జిబాబుశర్మ సమక్షంలో ఆలయ ధర్మకర్త రాజేశ్వరరావు పర్యవేక్షణలో లోక కళ్యాణార్థం శ్రీసుబ్రహ్మణ్య పాశుపత సంపుటిత పాశుపత మహా రుద్రాభిషేకం కార్యక్రమం 108 మంది రుత్వికులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా తెల్లవారుజాము నుంచి 108 మంది రుత్వికులు సుబ్రహ్మణ్య పాశుపతం, రుద్రపారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంపోలు రుద్రకోటేశ్వరశర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్తీకమాసం మాస శివరాత్రి కృషాంగారక చతుర్ధశి కావడంతో లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా ఈ విధమైన కార్యక్రమాలు లోకకళ్యాణార్థం కార్తీకమాసం సమయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది దంపతులు అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 108 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనాధలకు దుప్పట్లు ఆహారపొట్లాలు పంపిణీ



**కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలం విశ్వనాధపురం పంచాయతీ ఆనందపురం గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు నేతింటి సింహా చలం తన తల్లిదండ్రులు దివంగత అప్ప య్య, నారాయణమ్మల జ్ఞాపకార్థం మంగళ వారం పలువురు అనాధలకు దుప్పట్లు, ఆహార పొట్లాలు అందజేశారు. జిల్లాలోని చిలకపాలెం నుంచి నందిగాం వరకు జాతీయ రహదారిపై ఉన్న అనాధులు సుమారు వంద మందికి పైగా దుప్పట్లు ఆహార పొట్లాలు నగదును పంపిణీ చేశారు. ఈ పంపిణీ పట్ల టెక్కలి నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు సింహాచలంకు అభినందించారు.

# అర్హులందరికీ సక్రమంగా ఫింఛను పంపిణీ



**పాలకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని అర్హులందరికి సక్ర మంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు ఎంపిడిఒ దొంక త్రినాధులు స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోలని ఎం.సింగుపురం, మల్లివీడు బియ్యాల వలస, బడ్డుమాసంగి, జంపరకోట గ్రామా లను సందర్శించి పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుండి 5వ తేదీలోగా పంపిణీ చేస్తున్నదీ లేనిది, సంబంధిత సచివాలయాల ద్వారా పింఛను పంపిణీ ఎవరు చేస్తున్నారు. వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛను దార్లకు ఎంత పంపిణీ చేస్తున్నదీ స్వయంగా లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి విమర్శలకు తావులేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు.

# వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఆహ్వానం

**సోంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :**

సోంపేట మండలంలో పలు పంచాయతీలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మాకన్నపురంలో 3, బారువ 2, బిఆర్‌సిపురం 2, కొర్లాం 2, పొత్రఖండ 2, మామిడిపల్లి, పలాసపురం, సోంపేట ఒక్కో వాలంటీర్‌పోస్టు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు 23వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతాయని ఎంపిడిఓ తెలిపారు.

# జగన్‌పాలనతో రాష్ట్రానికి ఇదేం ఖర్మ?



**ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ పట్టిందని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొ న్నారు. కౌన్సిలర్ పత్రి తవిటయ్య, బి.కృష్ణయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవరెడ్డి, గిలాని, లోహిదాసు, పరశురాం, సారధి, తదితరులు తనతో పాల్గొన్నారని చెప్పారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

బుధవారం, 23 నవంబర్ 2022

# శివ శివ మహాదేవ...!



**జలుమూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :** వంశధార నది ఒడ్డున ఉన్న పుణ్య తీర్థం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖ లింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణతో శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో మారుమ్రోగింది. భక్తులకు ఇబ్బంది లేకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదం, త్రాగునీటి పొట్లాలు అందించారు. కాని భక్తులు అసంతృప్తితో దైవదర్శనం చేసి తిరిగి వెళ్లేటప్పుడు పోలీసు యంత్రాంగం తక్కువ మంది కావడం వలన ఎస్సై నరసన్నపేట సిఎం బందోబస్తుకు వెళ్లడం వలన ఇక్కడ పర్యవేక్షణ లేకపోవడంతో భక్తులు తోపులాటకు గురయ్యారని పలువురు అంటున్నారు. ఇఓ ప్రభాకర రావు కూడా శ్రీముఖలింగేశ్వర ద్వారం వద్ద పోలీసు డ్యూటీ నిర్వహించారు. అయినా ఫలితం లేకపోయిందని పలువురు అన్నారు. ఇతర రాష్ట్రాలు నుంచి భక్తులు క్యూలో గంటలు వ్యవధి నిలబడి దైవదర్శనం చేశారు. ఆలయ పాలక మండలి సభ్యులు ఎవ్వరు కూడా సన్నిధిలో లేకపోవడం ఇది ఒక విశేషంగా చెప్పవచ్చు అని అంటున్నారు.

# అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన కలమట




**మెళియాపుట్టి, నవంబర్ 22 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం మెళియా పుట్టి మండలం ఎగువ బందపల్లిలో గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు కాలిపోయిన అగ్ని ప్రమాద బాధితులను పాతపట్నం నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పరామర్శించారు. అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ సహాయం కింద బియ్యం, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు, వంట పాత్రలు పంపిణీ చేశారు. అగ్నిలో కాలిపోయిన పరిస్థితిని చూసి ప్రభుత్వం తరపున రావల్సిన పరిహారాన్ని అందించేందుకు జిల్లా కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లనున్నామన్నారు. ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు మాజీ వైస్ ఎంపిపి బైరిసింగి దినకరరావు, భాస్కర్‌గౌడ్, వసంతరావు, శ్రీధర్, గణపతి, రుక్మాంగధరావు, షన్ముఖలతో పాటుపలువురు నాయకులు ఉన్నారు.

# శామ్యూల్ ఆనంద్ కమిషన్ వెంటనే రద్దు చేయాలి



**పాతపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గంలో గిరిజ నులు కదం తొక్కారు. సుమారు 3వేల మంది గిరిజనులు ఆదివాసి సంఘాల ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో శామ్యూల్ ఆనంద్ కమిషన్ రద్దు చేయాలంటూ నిర సన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కూడా శామ్యూల్ ఆనంద్ కుమార్ కమిషన్ వెంటనే రద్దు చేయాలనికోరుతూ ఆదివాసీ సంఘాల ఐక్యపోరాట సమితి నాయకులు వినతిపత్రం సమర్పించారు. అక్కడ నుంచి ర్యాలీ కొనసాగుతుండగా స్థానిక అంతరాభ జంక్షన్ వద్ద విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎదురయ్యారు. ఆయనకు కూడా వినతిపత్రాన్ని ఆదివాసీ సంఘాల ఐక్యపోరాట సమితి ప్రధాన కార్యదర్శి గురాడి అప్పన్న, రాష్ట్ర ఉపా ధ్యక్షులు వాబ యోగి, దొర పార్వతీశంలు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. జీఓ నెంబర్ 52ను రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి తెలపాలని, పార్లమెంట్‌లో కూడా దీనిపై ప్రశ్నించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం 1965లో నియమించిన బిఎన్.లోకూర్ కమిటీ మరియు టిసిఆర్‌టిఐ కమిటీ ఆంధ్రప్రదేశ్ వారు నిర్దేశించిన ప్రకారం ఆదివాసి తెగలకు ప్రత్యేకమైన, విలక్షణమైన ఈ లక్షణాలు ఉండాలని అన్నారు. ఆదిమజాతి లక్షణాలు కలిగియుండాలి. భౌగోళికంగా వేరుగా జీవించడం, సాంస్కృతి, సాంప్రదాయాలు మిగతా వారితో వ్యత్యాసం, వెనుకబాటుతనం, భయం మరియు బిడియం కలిగి ఉండడం అని అన్నారు. పైన పేర్కొన్న లక్షణాలు లేని బోయ, వాల్మీకి, నకిలి బెంతు ఒరియా కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అధ్యయనం కొరకు శామ్యూల్ ఆనందకుమార్ (ఏకసభ్య కమి షన్)ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏడుగురు శాసన సభ్యులు, ఒక పార్లమెంట్ సభ్యులను గెలిపించిన ఆదివాసులకు ఈ విధమైన ప్రభుత్వ ఉత్తర్వులు తెచ్చి నష్టపర్చడం సహేతుకం కాదని భావిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ఆదివాసులకు న్యాయం చేయాలని కోరారు. ఆదివాసుల అభిప్రాయానికి విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ ర్యాలీలో సుమారు 3వేల మంది గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, గిరిజన యువత పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా భూహక్కు పత్రాలు పంపిణీ



**నరసన్నపేట/జలుమూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :** మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ విలేకరుల సమావేశం నరసన్నపేట వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సీఎం జగన్ చేతుల మీదుగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం హక్కు పత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. సర్వే పూర్తి చేసి వందేళ్ల చరిత్ర తిరగరాసిన ఘనత సిఎం జగన్ దక్కించుకుంటారన్నారు. చిన్న చిన్న కమతాలు ఉన్న రైతులే 80 శాతం మంది ఉన్నారని వాళ్లకి రీసర్వేతో ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 384 గ్రామాల్లో రికార్డుస్థాయిలో సర్వే పూర్తయ్యిందని, ఉత్తరాంధ్రపై ప్రేమతోనే ఇక్కడ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. గొప్ప దార్శనికుడు జగనన్నను అంతా ఆశీర్వదించాలని, పెద్దఎత్తున సభకు హాజరై ప్రజల దీవెనలు అందించాలని పిలుపునిచ్చారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ళ లోపు వయస్సు – స్థానికంగా నివాసం ఇంటర్ లేదా – డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
రాజాం, సీతంపేట, పొందూరు, వంగర, సారవకోట, శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, విజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281

# 'ధమాకా' నుంచి డుడు.. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని టివి విశ్వప్రసాద్ భారీగా నిర్మి స్తున్నారు. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. తాజాగా ఈ చిత్రం నుంచి డుడు సాంగ్‌ను నవంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు.. ఈసందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ప్రసన్నకుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# '18 పేజిస్' నుంచి 'నన్నయ్య రాసిన' లిరికల్ వీడియో...



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటిం గ్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజిస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచాలను పెంచేసింది.. ఇటీ వలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండి యా హిట్ అందుకున్నారు. నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ . ఈచిత్రం తర్వాత మళ్లీ ఇదే జంట ఈచిత్రంలో నటిస్తోంది.. ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ మంగళవారం విడుదల చేశారు. ఏ కన్నుకు ఏ స్వప్నమో నే రెప్పలైనా తెలిపేనా..అంటూ సాగి ఆకట్టుకుం టోంది.. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. కచ్చితంగా ఈపాట మెలోడీ హిట్ అవుతుంది.. పల్నాటి సూరప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా 'దహిణి-మంత్రగత్తె'

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ రాకేష్ టచ్ రివర్ తెరకెక్కించిన మరో విలక్షణ చిత్రం 'దహిణి- మంత్రగత్తె'.. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ వేదికలపై ఈసినిమా అద్భుతమైన స్పందనను , అవార్డులను రాబట్టుకుంటోంది.. తాజాగా రాజేష్ టచ్ రివర్ కీర్తి కిరీటంలో మరో వజ్రం వచ్చేసింది.. ఆస్ట్రేలియాలో జరిగిన టైటాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌మగా దహిణి-ది విచ్ అవార్డును దక్కించుకుంది.. ఈ అవార్డును సోమవారం సిడ్నీలోని ప్యాలెస్ చౌవెల్ సినిమాలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది.. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ వేడుకల్లో బెస్ట్ ఫీచర్‌ఫిల్మ్‌గా నామినేట్ అయ్యింది.. దహిణి- మంత్రగత్తె మూవీ సోషల్ థ్రిల్లర్.




భారతదేశం 17 రాష్ట్రాల అన్వేషణలో ఉన్న మంత్రగత్తె కథే ఈ సినిమా .ఇదొక క్రూరమైన వాస్తవికత. అంతర్జాతీయంగా పలు ప్రశంసలను అందకుంటునన దర్శకుడు రాజేష్ టచ్ రివర్ మంత్రగత్తె అన్వేష అనే విలక్షణమైన కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించారు.. దీంతో ఇండియా సహా పలు దేశాలను పీడిస్తున్న మానవ హక్కులకు సంబంధించిన ఆందోళనను ప్రస్తావించారు. లింగ బేధమైన హింసకు సంబంధించిన రూపాల్లో మంత్రగత్తె అన్వేషణ అనేది ఒకటి.. ఈసినిమాతో అసలు ఎవరూ బహిరంగంగా మాట్లాడని విషయాలను స్క్రీన్‌పై చూపించే ప్రయత్నంచేశారు. సినిమాను పూర్తిగా ఒరిస్సాలో మంత్రగత్తెల అన్వేషణ ఎక్కువగా ఉండే మయూర్ భంజ్ జిల్లాలోచిత్రీకరించారు. తన్నిష్ఠ చటర్జీ ఇందులో ప్రధానపాత్రలో నటించారు. జెడి చక్రవర్తి ఇప్పటి వరకు ఎపుడూచేయని ఓ వైవిధ్యమైన పాత్రనుపోషించటం విశేషం.. ఇంకా ఆషికీ హుస్సేన్, బద్రూల్ ఇస్లామ్, అంగనా రాయన, రిజ్జు బజాజ్, జగన్నాథ్ సేత్, శ్రుతీ జయన్, దిలీఆప్ దాస్ వంటి వెర్సటైల్ ఆర్టిస్టులు సైతం ఇందులో కీలకపాత్రల్లో నటించి మెప్పించారు. ఒరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై పద్మశ్రీ అవార్డుగ్రహీత, మానవతా నాయకురాలు సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణ్‌తోకలిసి ఈచిత్రాన్ని నిర్మించారు.

# 'గాలోడు' సక్సెస్‌ను ముందే ఊహించా: రాజశేఖరరెడ్డి

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన పక్కా మాస్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించిది. ఈచిత్రానికి రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వంవహించారు. ఈచిత్రం ఈనెల 18న థియేటర్లలో విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు రాజశేఖరరెడ్డి మీడియాతో మాట్లాడారు.. గాలోడు మంచి కమర్షియల్ కంటెంట్ కావటం తో ఈ విజయాన్నిముందే నేను ఊహించానని అన్నారు. తాను ఇది వరకు కమర్షియల్ డైరెక్టర్ల వద్ద పని చేశానని, తాను చేసిన చిత్రాలన్నీ కూడ దాదాపుగా హిట్ అయ్యాయన్నారు. అందుకే ఈసినిమా మీద ముందు నుంచి నమ్మకంగానే ఉన్నానన్నారు. తాను ముందు డైలాగ్ రైటర్‌గా పనిచేశానని, కాబట్టి కథలో ఎక్కడైనా స్లోగా అన్పిస్తే డైలాగ్స్ తో మ్యానేజ్ చేశానని, అది చాలా ప్లస్ అయ్యిం దన్నారు. నేను ఎక్కువగా ఘోస్ట్ రైటర్‌గానే పనిచేశానన్నారు.. కానీ ఎప్పటికైనా సక్సెస్ అవు తాను అనే నమ్మకంతోనే ఉన్నానన్నారు. తన వద్ద బౌండ్ స్క్రిప్టులున్నాయని, అవి సుధీర్‌గారికి సూట్ అవుతాయి కాబట్టే ఆయనతో సినిమాలు చేశానన్నారు.ఇపుడు గజ్జల గుర్రం అనేది



కథగానే ఉందని, అందుకే కాస్త లేట్ అవుతుందన్నారు. ఎంత కొత్తదనంతో సినిమాలు వస్తున్నా కూడ అందులో ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాల్సిందే అన్నారు. కంటెంట్ లేకుండా ఎంత బడ్జెట్ పెట్టినా కూడ వృధానే అన్నారు. అందుకే ఒక కమర్షియల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఉందన్నారు. గాలోడు సినిమాకు మంచి ప్రశంసలు , విమర్శలు వచ్చాయని, వాటిని సరిదిద్దుకుంటానన్నారు.

vaartha.com





# 'మెగాస్టార్' మూవీ సెట్‌లో 'పవర్‌స్టార్'

మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు 'వాల్తేరు వీరయ్య' ..బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం సెట్‌లోకి ప్రత్యేక అతిఆతిథి విచ్చేశారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన హరిహర వీరమల్లు చిత్ర దర్శకుడు క్రిష్, నిర్మాత ఏఎం రత్నంతో కలిసి హైదరాబాద్‌లోని సెట్స్‌ను సందర్శించారు. బుధవారం అధికారికంగా విడుదల కానున్న బాస్ పార్టీ పాటను చూసి పవన్‌కల్యాణ్ ఆనందించారు. దర్శకుడు కొల్లి బాబ్జీ ఈ మెగా మూమెంట్‌పై గొప్ప సంతోషం వ్యక్తం చేశారు. ' ఇది ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప క్షణం.. మా మోస్ట్ ఫేవరేట్ పర్సన్స్ మెగాస్టార్ చిరంజీవిగారు, పవన్‌కల్యాణ్‌గారు పక్కనే ఉన్నాను.. కళ్యాణ్‌గారు బాస్ పార్టీ.. పాటను చూశారు.. కళ్యాణ్‌గారికి చాలా నచ్చింది.. ఆయన గొప్ప పాజిటివ్ పర్సన్.. ఎన్నేళ్లు గడిచినా అదే ప్రేమ, వాత్సల్యం..' అని బాబీ ట్వీట్ చేశారు. ఈసందర్భంగా పవన్‌కల్యాణ్ షూటింగ్ స్పాట్‌కు వెళ్లి పాటను చూస్తున్న ఫొటోలను బాబీ షేర్ చేశారు. మంగళవారం విడుదలైన ఈ పాట ప్రోమోకు మంచి స్పందన లభించింది.. దేవిశ్రీ ప్రసాద్ చేసిన మాస్ నంబర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు.. బాస్ పార్టీలో చిరంజీవి సరసన ఊర్వశి రౌతేలా సందడి చేయబోతోంది. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**త్రిగున్, మేఘా ఆకాష్ హీరోహీరోయిన్లుగా శ్రీకాంత్ సిద్ధం దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ప్రేమదేశం'.. శ్రీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శిరీష సిద్ధం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. మణిశర్మ సంగీతంలో రూపొందిన పాటలకు మంచి మార్కులు పడ్డాయి. డిసెంబర్ 2న ఈచిత్రం గ్రాండ్ రిలీజ్ కానుంది.. ఈ నేపథ్యంలో ఈచిత్రంలో ప్రాముఖ్యమైన పాత్రలో కన్పించనున్న సీనియర్ హీరోయిన్ మధుబాల మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

## అదే నాకు ప్లస్..



నేను ఇదివరకు చాలా వరకు తల్లిపాత్రలు చేశాను. ఇపుడు హీరోయిన్‌గా చేయలేను కాబట్టి తల్లిపాత్రలు వస్తాయి.. ఆ పాత్రను నా కోసమే రాశానని దర్శకుడు అన్నారు. నేను ముందు నో చెప్పాను.. కానీ పదేపదే నన్ను కలవాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు.. ఇన్ని సార్లు ప్రయత్నాలు చేస్తున్నారు కదా.. నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. తల్లీ కొడుకల రిలేషన్ చాలా చక్కగా చూపించారు. ప్రేమ దేశం అనేటైటిల్ నాకు చాలా నచ్చింది.. ఈసినిమా లోని మ్యూజిక్ కూడ అద్భుతంగా ఉంటుంది. ఇండస్ట్రీలో ఎపుడూ పోటీ తత్వం ఉంటుంది.. హీరోయిన్‌గా చేసినపుడు అంతే ఇపుడు కూడ అంతే. .కానీ దాన్ని నేను కాంపిటీషన్‌లా ఎపుడూచూడను.. మనకు ఏపాత్ర దాసి ఉంటే.. ఆ పాత్రలు వస్తాయి.. సుహాసిని, చారు హాసన్ ఇలా అందరూ కలిసి ఓ వెబ్ సిరీస్ చేశారు. అలా మాకు కూడ ఫ్యామిలీ అంతా కలిసి నటించాలని ఉంది.. కానీ సరైన కథ దొరకాలి.. అయతే ఈ ప్రాజెక్టును మాత్రం మేం నిర్మించం కేవలం నటించాలని మాత్రమే ఉంది.. ప్రేమ దేశం సినిమా లో నేను కూడ ఒక హీరోయిన్‌లాంటి పాత్రలోనే కన్పిస్తాను.. నా పాత్ర కామెడీ యాంగిల్‌లో ఉండదు.. కానీ తమిళ్‌లో నేను స్వీట్ కార్న్ కాఫీ అనే వెబ్‌సిరీస్‌లో ఫుల్ కామెడీ రోల్ చేశాను. నేను మామూలుగానే సరదాగా ఉంటాను. ఆ వెబ్‌సిరీస్ చూశాక.. అందరూ నా కామెడీ టైమింగ్ బాగుందని అన్నారు. నాకు ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్ చేయాలని ఉంది.. త్రిగుణ్ నాకు ఆదిత్ లానే తెలుసు.. ఫస్ట్‌సీన్ అతనితోనే ఉంది. కొత్త దర్శకుడు కొత్త కళా ఎలా కలిసి పోవాలని అనుకుంటూ ఉన్నానను.. ఆదిత్ పెర్ఫామెన్స చూసి నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. ఎంతో సహజంగా నటించేశాడు.. మేఘా అయితే స్వీట్,, యాక్టివ్ పర్సన్.. తెలుగు, హిందీచాలా దగ్గరగా ఉన్నట్టు అన్పిస్తోంది.. తమిళ్, మిగతా భాషల్లో కాస్త డిఫరెంట్ అన్పిస్తుంది.. తెలుగులో అయితే దర్శకులతో చర్చించే అవకాశం ఉంటుంది.. తెలుగు భాష నాకు అంతగా తెలియకపోయినా మిగతా భాషల్లో నటించిన దానికంటే బాగా పెర్ఫామెన్స్ చేసినట్టుగా అన్పిస్తుంది.. నేను దేవాజు అనే ద్విభాషా చిత్రంలో నటిస్తున్నాను.తమిళ్ దేవాజులో కంటే తెలుగు దేవావులోనే చక్కగా చేసినట్టు అన్పిస్తోంది. నా కెరీర్ ప్రారంభంలో ఈ భాషలోనేచేయాలి.. ఆ భాషలోనే చేయాలని అనుకోలేదు.. అన్ని భాషల్లో సినిమాలు చేశాను.. ఈ మధ్యే నేను ఒక తెలుగు సినిమాను పూర్తిచేశాను.. గేమ్ ఆన్ అనే చిత్రం అద్భుతమైన కథతో రాబోతోంది.. ఇపుడు తెలుగులో పనిచేస్తేనే. ఎక్కువ రీచ్ వస్తుంది.. అందుకే నేను తెలుగు సినిమాలపై ఫోకస్ పెట్టాను. రోజా, జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు, అన్నయ్య, యోధ ఇలా కొన్ని చిత్రాల్లో నాకు మంచి పేరు వచ్చింది. ఇవన్నీ నాకు నచ్చిన చిత్రాలే. గోవింద, హత్కడి అనే సినిమాల పెద్దగా ఆడకపోయినా కూడ అవి నాకు ఇష్టం.. ఆసినిమాల్లో నేను ఎక్కువగా కామెడీ రోల్స్‌చేశాను. ప్రస్తుతం నన్ను ఎవ్వరూ కూడ ముంబై అమ్మాయిగా చూడటం లేదు. రకుల్‌ప్రీత్ వంటి హీరోయిన్లు ఇక్కడకు వచ్చి తెలుగు నేర్చుకున్నారు. ఏ భాషలో సినిమా చేస్తే ఆ భాషకు చెందిన అమ్మాయిగా కన్పించేందుకు ప్రయత్నిస్తాను.. నేను అయితే ఎక్కువగా నార్త్ ఇండియన్‌లా కన్పించను.. సౌత్ ఇండియన్‌లా కన్పించను .అదే నాకు ప్లస్.. నేను ప్రస్తుతం హిందీలో కర్తమ్ హుక్తమ్ అనే సినిమాను సోనమ్ షాతో కలిసి చేస్తున్నాను. మరో సినిమా షూటింగ్ దశలో ఉంది.. జీ5లో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. వివేక్ వర్మ దర్శకత్వంలో మరో సినిమాను చేస్తున్నాను. ఈ మధ్యే 'కలిబలి' అనే సినిమా వచ్చింది.



**నాకు కామెడీ రోల్స్ అంటే ఇష్టం.. నా వద్దకు వచ్చిన వాటిల్లో నచ్చిన కథలను మాత్రమే ఎంచుకుంటాను. నెగెటివ్ రోల్ అయినా కామెడీ రోల్ అయినా నేను చేసేందుకు రెడీ ..**

# 'ఇంటింటి రామాయణం'

తెలుగు ఓటిటి ఆహా..లో ఇంటింటి రామాయణం అనే చిత్రం రాబోతోంది.. ఇందులో నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, గంగవ్వ, బిత్తిరి సత్తి నటించారు.. సురేష్ నాగెడ్ల ఈచిత్రాన్నితెరకెక్కించారు.. డీజే టిల్లు, భీమ్లానాయక్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా ద్వారా ఓటిటిలోకి ప్రవేశించనుంది.. మధ్యతరగతి కుటుంబాల్లో సహజంగా జరిగే సంఘటనల నేపథ్యంలో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. కరీంనగర్ ప్రాంతంలో నివసించే రాములు (నరేష్) కుటుంబం ఓ సమస్యల్లో చిక్కుకుంటుంది.. దీంతో కుటుంబ సభ్యు ల్లోనే ఒకరిపై మరొకరు అనుమానాలు పుట్టుకొస్తాయి.. వారిలో దాగి ఉన్న అసలు రూపాలన్నీ బయటకు వస్తాయి. త్వర లోనే ఈచిత్రం ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. నవం బర్21న ఈసినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఓటిటిలో ఇలా తొలిసారిగా ఎంట్రీ ఇస్తుం డటంపై సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ,



ఈసినిమాలో ఎంతో మంది మంచి నటులున్నారని అన్నారు. ఎంతో గొప్ప టీం పనిచేసిందన్నారు. ప్రతిఒక్కరూ ఈసినిమాబాగా రావాలని కష్టపడ్డారన్నారు. ఆహాలో రాబోతున్న మా చిత్రం అందరికీ ఎల్లపుడూ గుర్తుండిపోయేలా ఉంటుందన్నారు. మానవ బంధాలు, సంబం ధాలు జీవిత గుణపాఠాలు ఇలా అన్నింటినీ చిత్రంలో చూపించామన్నారు.. అంతా మనకు తెలిసిన ప్రపంచంలా ఉంటుందన్నారు. కానీ కొత్తగా ఉంటుందన్నారు.

# ఎన్‌సి 22 ప్రీలుక్ రిలీజ్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో తెలుగు,తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్‌పైకి వెళ్లింది.. ఎన్‌సి 22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. మంచి తారాగణం, అద్భుతమైన సాంకేతిక విభాగం ప్రకటనలతో ఈచిత్రం భారీ బజ్‌ను క్రియేట్ చేసింది.. ఇపుడు మేకర్స్ స్టన్నింగ్ ప్రీలుక్‌తో అభిమానులు, సినీ ప్రేమికులను సర్‌ప్రైజ్ చేశారు. ప్రీలుక్‌లో నాగచైతన్య పోలీసు అవతార్‌లో ఫెరోషియస్ లుక్‌లో కన్పించారు. నాగచైతన్య తోటి అధికారులు చేతుల్లో లాక్ చేయ బడినట్టు తెలుస్తోంది. అతని ఆవేశాన్ని అదుపు చేయటానికి తుపాకీలను కూడ గురిపెట్టటం చూడవచ్చు. ఈ ఇంటెన్స్‌లుక్, ఫస్ట్‌లుక్‌పై అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌లుక్ ఈనెల 23న ఉదయం 10.18 గంటలకు చైతన్య పుట్టినరోజుసర్‌ప్రైజ్‌గా విడుదల కానుంది..



శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి దిగ్గజ తండ్రీకొడుకులు సంగీత ద్వయం ఇళయరాజా, యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. వి.పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# 'మీట్ క్యూట్' ప్రీస్ట్రీమింగ్ సెలబ్రేషన్స్



నాచురల్ స్టారన నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపురనేని నిర్మిస్తున్న ఎంథాలజీ 'మీట్ క్యూట్'.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. సత్యరాజ్, రోహిణి, ఆదాశర్మ, వర్ష బొల్లమ్మ, ఆకాంక్షిసింగ్, రుహానిశర్మ, సంచిత పూనాచా, అశ్విన్‌కుమార్, శివ కందుకరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మ, సూర్య, రాజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 25న సోనీలివ్‌లోస్ట్రీమింగ్ కానుంది.. ఈనేపథ్యంలో ప్రీస్ట్రీమింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో నాని మాట్లాడుతూ, మీట్ క్యూట్ చాలా క్యూట్ ఎంథాలజీ అన్నారు. అందరూ చాలా ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇందులో అయిదు కథలు ఉన్నాయన్నారు. సందేశంలా కాకుండా చాలా చిన్న విషయాలను చాలా సెటిల్డ్‌గా అందంగా ప్రజెంట్ చేసే కథ అన్నారు. ఈ కథలో చాలా బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉన్నాయ

# సందడిగా 'బేబీ' టీజర్ రిలీజ్ ఈవెంట్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాకేష్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశ్యారు. ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్, వశిష్ట, వెంకటేష్‌మహా, వివి ఆనంద్‌పాల్గొన్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మంచిసినిమా చేయాలనే ప్యాషన్ ఉన్న టీం అంతా కలిస్తే ఎలాంటి అవుట్ పుట్ వస్తుందో బేబీ సినిమా టీజర్ చూపించిందన్నారు. ఆటోల వెనుక ప్రేమ గురించి మంచి మంచి కొటేషన్స్ రాస్తుంటారు. ఆ భాషలో తప్పులున్నా, భావం చాలా బాగుంటు ంది. అలాంటివి ఈ సినిమా టీజర్‌లో వాల్ మీద పెట్టారు. ఐడియా చాలా బాగుంద న్నారు. ఆనంద్ కెరీర్‌లో బేబీ మంచి సినిమాగా నిలిచిపోతుందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథ ఉంటుందన్నారు. ఆనంద్, విరాజ్ ఇద్దరి నటన ఆకట్టుకుంటుందన్నారు ఈసినిమా మేం చూసుకున్నాక చాలా



సంతృప్తిగా అన్పిం చిందన్నారు. బడ్జెట్‌కు రాజీపడకుండా క్వాలిటీగా సినిమాను చేశామన్నారు. మనపై వచ్చే విమర్శలే గొప్ప చిత్రాలు చేసే స్ఫూర్తినిస్తాయన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్కేఎన్, హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి, హీరో విరాజ్ అశ్విన్,తదితరులు మాట్లాడారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**శృంగవరపుకోట, నవంబర్ 22 ప్రభాతవార్త :** చదువుతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలో స్పార్టాన్ బాడ్మింటన్ అకాడమీ ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన నియోజకవర్గ స్థాయి అండర్ 14,17 బాలబాలికల బాడ్మింటన్ సెలక్షన్స్ కార్యక్రమంను ఎమ్మెల్సీ రఘురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ జిల్లారాష్ట్రస్థాయిలో క్రీడలలో బాగా రాణించాలని, ఎస్.కోట నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. బాలబాలికలకు ఎస్.కోట బాలుర ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ, ఎస్.కోట ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి ఎస్.వి.సత్యశేఖర్, స్పార్టాన్ అకాడమికి చెందిన విజయరామ రాజు, పి.డి.పి.శ్రీరాములు, మోహన్‌స్నేహ, స్వచ్ఛంద సేవా కార్యదర్శి ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే బొత్స



**బొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :** జగనన్న క్రీడా బ్రోచర్‌ను గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మంగళవారం విజయనగరంలోని తన స్వగృహంలో విడుదల చేశారు. జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా గజపతినగరం నియోజకవర్గస్థాయి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ క్రీడల్లో ఈ నెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతాయని జిల్లా క్రీడాఅధికారి ఎస్.అప్పలనాయుడు చెప్పారు. 17 సంవత్సరాలు దాటిన బాలబాలికలు ఆసక్తిగల క్రీడాకారులు అధార్‌కార్డు, క్రికెట్ కిట్లతో బొండపల్లి హైస్కూల్‌లో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ కార్యదర్శి సన్యాసినాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు గెద్ద గురునాయుడు, బాలకృష్ణ, నాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించాలి

### – రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



**నెల్లిమర్ల, నవంబరు 22 ప్రభాతవార్త :** వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించి, ఆదరించి, ఆసరా ఇవ్వాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు సూచించారు. డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ మనుమడు మీసాల హితేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం పట్టణంలోని పట్టణ నిరాశ్రయుల వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేగాన శ్రీనివాస రావు మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరు గౌరవ భావంతో ఉండాలని అన్నారు. జన్మదినోత్సవాలు, ప్రత్యేక దినాలను పురస్కరించుకు ఈ తరహా ఉదార కార్యక్రమాలకు, వితరణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ కార్మికులపై నిర్లక్ష్యం తగదు




**పార్వతీపురం, నవంబర్ 22 ప్రభాతవార్త :** ఆసుపత్రి శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులంటే అంత నిర్లక్ష్యమా అంటూ ఎ.పి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశలవారీ పోరాటాల్లో భాగంగా మంగళవారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దఒక గంట పాటు పనులు నిలుపుదల చేసి నిరసన దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అద్యక్షులు మజ్జి చంద్ర మౌళి అద్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకి, పెస్ట్‌కంట్రోల్ వర్కర్స్‌కి వేతనాలు పెంచుగుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జి.వోలు ఇచ్చినా జీతాలు పెంచకుండా కార్మికుల శ్రమ దోచుకుంటున్నారన్నారు. పిహెచ్‌సి, సిహెచ్‌సి రియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్‌కంట్రోల్ వర్కర్లకు ప్రభుత్వం జారీ చేసిన 549 జివో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్‌కి 16 వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.వో నెం 43 ప్రకారం జోన్ 1 వారికి 11,912, జోన్ 2 వారికి 11162, జోన్ 10,912 జీతాలు ప్రకటించి ప్రభుత్వం ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ చేతిలో పెట్టడం దారుణమన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పెరిగిన జి.వోల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పూదోటి ప్రకాష్, ఎఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత అశోక్, యూనియన్ జిల్లా అద్యక్షురాలు అలజంగి కుమారి, జిల్లా ప్రదాన కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, వర్కర్స్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## తోటపల్లి దేవాలయం ట్రస్టు బోర్డు సమావేశం



**గరుగుబిల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి దేవాలయం డెవలప్‌మెంటు సేవాట్రస్టు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారపురెడ్డి ధనుంజయరావు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు తీసుకున్న నిర్ణయాలు ఇలా ఉన్నాయి. వస్తున్న రెండు, మూడు రోజుల్లో మరో 40 మంది అనువంశిక ధర్మకర్తలను చేర్చి 200 టార్గెట్ పూర్తి చేయాలని కోరడమైందన్నారు. ఇరవై లక్షల శాశ్వత నిధి ఏర్పాటు చేయడానికి, దాని మీదవచ్చే వడ్డీ సంస్థ నిర్వహణ కోసం ఉపయోగించాలని తీర్మానించారు. పార్వతీపురం మున్సిపల్ మాజీ చైర్మన్ డి.శ్రీదేవి, సోషల్ వర్కర్ పాలకోడేటి రామలక్ష్మి మాట్లాడుతూ మహిళా భక్తులను ఎక్కువ మంది చేరే విధంగా చేస్తామన్నారు. 30 మంది డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఓక్రిడ్జ్ విద్యార్థులు



**గజపతినగరం, నవంబరు 22 ప్రభాతవార్త :** గజపతినగరం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని బొండపల్లి మండలం బిల్లలవలసలోని వ్యవసాయ క్షేత్రాన్ని ఓక్రిడ్జ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9వ తరగతి విద్యార్థులు సందర్శించారు. వివిధ రకాల పంటలు, తోటలు, ఎరువులు,పురుగు మందుల యాజమాన్యం, సాగు పద్దతులను వ్యవసాయ అధికారులు వివరించారు. సుస్థిర వ్యవసాయం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల ప్రకృతిలో వస్తున్న మార్పులను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ శాక జిల్లా అధికారి ప్రకాష్, హేమసుందర్,ఉద్యాన వన శాఖ అధికారి రాజశేఖర్,గజపతినగరం, బొండపల్లి మండలాల వ్యవసాయ అధికారులు ధనలక్ష్మి, మల్లిఖార్జునరావువిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బి.వినయ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాంగనీస్ తవ్వకాలకు అనుమతి ఇవ్వొద్దు!

### – వైకాపా.. జనసేన పార్టీ నేతల మధ్య ఘర్షణ



**గరివిడి, నవంబర్ 22 ప్రభాతవార్త :** మాంగనీస్ ముడిఖనిజ తవ్వకాలు, లీజుకి సంబందించి మంగళవారం దువ్వాం, కోడూరు పంచాయతీ సరిహద్దుల్లో జరిగిన ప్రజాభిప్రాయసేకరణ రసాభాసగా సాగింది. మాంగనీస్ ముడి ఖనిజ తవ్వకాలు వలన మా ప్రాణాలకు ముప్పు ఉందని దువ్వాం, దేవాడ, కోడూరు పంచాయతీల ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో నిరసన తెలిపారు. ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధులు ఇతర వ్యాధులు బారిన పడుతున్నాం, ఇక్కడ మైనింగ్ తవ్వకాలు వలన మా ప్రాణాలు ఫణంగా పెట్టలేం, దయచేసి అనుమతులు ఇవ్వొద్దు అంటూ ఆయా గ్రామ ప్రజలు నిరసన గళమెత్తారు. కొండపాలెం (గరివిడి), కోడూరు, దేవాడ, దువ్వాం పంచాయతీల పరిధిలో 153 ఎకరాలు మైనింగ్ తవ్వకాలు నిర్వహణకు గాను రెడ్డి అదినేతగా ఉన్న సంస్థకు లీజుకి ఇచ్చేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. డిఆర్ఒ గణపతిరావు పర్యావరణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్, గరివిడి తహాశీల్దార్ టి.గోవింద్ పాల్గొన్న ప్రజాభిప్రాయ సేకరణ సభ ఆద్యంతం గందోరగోళ వాతావరణం నెలకొంది. కొండపాలెం మినహా మిగతా మూడు గ్రామాలు ప్రజల నుంచి వ్యతిరేకత కనిపించింది. దువ్వాం పంచాయతీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తొలుత జనసేన నాయకులు జమ్ము ఆదినారాయణ కాలుష్య కోరల్లో కూరుకుపోయి ఒక వ్యక్తి కిడ్నీ వ్యాధికి గురై నేపథ్యంలో ఆయనకు వచ్చిన పింఛన్ సైతం వైకాపా నాయకులు రద్దు చేశారని పరుషపదజాలం తన ప్రసంగంలో ఉపయోగించారు. దీంతో వైకాపా నేతల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. భాష పదప్రయోగం సక్రమంగా లేకపోవడంతో జనసేన నేతపై వైకాపా శ్రేణులు దాడికి ఉపక్రమించారు. తోపులాటతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వైకాపా మార్ఘులు, ఇతర పరుషపదజాలాన్ని ఆ నేత ఉపయోగించారన్న వైకాపా నాయకులు తీవ్రంగా పరిగణించారు. పోలీసులు జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం జరిగిన ప్రజాప్రాయసేకరణ సభలో మైనింగ్ తవ్వకాలను ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని నేతలు చెప్పినా ఆయా ప్రజానీకం మా బతుకులు కూలిపోతాయి, రోగాలతో సహజీవనం చేయలేం, మైనింగ్ వద్దంటూ వారు నిరసన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల అభిప్రాయాలను తీసుకుని సభను ముగించారు. ప్రజాభిప్రాయసేకరణలో కొండపాలెం, కోడూరు, దేవాడ, దువ్వాం సర్పంచ్‌లు, వైకాపా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిపై విచారణ



**పాచిపెంట, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలో విద్యాశాఖాధికారి పల్లె జోగారావుపై వచ్చిన అవినీతి అభియోగాలపై ఐటిడిఎ జిల్లా ఉప విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ మంగళ వారం కేజీబీవీ పాఠశాలలో విచారణ నిర్వహించారు. మండల విద్యాశాఖాధి కారిపై ఆకాశ రామన్న ఫిర్యాదులు వచ్చాయని ఆమేరకు ఆ విచారణ చేపట్టినట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. ఉపాధ్యాయులు శెలవు మంజూరు కోసం మండల విద్యాశాఖాధికారి ఉపాధ్యాయుల నుంచి లంచాలు అడుగుతున్నట్లు అదేవిధంగా నాడు నేడు ఫేజ్ వన్ పనుల్లో డబ్బులు అడుగుతున్నట్లు ఆకాశరామన్న ఫిర్యాదులో అభ్యాగాలు వచ్చాయని ఆ మేరకు స్థానిక కేజీబీవి పాఠశాలలో కొంతమంది ఉపాధ్యాయులను విచారించి అదేవిధంగా మధ్యాహ్నం ఎంపిడిఒ కార్యాలయంలో గల సమావేశం భవనంలో కొంత మందితో విచారణ చసినట్లు తెలిపారు. విచారణ వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.

## సేంద్రియ పద్ధతిలో పత్తి పంటను సాగు చేయాలి



**రామభద్రపురం, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని మిర్తివలస గ్రామంలో జివికె వారి ఆధ్వర్యంలో సేంద్రీయ పద్దతిలో పత్తి పండించే రైతులతో ఎస్ఇఆర్‌పి సిఇఒ ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ పత్తితో పాటు ఇతర పంటలకు కూడా సేంద్రీయ పద్దతిలో పండించాలని దానికి అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారాలు జివికె, ఎస్ఇఆర్‌పి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా అందించడం జరుగుతుం దన్నారు. రాష్ట్రప్రభుత్వం అందించే చేయూత, ఆసరా తీసుకున్న మహిళలకు స్త్రీనిధి, బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు అందించే జీవనోపాది యూనిట్లు నెలకొల్పేలా చేసేందుకు వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి, ఎపిడి కె.సారిత్రి, జివికె సంస్థ ప్రతినిధులు ఎంపిటిసి బెవర సునీత, తహశీల్దార్ గణపతిరావు, ఎంపిడిఒ రమామణి పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో పోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 22 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయం వారు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం క్విజ్ పోటీల్లో ఫోర్ట్‌సిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి బహుమతులను ప్రశంసా పత్రాలను పొందారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు మాట్లాడుతూ ఈ విధంగా తమ పాఠశాల విద్యార్థులు వివిధ రకాలైన పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి బహుమతులను గెలుపొందడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ విధంగా విద్యార్థులందరూ కూడా వివిధ రకాలైన పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## ఫైన్‌కాదు లైసెన్స్‌లు రద్దు చేయండి సార్!



**సాలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :** మున్సిపల్ ప్రజారోగ్య విభాగం సిబ్బంది పట్టణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఎందుకంటే ఎన్నో నియమనిబంధనలు అనుసరించి అమ్మకాలు చేయాల్సిన మాంసాహర దుకాణదారులకు తూతూ మంత్రంగా ఫైన్‌లు వేసి చేతులు దులుపేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పెద్ద మార్కెట్ అదేవిధంగా పలు ప్రాంతాలలో చనిపోయిన మేక మాంసం, కుళ్లిన చేపలు, పాడైన చికెన్ అమ్మకాలు జోరుగా ప్రతినిత్యం జరుగుతున్నా ఏదో చుట్టం చూపుగా పబ్లిక్ హెల్ విభాగం అధికారులు వెళ్ళి ఫైన్ వేసి గట్టి చర్యలు తీసుకోకపోవడంతో దుకాణదారులు రెచ్చిపోయి మళ్లీ అమ్మకాలు కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదేవిధంగా మంగళవారం ఉదయం స్థానిక పెద్దమార్కెట్‌లో మాంసం విక్రయాలపై శానటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ విభాగం సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పాడైన 30 కేజిల మేక మాంసం గుర్తించి దానిని మూటకట్టి డంపింగ్ యార్డ్‌లో పాతి పెట్టారు. ఎన్నోసార్లు దుకాణదారులకు హెచ్చరించామని ఇకమీదట ఇలాంటి విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదని శానటరీ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

**కొసమెరుపు :**

మాంసం విక్రయదారులు ఇలాంటి వార్నింగ్‌లు పట్టించుకోవడం లేదని కాబట్టి ఫైన్‌తో సరిపెట్టకుండా దుకాణాలు లైసెన్స్‌లు రద్దు చేసి, గట్టి చర్యలు తీసుకుని మా ఆరోగ్యాలు కాపాడాలని మున్సిపల్ కమిషనర్, ప్రజారోగ్యా విభాగ సిబ్బందిని పట్టణ ప్రజలు ఎవరికి చెప్పాలో తెలియక ప్రతికాముఖంగా వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
బుధవారం, 23 నవంబర్ 2022

## సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

### – నిర్ణీత కాలవ్యవధిలో సమస్యలు పరిష్కరించాలి
### – రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ
### – రూ.1123 కోట్లతో ఇంటింటికీ త్రాగునీరు
### – జిల్లా పరిషత్ సమావేశంలో పలు సమస్యలపై చర్చ



**విజయనగరం (ప్రభాత వార్త) :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, జెడ్పిటీసీలు, ఎంపిపిలు ప్రజా సమస్యల పట్ల ఎంతో అవగాహన, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవారని స్పష్టం చేశారు. వారు సమావేశంలో లేవనెత్తిన ప్రజా సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని ఆదేశించారు.

**రూ.1123.84 కోట్లతో ప్రతీ ఇంటికీ త్రాగునీరు :**

జెడ్పి సమవేశంలో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, గృహ నిర్మాణం, విద్యుత్, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వైద్యారోగ్యం తదితర అంశాలపై చర్చించారు. ముందుగా జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం క్రింద సుమారు రూ.123 కోట్ల వ్యయంతో ఇంటింటికీ త్రాగునీటి సరఫరాకు కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని నిబద్ధత, అంకితభావంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల్లోని ఇళ్లకు కూడా కుళాయిలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నట్లు మంత్రి బొత్స చెప్పారు. దళారులు, మల్లర్ల ప్రమేయాన్ని పూర్తిగా నిరోధించే చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల కళ్లంలోనే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 5 లక్షల టన్నుల ధాన్యం పండే అవకాశం ఉందని, దీనిలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. గోనెసంచులకు కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణం, విద్యుత్ సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. డిసెంబర్ 21న సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహిం చేందుకు జగనన్న కాలనీలను సిద్ధం చేయాలని మంత్రి బొత్స ఆదేశించారు. ఈనెల 13వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ విడుదల చేయడం జరిగిందని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఈ ఏడాది సాగునీటి కాలువల మరమ్మతు పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి చెప్పారు. కాలువల్లో పూడికతీత పనులు, తుప్పలు తొలగించే పనులను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 145 పనులను, పార్వతీపురం జిల్లాలో 85 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఒక్క విజయనగరం జిల్లాలోనే సుమారు 42 వేల పనిదినాలను సృష్టించడం జరుగుతుందని చెప్పారు. కొత్తవలస పిహెచ్‌సి స్టాఫ్ నర్స్ విధులకు గైర్హాజరైన విషయంపై సభలో చర్చ జరిగింది. విచారణ చేసి ఆమెను సస్పెండ్ చేయాలని మంత్రి బొత్స ఆదేశించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ సేవల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు చేరువయ్యాయని మంత్రి అన్నారు. వేపాడ మండల కేంద్రానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులను మంత్రి బొత్స ఆదేశించారు. విజయనగరం ననుంచి ఒక బస్సు, విశాఖపట్నం నుంచి అదనంగా మరో బస్సును వేపాడకు వేయాలన్నారు. గరుగుబిల్లి నైట్‌హాల్ట్ బస్సు ప్రతి పాదనను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, పాకలపాటి రఘువర్మ, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, శంబంగి వెంకట చినప్పలనాయుడు, అలజంగి జోగా రావు, కడుబండి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జెడ్పి సిఇఒ ఎం.అశోక్ కుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జెడ్పి డిప్యూటీ చైర్మన్లు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అలజంగిలో ఇసుక ట్రాక్టర్, అక్రమ మద్యం పట్టివేత



**బొబ్బిలి నంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలో అలజంగి గ్రామంలో అక్రమ ఇసుక, మద్యం సీసాలను ఎక్సైజ్ సిఐ జైబీమ్ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. ఈ దాడులలో మద్యం సీసాలు రహస్యంగా అమ్ముతున్న బోనెల రవి అనే వ్యక్తిని అరెస్టు చేసి రమాండ్‌కు పంపించామని తెలిపారు. అలాగే అక్రమంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని బొబ్బిలి పోలీసులకు చర్యలు నిమిత్తం అప్పగించామన్నారు. ఈ దాడులలో ఎస్సై చిన్నంనాయుడు, సిబ్బంది మాధవి, చంద్రప్రసాద్, సరస్వతి పాల్గొన్నారు.

## విద్యారంగం అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యం




**కొత్తవలస, నవంబర్ 22 ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ కొత్తవలస మండలం మహాసభల సందర్భంగా స్థానిక కొత్త వలస వాగ్దేవి కళాశాల నుంచి ర్యాలీ తీసి అనంతరం ప్రగతి కళాశాలలో ఐదువందల మంది విద్యార్థులతో సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రదాన కార్యదర్శి పి.రామ్మోహనరావు మాట్లాడుతూ బ్రిటీష్ అధికారి మెఖాలే చెప్పినట్లు ఏ దేశాన్నైనా నాశనం చేయాలంటే ఆ దేశ విద్యావిధానాన్ని నాశనం చేయాలని చెప్పాడో ఆ విధంగానే నేటి పాలకులు ఈ దేశంలో పాలన చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలనే అజెండాలో భాగంగానే నేడు పాఠ్యపుస్తకాల్లో మతం పేరిట పాటలు ప్రచురుణ చేస్తున్నారని అందులో భాగగానే నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చి విద్యాసంస్థల స్థాయిని పెంచుతున్నారని ప్రభుత్వ విద్యాసంస్థల స్థాయిని తగ్గిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అద్యక్ష కార్యదర్శులుగా గణేష్‌నాయుడు, మండల ఉపాధ్యక్షులుగా శ్రావణ్, గర్ల్స్ కన్వీనర్‌గా మహేశ్వరి ఎన్నికయ్యారు. భవిష్యత్‌లో కొత్తవలస మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా వి.చిన్నబాబు, జిల్లా సహాయకార్యదర్శి ఎం.హర్ష పాల్గొన్నారు.

23-11Pg10:Layout 1 11/23/22 11:52 PM Page 1



## మూడో టి20మ్యాచ్ టై

# సిరీస్ భారత్ కైవసం





**నేపియర్(న్యూజిలాండ్):** న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మూడో టి20 మ్యాచ్ టైగా ముగిసింది. నేపియర్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్‌కాగా వర్షం కారణంగా మ్యాచ్‌నిలిచిపోయే సమయానికి భారత్ తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 75 పరుగులు చేసింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో

### భారీ వర్షం మ్యాచ్‌కు అడ్డంకి

డక్‌వర్త్‌లూయిస్ నిబంధనల ప్రకారంభారత్ విజయానికి 76 పరుగులు అవసరం కాగా మ్యాచ్‌టైగా ముగిసిందని అంపైర్లు ప్రకటించారు. తొమ్మిదో ఓవర్ చివరి బంతికి న్యూజిలాండ్ మిస్‌ఫీల్డింగ్ కారణంగా సింగిల్‌రావడంతో భారత్ మ్యాచ్‌ను టైగా ముగించగలిగారు. 8.6 ఓవర్లలో మిస్ ఫీల్డింగ్ తమ ఓటమికి కారణమయిందని మ్యాచ్ అనంతరం మిచెల్ శాంట్నర్ అన్నాడు. వర్షం పడితే ఎన్నిపరుగులు అవసరమనే విషయమై తమకు అవగాహనలేదని కివీస్ క్రికెటర్ అన్నాడు. మరో వికెట్‌పడితే మ్యాచ్ మావైపే ఉండేదన్నాడు. అంతకుముందు బ్యాటింగ్‌లో కాన్వే 49 బంతుల్లో 59, గ్లేన్‌ఫిలిప్స్ 33 బంతుల్లో 54తో రాణించడంతో 15 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 129 పరుగులుచేసిన కివీస్ సులువుగా 180 పరుగులుచేసింది.

చివరిలో మహ్మద్‌సిరాజ్, అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 160 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్, అర్షదీప్ చెరోనాలుగు వికెట్లుతీసారు. 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి వచ్చిన భారత్ 2.5 ఓవర్లలో 21పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది.

జట్టుస్కోరు 60 పరుగులవద్ద సూర్య 13పరుగులకే ఔటవడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. వికెట్లు పడుతున్నా కెప్టెన్ హార్థిక్ పాండ్య 18 బంతుల్లో 30 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. దీపక్ హుడా తొమ్మిదిపరుగులుచేసాడు.

తొమ్మిది ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 74 పరుగులుచేసింది. అప్పుడే వర్షంకురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. తొలి టి20 వర్షం కారణంగారద్దుకావడం, మూడోటి20 డక్‌వర్త్ లూయిస్ నిబంధనలతో టైగా ముగియడం, రెండో టి20లో 65 పరుగులతేడాతో విజయం సాధించిన భారత్ సిరీస్‌ను 1:0తో కేవసంచేసు కుంది. చివరి ఓవర్‌లో భారత్ ఒక్కపరుగు తక్కువచేసినా సిరీస్ సమం అయ్యేది.



## సౌదీచేతిలో అర్జెంటీనా ఓటమి

### లియోనల్‌మెస్సీ గోల్‌చేసినా తప్పని షాక్

**దోహా:** ఫిఫా ప్రంచకప్ 2022 పోటీల్లో హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన లియోనల్‌మెస్సీ సార్థ్యంలోని అర్జంటీనాకు ఊహించని షాక్ ఎదురయింది టోర్నీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆజట్టుకు ప్రపంచ 51వ ర్యాంకర్ సౌదీ ఆరేబియా షాక్ ఇచ్చింది. లుసాలీ స్టేడియంలో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో సౌదీ జట్టు 2:1 తేడాతో అర్జంటీనాను ఓడించింది. ఫుట్‌బాల్‌చరిత్రలోనే అర్జంటీనాపై సౌదీ అరేబియాకు ఇదే తొలి విజయం. ఈమ్యాచ్‌కుముందు ఇరుజట్లు నాలుగుసార్లుపోటీపడినా రెండుసార్లు అర్జంటీనా గెలిచింది. రెండుమ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇక అర్జంటీనా స్ట్రైకర్ లియోనల్ మెస్సీ మెరిసినా ఆజట్టుమాత్రం విక్టరీ సాధించలేకపోయింది. గ్రూప్‌సిలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో అర్జంటీనా విజయం సాధిస్తే ఇటలీ రికార్డునుసమంచేసింది. 2019నుంచి తాజా మ్యాచ్‌వరకూ వరుసగా 36 మ్యాచ్‌లు గెలిచిన అర్జంటీనా చివరకు తమకంటే తక్కువస్థాయి ఉన్న సౌదీచేతిలో ఓడింది. మ్యాచ్ ప్రారంభం అయిన తొమ్మిదవ నిమిషంలోనే అర్జంటీనా గోల్‌కొట్టింది. దిగ్గజప్లేయర్ లియోనల్ మెస్సీ పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచి అర్జంటీనా ఖాతాతెరిచాడు. తర్వాతకూడా పూర్తి పట్టుసాధించిన అర్జంటీనా ఫస్టాఫ్‌లో 1:0తో లీడ్‌లోనిలిచింది. సెకండాఫ్‌లో సౌదీ గట్టి ప్రతిఘటన ఇచ్చింది. 467వ నిమిషంలో సౌదీ ప్లేయర్ అల్‌షెహ్రీ గోల్‌కొట్టి స్కోరును సమంచేసాడు. 57వ నిమిషంలో సౌదీప్లేయర్ సలీమ్ ఆల్ దవాసరి మరోగోల్‌కొట్టి 2:1తో ఆధిక్యం తెచ్చాడు. తర్వాత అర్జంటీనా ఎంత చేసినా సౌదీ ఆటగాళ్లు ఛాన్స్ ఇవ్వలేదు. సౌదీ డిఫెన్స్ కట్టడిచేసింది. గోల్‌చేసే ఛాన్స్ ఇవ్వలేదు. ఈమ్యాచ్‌లో మెస్సీగోల్‌ద్వారా ప్రపంచకప్‌లోక్రిస్టియానో రొనాల్డో గోల్స్‌ను సమంచేసాడు. రోనాల్డో ఏడుగోల్స్‌చేసాడు. 2006నుంచి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీకి ఇది 20వ ప్రపంచకప్‌మ్యాచ్. అర్జంటీనా తదుపరి మ్యాచ్ ఆదివారం మెక్సికోతో ఆడుతుంది.

## టి20 విజేతకు వన్డేసిరీస్ ఓటమి పరాభవం

### మూడు వన్డేలను క్లీన్‌స్వీప్‌చేసిన ఆస్ట్రేలియా




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్ ఆస్ట్రేలియా పర్యటనను ఓటమితో ముగించింది. టి20 ప్రపంచకప్‌కోసం వచ్చిన ఇంగ్లండ్ టి20 సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. కానీ మూడు వన్డేసిరీస్‌లో మాత్రం ఘోరపరాజయం చవిచూసింది. మూడు మ్యాచ్‌ల్లో చిత్తుగాఓడింది. మూడు వన్డేల్లో ఆస్ట్రేలియాకు కనీసపోటీ ఇవ్వలేకపోయింది. మంగళవారం జరిగిన చివరి వన్డేలో సమిష్టిగా విఫలం అయిన ఇంగ్లండ్ డక్‌వర్త్‌లూయిస్ పద్దతిలో 221 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌కు వర్షం అంతరాయం కలగడంతో 48 ఓవర్లకు అంపైర్లు మ్యాచ్‌కుదించారు. టాస్‌ఓడి బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 48 ఓవర్లలో ఐదు వికెట్లకు 355పరుగులుచేసింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్ 130 బంతుల్లో 16 ఫోర్లు నాలుగు సిక్స్‌లతో 152చేస్తే, డేవిడ్ వార్నర్ 102 బంతుల్లో 8 ఫోర్లు రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు. ఈ సెంచరీతో వార్నర్ రెండున్నరేళ్ల నిరీక్షణకు తెరపడింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలిస్టోన్ ఒక్కడే నాలుగు వికెట్లుతీసాడు. లియామ్‌డాసన్ ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 31.4 ఓవర్లలో 142 పరుగులకు ఆలౌట్ అయింది. జేసన్‌రాయ్33, జేమ్స్ విన్స్ 22 టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ సక్సెస్‌తో ఆసీస్ 3:0తో సిరీస్‌ను కైవసంచేసుకుంది సెంచరీ హీరోట్రావిస్ హెడ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కగా డేవిడ్‌వర్నర్‌కు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ లభించింది.

## ఐపిఎల్ వేలం తేదీ మార్చాలని

# బిసిసిఐపై ఒత్తిడి

**కోచ్చి:** ఐపిఎల్‌ఫ్రాంచైజీలు మినీవేలానికి సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల రిటైన్, రిలీజ్ ప్రక్రియను పూర్తిచేసిన పది ఫ్రాంచైజీలు వేలంలో ఎవరిని సొంతంచేసుకోవాలనే విషయమై కసరత్తులుచేస్తున్నాయి. మినీవేలం డిసెంబరు 23న కొచ్చిలో జరుగనుండగా మెజార్టీ ఫ్రాంచైజీలు ఇపుడు వేలం తేదీని మార్చాలని బిసిసిఐని కోరనున్నాయి. 25న క్రిస్మస్ ఉండటంతోఫ్రాంచైజీలకు విదేశీ సహాయక సిబ్బంది 23వ తేదీ అందుబాటులోకి రారు. అందువల్ల వేలం తేదీ రీషెడ్యూలుచేయాలని ఫ్రాంచైజీలు బిసిసిఐని కోరతాయని సమాచారం. మినీ వేలం తేదీని మారిస్తే తమ సహాయక సిబ్బందిలో ఎక్కువగా అందుబాటులో ఉంటారని, ఫ్రాంచైజీలు చెపుతున్నాయి. వేలం తేదీ మార్పు విషయమై ఫ్రాంచైజీలు అభ్యర్థిస్తే బోర్డు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. వేలాన్ని కాస్తముందుకానీ జనవరి తొలివరాంలోకానీ నిర్వహించాలని కోరుతున్నారు. ఐపిఎల్ వేలంలో సామ్‌కరన్, కేన్ విలియమ్సన్, బెన్‌స్టోక్స్, అలెక్స్ హేల్స్, ఆదిల్‌రషీద్ లాంటి స్టార్ ఆటగాళ్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. ఇంగ్లండ్ టి20 ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా ఉన్న సామ్‌కరన్‌కోసం ఫ్రాంచైజీల్లో పోటీ తప్పదు. 163 మందినిరిటైన్‌చేసుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు 85 మందిని వేలానికి విడుదలచేసాయి. గత ఏడాదిరెండురోజులు జరిగిన వేలం ఈసారి ఒక్కరోజులోనే జరుగుతుంది. వచ్చేసీజన్‌లో హోంగ్రౌండ్ అడ్వాంటేజ్ దేశీయ జట్లకు మేలుచేస్తుంది.

## టి20 ప్రపంచకప్‌కు ఇకపై 20 జట్లు పోటీ



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరోసారి వార్తల్లోనిలిచింది. వచ్చే టి20 ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. 20 జట్లను నాలుగుగ్రూపులుగా వేరుచేసి టోర్నీని నిర్వహిస్తారు. ఐసిసి కొత్తఫార్మాట్ వివరాలను వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌కోసం 12 జట్లు ఇప్పటికే బెర్తులు ఖరారుచేసుకున్నాయి. మిగిలిన 8 జట్లను రీజినల్‌క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల ద్వారా ఎంపికచేస్తారు. 2021, 2022లోజరిగిన టి20 కప్‌ల్లో క్వాలిఫయర్ మ్యాచ్‌ల అనంతర ంసూపర్12 దశను నిర్వహించారు. వచ్చే టి20 టోర్నీలో మరో దశకూడా చేర్చారు. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుచేస్తారు. ఒక్కోగ్రూపులో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సూపర్8 దశకు చేరతాయి. ఇక్కడినుంచి సిసలైన పోరు కొనసాగుతుంది. సూపర్ 8 స్టేజిలో ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండుగ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఈ రెండుగ్రూపుల్లో తొలిరెండుస్థానాల్లోనిలిచినజట్లు సెమీస్‌కువెళతాయి. సెమీఫైనల్‌లో గెలిచేరెండుజట్లు ఫైనల్‌లో ఉంటాయి. ఇప్పటివరకూ 12 జట్లు బెర్తులు ఖరారుచేసుకున్నా, ఆతిథ్య దేశాలుగా వెస్టిండీస్, యుఎస్‌ఎలు తొలిరెండుస్థానాల్లో ఉన్నాయి. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌సూపర్12 స్టేజ్‌నుంచి టాప్ ఎనిమిదిజట్లు 2024 వరల్డ్‌కప్‌కు నేరుగాచోటు దక్కించుకున్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్‌జట్లు కూడా ఈ టోర్నీలో స్థానం సాధించాయి. మిగిలిన 8 స్థానాలు కోసం జట్లను రీజినల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లద్వారా ఎంపికచేస్తారు. మొన్నటి టి20 ప్రపంచకప్‌లో వెనుకబడ్డజట్లు మరికొన్ని జట్లు క్వాలిఫైరౌండ్‌లో పనితీరు ఆధారంగా టోర్నీకి ఎంపికవుతాయి.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. చైనాలో మరోసారి కరోనా విస్తరణ, ఆసియా మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో దేశీయ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు చమురు ధరలు 90 డాలర్ల దిగువకు చేరడం కూడా సానుకూలంశంగా మారింది. అయినప్పటికీ గత మూడు రోజుల నష్టాలకు చెక్ పెట్టి సెన్సెక్స్ ఆరంభంలో లాభాలతో ట్రేడయింది. అదే ధోరణి రోజంతా పటిష్టంగా కొనసాగి చివరికి సెన్సెక్స్ 275 పాయింట్లు లాభపడి 61,419 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85 పాయింట్లు పెరిగి 18,244 పాయింట్ల వద్ద ముగిసింది. ఐటి, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు దాదాపు అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. రియాల్టీ రంగం ఒత్తిడిని ఎదుర్కొంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిం ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బిపిసిఎల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పెరిగి రూ.81.67 వద్ద స్థిరపడింది. కేన్సర్ ఔషధం నిమిత్తం ఫైజర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు గ్లెన్‌మార్క్ ఫార్మా వెల్లడించింది. దీంతో ఈ సంస్థ షేరు 2.68 శాతం పెరిగి రూ.422.70 వద్ద నిలిచింది. పేటిఎం షేరు విలువ మంగళవారం కూడా 11.44 శాతం క్షీణించి రూ.475.55 వద్ద నిలిచింది. భవిష్యత్తులో జియోఫైనాన్స్ నుంచి ఫిన్‌టెక్ సంస్థలు తీవ్ర పోటీ ఎదుర్కొనే అవకాశం ఉందన్న వార్తలే ఈ నష్టాలకు కారణమని నిపుణులు వెల్లడించారు.




## ఒటిటిలకు లైసెన్స్ ఉండాలి: కోయ్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ ఒటిటిలకూ లైసెన్స్ ఉండాలని టెలికం ఆపరేటర్ల సంఘం కోయ్ కోరింది. ఆయా కమ్యూనికేషన్ సర్వీసులు టెలికం కంపెనీలకు పరిహారం చెల్లించేలా నిబంధనలు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టెలికం ముసాయిదా బిల్లు రూపకల్పనలో భాగంగా ఒటిటి కమ్యూనికేషన్ సేవలను ఎలా నిర్వచించాలన్న దానిపై కొన్ని సూచనలు చేసినట్లు కోయ్ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఆదాయంలో వాటా పంపకం విషయంలో నిబంధనలు రూపొందించాలని కోరినట్లు తెలిపారు. డేటా వినియోగం ఆధారంగా ఆదాయ పంపకాన్ని భవిష్యత్తులో అన్ని కేటగిరీల ఒటిటిలకూ వర్తించచేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఒటిటిలు కూడా నెట్‌వర్క్ ఆపరేటర్లలానే వాయిస్, విడియో, టెక్ట్స్ సేవలను అందిస్తున్నాయని, కానీ వాటికి ఎలాంటి లైసెన్స్ గానీ, లైసెన్స్ నిబంధనలు గానీ వర్తించడం లేదని కాయ్ వాదిస్తోంది. వాటికీ టెలికం కంపెనీల తరహాలో లైసెన్స్ ఉండాలంటోంది.



పన్నులు, సుంకాల రూపంలో 30శాతం ఆదాయాన్ని తాము ప్రభుత్వానికి చెల్లిస్తుండగా, ఒటిటి ప్లేయర్లు నయా పైసా కూడా చెల్లించడం లేదని చెబుతోంది. కాబట్టి ఒకే తరహా సేవలందిస్తున్న వాటన్నింటికీ ఒకే తరహా నిబంధనలు ఉండాలని ముందు నుంచీ చెబుతోంది. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కాయ్‌లో సభ్యులుగా ఉన్నాయి.

## ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం జిఎస్‌టి విధించాలని ఆర్థిక మంత్రులతో కూడిన ప్యానెల్ మరోసారి సిఫారును చేయనుంది. నైపుణ్యంతో కూడిన ఆటైనా, ఛాన్స్ మీద ఆధారపడే గేమ్ అయినా సరే గరిష్ట జిఎస్‌టి విధించాలని మంత్రి మండలి ప్రతిపాదించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే జిఎస్‌టి లెక్కింపు విధానంలోనూ కొన్ని మార్పులు చేసినట్లు తెలిపింది. మంత్రుల బృందం నివేదిక దాదాపు ఫైనల్‌అయ్యిందని, త్వరలోనే జిఎస్‌టి కౌన్సిల్‌కు సమర్పించనున్నారని తెలి సింది. ఆన్‌లైన్ గేమింగ్ పై ప్రస్తుతం 18శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొనే ఆటగాడు చెల్లించే ప్రవేశ రుసంతో పాటు పూర్తి విలువపై జిఎస్‌టి వర్తిస్తోంది. అయితే జిఎస్‌టి 28శాతానికి పెంచాలని జూన్‌లో మేఘాలయ ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని బృందం సిఫారసు చేయగా, నివేదికను పునఃసమీక్షించాలని జిఎస్‌టి మండలి మంత్రుల బృందానికి సూచించింది. దీంతో అటార్నీ జనరల్‌తో పాటు ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీకి చెందిన భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. అందుకు అనుగుణంగా నివేదిక రూపొందించింది. ఈ నివేదికలో ఆన్‌లైన్ గేమింగ్‌ను గేమ్స్ ఆఫ్ స్కిల్, గేమ్స్ ఆఫ్ ఛాన్స్‌గా మంత్రుల బృందం వర్గీకరించింది. అయినప్పటికీ రెండు రకాల గేమింగులపైనా 28శాతం జిఎస్‌టి విధించాలని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే లెక్కింపు విషయంలో కొంతమేర ఊరట కల్పించినట్లు మాత్రం విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## ఉద్యోగులకు గూగుల్ ఉద్వాసన!

**ముంబై, నవంబరు 22:** ప్రస్తుత క్లిష్ట వ్యాపార వాతావరణంలో గూగుల్ 6శాతం మంది ఉద్యోగులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో దాదాపు 10వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. తొలగించాల్సిన ఉద్యోగులను ఎంపిక చేసేందుకు గూగుల్ ర్యాంకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరును కంపెనీ ఇచ్చే ర్యాంకింగ్ విధానం. ఆల్ఫాబెట్ ఎదుర్కొంటున్న టఫ్ మార్కెట్ పరిస్థితుల కారణంగా ఉద్యోగులను తగ్గించాలనే ఒత్తిడి ఆర్థికంగా పెరుగుతోంది. పేలవంగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గూగుల్ నిర్ణయించింది. దీని కోసం ర్యాంకులు ఇవ్వాల్సిందిగా గూగుల్ తన మేనేజర్లను కోరినట్లు సమాచార నివేదిక పేర్కొంది. పనితీరు ఆధారంగానే తొలగింపులు చేయాలని ఉన్నత అధికారులు నిర్ణయించారు. గూగుల్ గత త్రైమాసికంలో నియామకాల్లో భారీ పెరుగుదలను నమోదుచేసింది. అయితే నిపుణులు మాత్రం పెరిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు జీతాల గురించి గూగుల్‌ను హెచ్చరిస్తున్నారు. బిలియనీర్ యాక్టివిస్ట్ ఇన్వెస్టర్ క్రిస్టోఫర్ హోన్ మాట్లాడుతూ, మిగిలిన పరిశ్రమలతో పోలిస్తే గూగుల్ ఉద్యోగులకు చాలా ఎక్కువ జీతం ఇస్తోందని పేర్కొన్నారు. వాస్తవ అవసరాన్ని మించి నియామకం జరిగిందని ఆయన అన్నారు. ఈ యేడాది చివరి త్రైమసికంలో నియామకాలు నెమ్మదిస్తాయిన ఇప్పటికే గూగుల్ వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలోని వాస్తవ పరిస్థితులు కంపెనీ సాధారణంగా ఊహించిన దాని కంటే మూడు రెట్లు అధికంగా తొలగింపులు ఉంటాయని తెలుస్తోంది.




## కేన్స్ టెక్నాలజీ లిస్టింగ్ భేష్


**ముంబై, నవంబరు 22:** ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ కేన్స్ టెక్నాలజీ షేర్లు మంగళవారం విజయవంతంగా లిస్టయ్యాయి. భారీ ఒడుదుడుకుల్లో అరంగేట్రం చేసిన ఐపిఒ మార్కెట్ అస్థిరతలను పక్కనబెట్టి మంచి లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ క్రమంలో స్టాక్ తన ఇష్యూ ధర అయిన రూ.587 కంటే 32శాతం ప్రీమియంతో లిస్ట్ చేయబడింది. ప్రీమియం ధరకు లిస్ట్ అయిన స్టాక్ ఎన్ఎస్ఇలో 778 రూపాయల వద్ద, బిఎస్ఇలో 775 రూపాయల వద్ద తన ట్రేడింగ్ ప్రారంభించింది.

గడచిన నెలరోజుల్లో దాదాపు అరడజను కంపెనీలు తమ ఐపిఒలను మార్కెట్లోకి తీసుకురాగా అందులో విజయవంతంగా నిలిచిన వాటిలో ఇది కూడా ఒకటి. మైసూరుకు చెందిన కంపెనీ రూ.858 కోట్ల ఐపిఒ 34.16 సార్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. కేన్స్ టెక్నాలజీ దేశవ్యాప్తంగా కర్ణాటక, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎనిమిది మాన్యుఫ్యాక్ష రింగ్ కేంద్రాలను కలిగి ఉంది. 2021లో ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్, తయారీ మార్కెట్ దాదాపు 2.65 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. అయితే ఇది 2026లో 9,96,300 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా. అందు వల్ల కంపెనీ వ్యాపారానికి భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరుగుతున్నందున కంపెనీ ముఖ్య బలం దాని పోర్ట్‌ఫోలియోతో కూడిన విభిన్న వ్యాపార నమూనా, పరిశ్రమ నిలువు, ప్రత్యేకించి రక్షణ, మార్క్యు కస్టమర్ బేస్‌తో దీర్ఘకాలిక సంబంధాలని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి కంపెనీకి మంచి లాభాలను తెచ్చిపెట్టడంతో పాటు వ్యాపారాన్ని మరింతగా పెంచుతుందని తెలుస్తోంది.




## బ్రెజిల్‌లో 'కూ' యాప్ దూకుడు

**ముంబై, నవంబరు 22:** గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా దానికి దూరమవుతున్న వినియోగదారులు భారతీయ కంపెనీకి దగ్గరవుతున్నారు. ఇప్పుడు 'కూ' విదేశాల్లో కూడా బాగా పాపులర్ అవుతూ ప్రజలకు బాగా దగ్గరవుతోంది. కూ యాప్ బ్రెజిల్ మార్కెట్లో లాంచ్ అయిన 48 గంటల్లోనే 10 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతర్జాతీయ కంపెనీకి మేమేం తక్కువకాదంటూ ముందుకు సాగుతోంది. అనేక ప్రపంచ భాషల్లో ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయంగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కూ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని బహుభాషా మైక్రో-బ్లాగింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన కూడా యాప్ బ్రెజిల్‌లో పోర్చుగీస్ భాషతో ప్రారంభించబడిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం యాప 11 ఒరిజినల్ భాషల్లో తన సేవలను అందిస్తోంది. తమ సేవలకు విశేష స్పందనరావడంపై కూ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్‌లో యాప్ అందుబాటులో ఉంది. స్థానిక భాషల్లో మాట్లాడే ప్రజల సమస్యలకు రానున్న కాలంలో పరిష్కరించేందుకు కంపెనీ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.